సూర్య 19వ వసంతంలోకి ...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 29 అక్టోబర్ 2025 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 8
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, బహుళ పక్షం, కార్తీక మాసం అష్టమి తె.4.26 వరకు, ఉత్తరాషాఢ మ.1.31, వర్జ్యం సా.5.39 నుంచి 7.18 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.31 నుంచి 12.20 వరకు

### రబీ సీజన్‌లో రైతన్నలకు
# సబ్సిడీ ఎరువులు


6లో

- తాత్కాలిక బడ్జెట్‌గా సుమారు రూ. 37,952.29 కోట్లు
- ప్రధాని అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రి వర్గం ఆమోదం
- రైతులకు సరసమైన ధరలకు ఈ ఎరువులు అందించడమే లక్ష్యం
- 8వ కేంద్ర వేతన సంఘం ఏర్పాటుకూ పచ్చ జెండా ఊపిన కేబినెట్

2025-26 రబీ సీజన్ కోసం ఫాస్ఫేటిక్ మరియు పొటాసిక్ ఎరువులపై పోషక ఆధారిత సబ్సిడీ రేట్లను నిర్ణయించడానికి ఎరువుల శాఖ ప్రతిపాదనను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఈరోజు ఆమోదించింది. 2025-26 రబీ సీజన్‌కు తాత్కాలిక బడ్జెట్ అవసరం సుమారు రూ. 37,952.29 కోట్లు. ఇది సుమారు రూ. 2025 ఖరీఫ్ సీజన్‌కు బడ్జెట్ అవసరం కంటే 736 కోట్లు ఎక్కువ.

### సినీ పరిశ్రమ అండగా ఉంటే హాలీవుడ్‌ను
# హైదరాబాద్‌కు తీసుకువస్తాం

- ప్రపంచ చిత్ర పరిశ్రమకు హైదరాబాద్ నగరం వేదిక కావాలనేది తన సంకల్పమన్న ముఖ్యమంత్రి
- ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతేనని వ్యాఖ్య
- హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్ సిటీ, హైదరాబాద్‌లో చిత్రీకరణ జరిగేలా బాధ్యత తీసుకుంటానన్న సీఎం
- టిక్కెట్ ధర పెంపుకు ఓకే ... కానీ షరతులు వర్తిస్తాయంటూ సిఎం రేవంత్ వ్యాఖ్యలు
- పదేళ్లు సినీ అవార్డులు ఇవ్వలేదంటూ గత సర్కారుపై ఆక్షేపణలు
- అన్ని పరిశ్రమలలాగానే సినీ పరిశ్రమనూ చూస్తున్నాం
- సినీ కార్మికులకు ఇళ్ల స్థలం కేటాయించే ప్రతిపాదన
- పోలీస్ గ్రౌండ్స్‌లో జరిగిన సన్మాన సభలో సీఎం రేవంత్ రెడ్డి

హాలీవుడ్ పరిశ్రమకు హైదరాబాద్ నగరం వేదిక కావాలనేది తన సంకల్పమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో హైదరాబాద్లోని యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో సీఎం రేవంత్ రెడ్డికి సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.హాలీవుడ్ సినిమాలు హైదరాబాద్లో : ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతేనని, మీరు అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకువస్తామని సీఎం రేవంత్ తెలిపారు. హాలీవుడ్ సినిమాలు హైదరాబాద్‌లో, రామోజీ ఫిల్మ్‌సిటీలో షూటింగ్‌లు జరిగేలా బాధ్యత తీసుకుంటామన్న ఆయన కార్మికుల కష్టాలు తెలియనంతగా తనకు కళ్లు మూసుకుపోలేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పదేళ్లు సినీ అవార్డులు ఇవ్వలేదని ఆక్షేపించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో సినీ పరిశ్రమ : తాము అధికారంలోకి వచ్చిన తర్వాత గద్దర్ పేరు మీద సినీ అవార్డులు ఇచ్చామని, భారత్ ఫ్యూచర్ సిటీలో సినీ పరిశ్రమకు ప్రాధాన్యత ఉండేలా చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. సినీ కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాల నిర్మించి ఉచితంగా చదువు చెప్పిస్తామని అన్నారు.


2లో

## నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

- 150 పాయింట్లు నష్టపోయిన బీఎస్‌ఈ సెన్సెక్స్
- 30 పాయింట్ల నష్టంతో ముగిసిన ఎన్ఎస్ఈ నిఫ్టీ
- మదుపరుల లాభాల స్వీకరణతో అమ్మకాల ఒత్తిడి
- మెటల్, పీఎస్‌యూ బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు


5లో

## ట్రంప్‌కు షాకిచ్చిన పుతిన్

- అణ్వాయుధాల తయారీ చట్టంపై సంతకం చేసిన రష్యా అధ్యక్షుడు
- అమెరికాకు మొదలైన అణు టెన్షన్..!
- పుతిన్ తీరుపై భగ్గమన్న ట్రంప్


6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### కరీంనగర్ పార్లమెంట్ ముఖచిత్రం
# అభివృద్ధి అంతంతే

కరీంనగర్ లోకసభ పరిధిలో రాజకీయ, అభివృద్ధి పరిస్థితులు గత కొన్ని నెలలుగా అనిశ్చితి పరిస్థితిలో ఉన్నాయి. ఒకప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు ఇప్పుడు ప్రాధాన్యత లేకపోవడంతో కార్యకర్తల్లో నిరుత్సాహం నెలకొంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ సీట్లలో కాంగ్రెస్ నాలుగు స్థానాలు, బిఆర్ఎస్ మూడు స్థానాలలో గెలుపొందింది. బీజేపీ పార్టీ ప్రాతినిధ్యం లేకపోయింది. తరువాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అనూహ్యంగా ప్రజలు బిజెపి పార్టీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్‌కు పట్టం కట్టారు.

వివరాలు-7లో




### మా ఆత్మగౌరవాన్ని కాపాడింది
# ప్రధాని మోడీనే


3లో

- మేము ఆయనతో పాటే ఉంటాం
- మా ఆత్మగౌరవంపై దాడిచేస్తే మేము ఎవరినైనా వ్యతిరేకిస్తాం
- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కామెంట్స్

సుప్రీం కోర్ట్ జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ నవంబర్ 1వ తేదీనాడు హైదరాబాదులో జరగబోయే దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన విజయవంతం చేయాలని కోరుతూ మల్కాజిగిరి నియోజకవర్గం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.

### జూబ్లీహిల్స్‌లో ఎంఐఎంతో పనిచేస్తున్న
# కాంగ్రెస్‌ను ఓడిస్తాం



- భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని గెలిపిస్తాం
- టిఆర్ఎస్‌ను సైతం ఓడిస్తాం
- జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని మురికి కూపంలా తయారు చేశారు
- జూబ్లీహిల్స్ చుట్టుపక్కల నియోజకవర్గాల్లో అభివృద్ధి చేశారు
- సమస్యలకు నిలయం జూబ్లీహిల్స్ నియోజకవర్గం
- కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి

వివరాలు-7లో

## అంతా ఇంతే!



గుంతలు, మ్యాన్ హోల్స్ నుంచి రక్షించుకోవడానికట !

### ఆర్ఎస్ఎస్ ఆంక్షల
## కొరడాపై స్టే


6లో

### సిద్ధూ సర్కార్‌కు కర్నాటక హైకోర్టులో ఎదురుదెబ్బ

ఆరెస్సెస్ కార్యకలాపాలకు సంబంధించిన వ్యవహారంలో కర్ణాటకలోని సిద్ధరామయ్య ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆరెస్సెస్ కార్యకలాపాలకు ముందస్తు అనుమతిని తప్పనిసరి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై కర్ణాటక హైకోర్టు మంగళవారం మధ్యంతర స్టే విధించింది.

# త్వరలో బీసీ రథయాత్ర

- బీసీ బంద్‌తో రాజకీయ పార్టీల్లో వణుకు
- రాజ్యాంగ బద్ధమైన హక్కులు దక్కించుకుంటాం
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపి ఆర్ కృష్ణయ్య


3లో

స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు సాధనకై త్వరలో బీసీ రథయాత్ర ప్రారంభిస్తామని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య ప్రకటించారు. మంగళవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చి కలిసిన బీసీ నాయకులు ఆర్. కృష్ణన్న రథయాత్ర జరపాలని విజ్ఞప్తి చేశారు. దీనికి వెంటనే స్పందించి త్వరలో రథయాత్ర జరుగుతాయని హామీ ఇచ్చారు.

## గాజాకు సైన్యాన్ని తరలించనున్న పాకిస్థాన్

- గాజాలో శాంతి పరిరక్షణకు పాకిస్థాన్ సైన్యం
- ఇజ్రాయెల్-హమాస్ ఒప్పందంలో భాగంగా దళాల మొహరింపు
- పాక్ ఆర్మీ చీఫ్, మొసాద్, సీఐఏ అధికారుల రహస్య భేటీ


6లో

### ప్రతి కుటుంబానికి
# ఒక ఉద్యోగం


6లో

### మహా ఘట్ బంధన్ మేనిఫెస్టో విడుదల

బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు, మహా కూటమి శుక్రవారం తన ఉమ్మడి మేనిఫెస్టోను విడుదల చేసింది. దీనికి "బీహార్ కా తేజస్వి ప్రణబ్" అని పేరు పెట్టారు. తేజస్వి యాదవ్ నాయకత్వంలో విడుదల చేసిన ఈ మానిఫెస్టోలో, ఉపాధి, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తామని మహా కూటమి హామీ ఇచ్చింది.



"మీరు ఏమి చేస్తారో అది మీరు చెప్పేది కాదు." - కార్ల్ జంగ్



"సృజనాత్మకత అనేది మనస్సు యొక్క ప్రార్థన మార్గం." - జూలియా కామెరాన్



"భయం మిమ్మల్ని కదిలించే విధంగా కదలకండి. ప్రేమ మిమ్మల్ని కదిలించే విధంగా కదలండి." - ఓషో

# టిక్కెట్ ధర పెంపుకు ఓకే ... కానీ

## షరతులు వర్తిస్తాయంటూ సిఎం రేవంత్ వ్యాఖ్యలు

- మీరు అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తెస్తాం
- పదేళ్లు సినీ అవార్డులు ఇవ్వలేదంటూ గత సర్కారుపై ఆక్షేపణలు
- అన్ని పరిశ్రమల లాగానే సినీ పరిశ్రమనూ చూస్తున్నాం
- సినీ కార్మికులకు ఇళ్ల స్థలం కేటాయించే ప్రతిపాదన
- పోలీస్ గ్రౌండ్స్‌లో జరిగిన సన్మాన సభలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: హాలీవుడ్ పరిశ్రమకు హైదరాబాద్ నగరం వేదిక కావాలనేది తన సంకల్పమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో హైదరాబాద్లోని యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో సీఎం రేవంత్ రెడ్డికి సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.హాలీవుడ్ సినిమాలు హైదరాబాద్లో : ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతేనని, మీరు అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకువస్తామని సీఎం రేవంత్ తెలిపారు. హాలీవుడ్ సినిమాలు హైదరాబాద్‌లో, రామోజీ ఫిల్మ్‌సిటీలో షూటింగ్‌లు జరిగేలా బాధ్యత తీసుకుంటామన్న ఆయన కార్మికుల కష్టాలు తెలియనంతగా తనకు కళ్లు మూసుకుపోలేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పదేళ్లు సినీ అవార్డులు ఇవ్వలేదని ఆక్షేపించారు.

భారత్ ఫ్యూచర్ సిటీలో సినీ పరిశ్రమ : తాము అధికారంలోకి వచ్చిన తర్వాత గద్దర్ పేరు మీద సినీ అవార్డులు ఇచ్చామని, భారత్ ఫ్యూచర్ సిటీలో సినీ పరిశ్రమకు ప్రాధాన్యత ఉండేలా చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. సినీ కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాల నిర్మించి ఉచితంగా చదువు చెప్పిస్తామని అన్నారు. సినీ కార్మికుల పిల్లలకు నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఉచిత విద్య, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

20 శాతం ఇస్తేనే టికెట్ల పెంపునకు అనుమతి : సినీ కార్మికుల కోసం వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వం తరఫున అందులో రూ.10 కోట్లు డిపాజిట్ చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రభుత్వం చేయగలిగిన పనులు చేస్తామన్న ఆయన సినిమా టికెట్ల పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో 20 శాతం కార్మికులకు ఇవ్వాలని నిర్మాతలకు సూచించారు. కార్మికులకు లాభాల్లో 20 శాతం ఇస్తేనే టికెట్ల ధరలు పెంచుకునేందుకు అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని అని సీఎం తెలిపారు. నిర్మాత, ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చిత్ర పరిశ్రమలో కళాకారులు ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని వారి సేవల్ని కొనియాడారు. రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తున్న మీ శ్రమ, కష్టం నాకు తెలుసన్నారు. మీ సమస్యలు తెలుసుకునేందుకే మిత్రుడు దిల్ రాజుకు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించినట్లు సీఎం రేవంత్ పేర్కొన్నారు. ప్రభుత్వానికి సినీ పరిశ్రమకు మధ్య వారధిగా ఉంటారని దిల్ రాజుకు ఆ బాధ్యతలు అప్పగించామన్నారు.

మరోవైపు.. నిలిపివేసిన నంది అవార్డుల స్థానంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ అవార్డులను అందిస్తున్నామన్నారు. తెలుగు సినిమాను ఆస్కార్ స్థాయికి తీసుకెళ్లడం వెనుక సినీ కార్మికుల కష్టం ఎప్పటికి మరువలేదన్నారు. హైదరాబాద్ నగరం ప్రపంచ సినీ పరిశ్రమకు వేదిక కావాలన్నదే మా కోరిక అంటూ స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ 2047 ప్రణాళికతో మా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. ఐటీ, ఫార్మా లాగే సినీ పరిశ్రమకు మా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందన్నారు. తెలంగాణరైజింగ్ 2047 ప్రణాళికలో ఫిల్మ్ ఇండస్ట్రీకి ప్రత్యేక చాప్టర్ ఉంటుందన్నారు. మీరంతా అండగా ఉంటే.. హాలీవుడ్ ని ఇక్కడికి తీసుకొచ్చే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణా నగర్ లో ఒక మంచి స్థలాన్ని చూడాలని... నర్సరీ నుంచి 12 గా తరగతి వరకు కార్పొరేట్ స్థాయిలో స్కూల్ నిర్మించి మీ పిల్లలకు చదువు చెప్పించే బాధ్యత నేను తీసుకుంటానంటూ సినికార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి హామీఇచ్చారు. అదే విధంగా.. మీ ఆరోగ్య సమస్యలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సౌకర్యం కల్పిస్తామన్నారు.

సినీ కార్మికుల సంక్షేమానికి ఒక వెల్ఫేర్ ఫండ్ ను ఏర్పాటు చేసుకొవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆ సంక్షేమ నిధికి రూ.10 కోట్లు ఫండ్ అందిస్తామన్నారు. అదే విధంగా ఇక నుంచి నిర్మాతలు.. సినిమా నుంచి వచ్చే ఆదాయంలో కార్మికులకు 20 శాతం వాటా ఇవ్వాలన్నారు. భవిష్యత్ లో ఎంత పెద్దవారైనా అదనంగా టికెట్ల ధరలు పెంచాలనుకుంటే అందులో 20 శాతం కార్మికుల వెల్ఫేర్ ఫండ్ కు అందిస్తేనే అనుమతి జీవో అందించేలా నిబంధనలు సడలిస్తామన్నారు. కార్మికసంఘాల అసోసియేషన్ భవన్ నిర్మాణానికి ఆర్థిక సాయం అందిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

భారత్ ఫ్యూచర్ సిటీలో సినీ ఫైటర్స్ ట్రైనింగ్ కు స్థలం కేటాయిస్తామన్నారు. కర్ణుడు ప్రాణం పోయినా మిత్ర ధర్మం వదలలేదని, అలాగే మీకు అండగా నిలబడాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. మూవీ ఇండస్ట్రీని ఆదుకునే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. నవంబర్ చివరి వారంలో సినీ కార్మికుల సమస్యలపై మరోసారి సమావేశమవుతామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఒక ప్రణాళికతో ముందుకు వెళతామన్నారు. ఆలోచనలో చిత్తశుద్ధి ఉంటే ప్రకృతి కూడా సహకరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ఒకప్పుడు తెలుగు పరిశ్రమ అంటే మద్రాసి అని పిలిచేవారని సీఎం రేవంత్ అన్నారు. చిత్రపురి కాలనీకి ప్రపంచస్థాయి గుర్తింపునకు ఆనాటి నాయకులు కృషి చేశారని, కళాకారులను గౌరవించాలని 1964లో నంది అవార్డు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు గుర్తు చేశారు. కళాకారులకు కావాల్సింది డబ్బు కాదు, జనం కొట్టే చప్పట్లు కప్పే దుప్పట్లు అని చెప్పారు.

## ఉప ఎన్నికలలో.. స్పీడ్ పెంచిన రేవంత్

- మంత్రులకు డివిజన్ల వారిగా కీలక బాధ్యతలు
- ప్రజల్లో ఉంటూ ప్రచారం చేయాలని ఆదేశాలు
- కీలక దశకు చేరిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం..



హైదరాబాద్ : తెలంగాణలోని హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను అన్ని ప్రధాన పార్టీలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఈ క్రమంలో ఎలా అయిన తమ పార్టీ జెండాను ఎగురవేయాలని అన్ని పార్టీలు కూడా తమదైన వ్యూహాలతో ముందుకు వెళ్తున్నాయి. దీంతో నేతలు ఒకరిపై మరోకరు ఆరోపణల స్పీడ్ ను పెంచారు. కాంగ్రెస్.. బీజేపీ, బీఆర్ఎస్ లు తొడుదొంగలు అంటే.. బీఆర్ఎస్ మాత్రం.. కాంగ్రెస్, బీజేపీ మధ్య చీకటి ఒప్పందం కుదిరిందంటూ సెటైర్లు వేస్తుంది.

ఈ క్రమంలో ప్రస్తుతం జూబ్లిహిల్స్ ఉపఎన్నికలు మాత్రం రాజకీయంగా హాట్ టాపిక్ గా మారింది. మరోవైపు జూబ్లిహిల్స్ ఉపఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ మంత్రులకు డివిజన్ల వారిగా కీలక బాధ్యతలు అప్పగించారు.

ముఖ్యంగా ఆయా మంత్రులు ప్రజల్లో ఉంటూ ప్రచారం చేస్తు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం దోహదపడాలని సీఎం రేవంత్ రెడ్డి దిశా నిర్దేషం చేశారు. ఈ నేపథ్యంలో.. యూసఫ్ గూడ డివిజన్ – మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కు బాధ్యతలు అప్పగించారు. రహమత్ నగర్ డివిజన్ – మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, వెంగల్ రావు నగర్ డివిజన్ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరికి, సోమాజిగూడ డివిజన్ మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కు బాధ్యతలు అప్పగించారు. బోరబండ డివిజన్ మంత్రి సీతక్క, ఎంపీ మల్లు రవికి, షేక్ పేట్ డివిజన్ – మంత్రులు కొండా సురేఖ, వివేక్ వెంకటస్వామికి, ఎర్రగడ్డ డివిజన్ – మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావులకు బాధ్యతలు అప్పగిస్తు సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు జూబ్లిహిల్స్ బై పోల్స్‌లలో మంత్రులకు బాధ్యతలు అప్పగించడంతో కాంగ్రెస్ మరింత జోష్ గా ఎన్నికల ప్రచారంలో ముందుకు వెళ్తుంది. మరోవైపు నవంబర్ 11న జూబ్లిహిల్స్ బై పోలింగ్ ను నిర్వహిస్తారు. నవంబర్ 14న కౌంటింగ్ చేపట్టి, ఫలితాన్ని ఎన్నికల సంఘం ప్రకటించనుంది.

# విధ్వంసం వీడి వికాసం వైపు అడుగులు

- ప్రభుత్వం పునరావాసం కల్పించడంతో జనజీవన స్రవంతిలో మాజీ మావోలు
- బాంబులు పెట్టిన చేతులతోనే వెదురు తెప్పలు తయారు చేసిన తీరు
- గౌరవప్రద జీవితం, సమాజంలో గుర్తింపు, ఆర్థికంగా బలోపేతం
- బాంబూ రాఫ్టింగ్‌పై పర్యాటకులను తీసుకెళ్తున్న మాజీ మావోయిస్టులు



హైదరాబాద్ : లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలిసిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం పునరావాసం కల్పించడంతో మాజీలుగా మారి సమాజ వికాసానికి దోహదపడుతున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో కొద్దిరోజుల క్రితం వరకు రోడ్లపై కందకాల తవ్వకం, చెట్ల నరికివేతలు, వంతెనలను బాంబులతో పేల్చివేత కార్యకలాపాల్లో పాల్గొన్న వారే పునరావాసం అనంతరం బాంబూ రాఫ్టింగ్ (వెదురు తెప్ప) నిర్వహిస్తూ పర్యాటకంలో కీలకంగా వ్యవహరిస్తున్న సమయం వచ్చింది. తద్వారా వారికి గౌరవప్రద జీవితం, సమాజంలో గుర్తింపు పొందడంతోపాటు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రోత్సాహం లభిస్తుంది.

టూరీజం కమిటీ : ఛత్తీస్ఘడ్లోని దంతెవాడ జిల్లాలో పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో భాగంగా అటవీ శాఖ, జిల్లా అధికారులు కువ్వారాస్ నదిలో వెదురు రాఫ్టింగ్, కయాకింగ్, మోటార్ బోటింగ్ వంటి వాటర్ స్పోర్ట్స్ విహారాన్ని ప్రారంభించారు. ఇందుకోసం టూరీజం కమిటీ ఏర్పాటు చేయగా కమలూర్ గ్రామంతోపాటు సమీప గ్రామాలకు చెందిన మాజీ మావోయిస్టులు అందులో చేరి వెదురు రాఫ్టింగ్ నిర్మాణం, నిర్వహణపై శిక్షణ పొంది మంచి ప్రావీణ్యం సంపాదించారు. ఇప్పుడు జల క్రీడలు, విహారాన్ని వారే నిర్వహిస్తున్నారని దంతెవాడ జిల్లా కలెక్టర్ కునాల్ దుదావత్ తెలిపారు.

"గతంలో ఐఈడీలు అమర్చడం, వంతెనలు పేల్చివేయడం, రోడ్లపై కందకాలు తవ్వడం, వంటి చర్యలు చేసేవాడ్ని. ఇటీవల దంతెవాడ పోలీసులకు లొంగిపోవడం జరిగింది. ఇప్పుడు బాంబూ రాఫ్టింగ్ (వెదురు తెప్ప)లో శిక్షణ పొంది స్వయంగా పర్యాటకులను రైడ్‌కు తీసుకెళ్తున్నా. ఈ పనిని ఆస్వాదిస్తూ సాధ్యమైనంత డబ్బు సంపాదిస్తూ గౌరవప్రదంగా జీవిస్తున్నా" –మోహన్ భాస్కర్, మాజీ మావోయిస్టు, కమలూర్ ఛత్తీస్‌గఢ్ బాంబూ రాఫ్టింగ్ వంటి జల క్రీడలు : గతంలో అవి గతంలో మావోయిస్టుగా ఉన్నప్పుడు ఐఈడీలు అమర్చడం, వంతెనలు పేల్చివేయడం, రోడ్లపై కందకాలు తవ్వడం, వంటి చర్యలు చేసేవాళ్లమని మాజీ నక్సలైట్ మోహన్ భాస్కర్ తెలిపారు. కానీ ఇటీవల దంతెవాడ పోలీసుల ఎదుట లొంగిపోయామని, జనజీవన స్రవంతిలో కలిసి ఇప్పుడు బాంబూ రాఫ్టింగ్ (వెదురు తెప్ప)లో శిక్షణ పొంది స్వయంగా పర్యాటకులను రైడ్‌కు తీసుకెళ్తున్నట్లు వివరించారు. ఈ పనిని ఆస్వాదిస్తూ సాధ్యమైనంత డబ్బు సంపాదిస్తూ గౌరవప్రదంగా జీవిస్తున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. వరుస ఎదురు దెబ్బలు : మావోయిస్ట్ పార్టీకి గత కొంత కాలంగా వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. ఆ పార్టీ కీలక నేత బండి ప్రకాశ్ మంగళవారం పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఆయనతో పాటు మరో మావోయిస్టు పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న సైతం ఉన్నారు. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో బండి ప్రకాశ్‌తో కలిసి పుల్లూరి ప్రసాదరావు లొంగిపోయినట్లు పోలీసులు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఉన్న బండి ప్రకాశ్, మావోయిస్టు పార్టీలో 45 సంవత్సరాల్లో వివిధ స్థాయిలలో పని చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుతో మావోయిస్టులు లొంగిపోయారు : మావోయిస్టుల లొంగుబాటు వివరాలను డీజీపీ శివధర్ రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులపై ఎలాంటి చర్యలు ఉండవని ఆయన ఈ మేరకు స్పష్టం చేశారు. మావోయిస్టు నేత బండి ప్రకాశ్ అలియాస్ ప్రభాత్ 45 సంవత్సరాలు వివిధ స్థాయిల్లో పని చేసినట్లు తెలిపారు. అతని స్వస్థలం తెలంగాణలోని మందమర్రి, ఏడో తరగతి చదువుతున్నప్పుడే నక్సలిజం వైపు ఆకర్షితుడయ్యినట్లు చెప్పారు. 2004లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జరిపిన శాంతి చర్చల్లో ప్రకాశ్ పాల్గొన్నారని తెలిపారు. 2019లో స్టేట్ కమిటీ సభ్యుడయ్యారని, నేషనల్ పార్క్ ఏరియా కీలక ఆర్గనైజర్‌గా బాధ్యతలు నిర్వర్తించినట్లు మీడియాకు తెలిపారు.

## డీప్‌ఫేక్‌ల యుగంలో 'సేఫ్ వర్డ్' మీ భద్రతకు కవచం

- డీప్‌ఫేక్‌ల దాడి.. భద్రతకు కొత్త సవాలు
- 'సేఫ్ వర్డ్'.. మోసాలపై ప్రభావవంతమైన రక్షణ
- ప్రజలకు హెచ్చరిక జారీ చేసిన సీపీ సజ్జనార్




హైదరాబాద్ : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు మన జీవితంలోని ప్రతి కోణానికీ చేరింది. కానీ ఈ టెక్నాలజీ ఎంత శక్తివంతమైందో, అంతే ప్రమాదకరంగా కూడా మారుతోంది. ముఖ్యంగా డీప్‌ఫేక్ (టెక్నాలజీ ద్వారా మన ముఖం, మన గొంతును కూడా కచ్చితంగా నకిలీగా సృష్టించడం సాధ్యమైంది. ఇప్పుడు ఎవరికైనా మీ వీడియో లేదా వాయిస్‌ను వాడి, మీరు మాట్లాడుతున్నట్టుగా నకిలీ సందేశాలు పంపడం, వీడియోలు తయారు చేయడం లేదా కాల్స్ చేయడం సాధ్యమవుతోంది. దీంతో వ్యక్తిగత, ఆర్థిక మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయి.తాజాగా పలు దేశాల్లోనే కాకుండా మన దేశంలో కూడా డీప్‌ఫేక్ ఆధారంగా మోసాలు జరుగుతున్నాయి. కొంతమంది మోసగాళ్లు మీ స్నేహితులు, బంధువులు, సహచరులు లేదా అధికారులుగా నటిస్తూ డబ్బు లేదా వ్యక్తిగత సమాచారం తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి మోసాలను గుర్తించడం చాలా కష్టంగా మారింది, ఎందుకంటే అవి నిజంగా ఉన్నట్లే కనిపిస్తాయి. ఇలాంటి మోసాల నుంచి రక్షణ పొందేందుకు ఒక సులభమైన కానీ అత్యంత ప్రభావవంతమైన పద్ధతి 'సేఫ్ వర్డ్'. అది మీరు మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా సహచరులతో మాత్రమే పంచుకునే ఒక ప్రత్యేక పదం లేదా సంకేతం. ఏదైనా అనుమానాస్పద కాల్ లేదా మెసేజ్ వస్తే, ఆ వ్యక్తి నిజమా కాదా తెలుసుకోవడానికి ఆ 'సేఫ్ వర్డ్' అడగాలి.సేఫ్ వర్డ్ ఎలా ఉపయోగించాలంటే.. మీకు అత్యంత నమ్మకమైన వారితో ఒక ప్రత్యేక సేఫ్ వర్డ్ నిర్ణయించుకోండి. అనుమానాస్పద కాల్ లేదా మెసేజ్ వచ్చినప్పుడు ఆ వర్డ్ అడిగి ధృవీకరించండి. ఆ సేఫ్ వర్డ్‌ను బయట ఎవరితోనూ పంచుకోకండి. బ్యాంక్ వివరాలు, ఓటిపిలు లేదా వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకండి. %ూ×% మన జీవితాన్ని సులభతరం చేస్తుంది, కానీ అదే ఏఐమన భద్రతకు ప్రమాదం కావచ్చు. టెక్నాలజీపై అవగాహన కలిగి ఉండటం, కొత్త మోసాలపై అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం. 'సేఫ్ వర్డ్' వంటి చిన్న జాగ్రత్త పెద్ద ప్రమాదాల నుంచి మిమ్మల్ని కాపాడగలదు.

ఇలాంటి మోసాలపై అవగాహన పెంచే ప్రయత్నంగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఎక్స్ (ట్విటర్)లో ఒక హెచ్చరిక పోస్టు చేశారు. టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందుతుందో, అంతే జాగ్రత్త అవసరం" అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ భద్రత కోసం 'సేఫ్ వర్డ్' విధానం తప్పనిసరిగా పాటించాలని సూచించారు."ఒక చిన్న జాగ్రత్త పెద్ద మోసాల నుండి కాపాడుతుంది" అంటూ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

### గంజాయి లేడీ డాన్ అంగూర్ భాయ్‌కి

# హైకోర్టులో చుక్కెదురు..

## పీడీ యాక్ట్‌పై పిటిషన్ కొట్టివేత!

హైదరాబాద్ : హైదరాబాద్ లోని దూల్‌పేట కేంద్రంగా హైదరాబాద్ నగరంలో గంజాయి వ్యాపారాలు కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న లేడీ డాన్ అరుణ్ బాయ్ అలియాస్ అంగూర్ భాయ్ కు హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తనపై పెట్టిన పీడీ యాక్ట్ ను సవాలు చేస్తూ అంగూర్ భాయ్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు డివిజన్ బెంచ్ మంగళవారం కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. అంగూర్ భాయ్‌పై ఎక్సైజ్ శాఖ ఎస్టీఎఫ్ఏ టీం లీడర్ అంజిరెడ్డి, దూల్‌పేట ఎక్సైజ్ సీఐ మధుబాబు సిబ్బందితో కలిసి అంగూర్ భాయ్‌పై పీడీ యాక్ట్ పెట్టాలని ప్రతిపాదించారు.

ఆమెపై పలు గంజాయి కేసులు ఉండటమే ఈ ప్రతిపాదనకు ప్రధాన కారణం. దీనితో ప్రభుత్వం నియమించిన అడ్వైజరీ బోర్డు ఈ ప్రతిపాదనలను పరిశీలించి, 2025 మార్చి 10న పీడీ యాక్ట్ అమలుకు సిఫారసు చేసింది. ఈ సిఫారసుల మేరకు హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, 2025 ఏప్రిల్ 15న అంగూర్ భాయ్‌పై పీడీ యాక్ట్‌ను అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే కలెక్టర్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను సవాలు చేస్తూ అంగూర్ భాయ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై హైకోర్టు డివిజన్ బెంచ్ న్యాయమూర్తులు మౌసమి భట్టాచార్య, గాడి ప్రవీణ్ కుమార్ వాదనలు విన్నారు. ప్రభుత్వం తరపున స్పెషల్ ప్లీడర్ స్వరూప్ ఒరిలా, అసిస్టెంట్ లీడర్ రవి కుమార్ వాదనలు వినిపిస్తూ.. అంగూర్ భాయ్‌పై పీడీ యాక్ట్‌ను కొనసాగించాల్సిన అవసరం ఉందని కోర్టుకు తెలిపారు. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం హైకోర్టు డివిజన్ బెంచ్ న్యాయమూర్తులు అంగూర్ భాయ్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తుది తీర్పునిచ్చారు. హైకోర్టులో పిటిషన్ కొట్టివేయడంపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ డైరెక్టర్ షానవాజ్ ఖాసిం హర్షం వ్యక్తం చేస్తూ.. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన ఎక్సైజ్ సిబ్బందిని అభినందించారు.

# అప్పు చేసి ధాన్యం కొంటున్న ప్రభుత్వం

- దారి మళ్లిస్తూ రూ.కోట్లు గడిస్తున్న మిల్లర్లు
- కనిపించకుండా పోయిన ధాన్యం 4.49 లక్షల క్వింటాళ్లు
- పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్న కమిటీ



హైదరాబాద్ : రైతుల నుంచి ధాన్యం కొనేందుకు బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చి మరీ వడ్డీలు కడుతూ పౌర సరఫరాల సంస్థ నష్టాలను చవిచూస్తుంటే, కొందరు మిల్లర్లు ఆ వడ్లతో వ్యాపారం చేస్తూ లాభాలను గడిస్తున్నారు. ఇలా రూ.కోట్లలో గడిస్తున్నట్లు సమాచారం. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని మిల్లులకు పంపి కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) ఇవ్వమంటే, కొందరు ఆ బియ్యాన్ని నౌకాశ్రయాలు, అక్కడి నుంచి విదేశాలకు తరలిస్తూ రూ.కోట్లు దండుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇలా 2022–23 రబీ సీజన్కు సంబంధించి 4.49 లక్షల క్వింటాళ్ల ధాన్యం కనిపించకుండా పోగా, దీని విలువ సుమారు రూ.103 కోట్లకు పైమాటే ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ఉద్దేశపూర్వకంగానే వ్యాపారం : ఉమ్మడి నల్గొండ జిల్లాలోని చిట్యాల, మునుగోడు, నల్గొండలోని 6 రైస్ మిల్లుల నుంచి ప్రభుత్వ ధాన్యం ఏపీలోని కాకినాడ పోర్టుకు అక్రమంగా తరలించారంటూ 2025 మే 24న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్)కి ఫిర్యాదు అందింది. దీనిపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు విచారణ ప్రారంభించారు. నల్గొండ జిల్లా మేనేజర్, నల్గొండ ఆర్డీవో, తహసీల్దార్, తూనికలు–కొలతల శాఖ ఇన్స్పెక్టర్, డిప్యూటీ తహసీల్దార్తో కూడిన ఈ కమిటీ ఆరు మిల్లుల్లో తనిఖీలు చేపట్టింది. 2022–23 రబీ సీజన్లో మిల్లులకు కేటాయించిన ధాన్యం వివరాలను సేకరించారు. అలాగే మిల్లర్లు తిరిగి ఇచ్చిన బియ్యం(సీఎంఆర్), మిల్లుల్లో ఇంకా ఉండాల్సిన ధాన్యం వివరాలను సైతం సేకరించారు. ఇలా ఆరు మిల్లుల్లో మొత్తం 4.49 లక్షల క్వింటాళ్ల ధాన్యం లేదని ఆ తనిఖీ బృందం గుర్తించింది. దీనిపై నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్, పౌర సరఫరాల శాఖ కమిషనర్కు ఇటీవల నివేదికను సమర్పించారు. ఉద్దేశపూర్వకంగానే వ్యాపారం చేశారని నివేదికలో స్పష్టం చేశారు. ఆయా మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని నల్గొండ జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ను ఆదేశించినట్లు స్పష్టం చేశారు.

ధాన్యం కనిపించని నివేదిక :గౌతమి ఇండస్ట్రీస్ (నల్గొండ)లో 1,59,803.92 క్వింటాళ్ల వడ్లుకనక మహాలక్ష్మి పారాబాయిల్డ్ రైస్ ఇండస్ట్రీస్ (నల్గొండ) 80,260.59 క్వింటాళ్లు రామలక్ష్మణ్ పారాబాయిల్డ్ రైస్ ఇండస్ట్రీస్ (నల్గొండ) 78,110.40 క్వింటాళ్లు సుమాంజలి పారాబాయిల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ (నల్గొండ) 67662.11 క్వింటాళ్లు వరలక్ష్మి పారాబాయిల్డ్ రైస్‌మిల్ (చిట్యాల) 59,538.52 క్వింటాళ్లు మురళీ మనోహర అగ్రోఫుడ్ ప్రొడక్ట్స్ (మునుగోడు)లో 4500 క్వింటాళ్ల ధాన్యం మిల్లుల్లో స్థానిక యంత్రాంగం తనిఖీలు చేయాలి : మిల్లులకు కేటాయించిన ధాన్యం ఉందా లేదా అనే విషయమై స్థానిక యంత్రాంగం ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి చర్యలకు సిఫార్సు చేయాల్సి ఉంది. కానీ ఒక్కో మిల్లులో వేలు, లక్షల క్వింటాళ్ల ధాన్యం దారి మళ్లుతుంటే స్థానిక అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. ఆ ఆరు మిల్లుల్లో 2022–23 ఆర్థిక సంవత్సరానికి అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ, చర్యలకు రెండేళ్లకు పైగానే సమయం పట్టింది. ఇక్కడ ఒక దగ్గరే కాదు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కొన్ని మిల్లింగ్లలో ఈ సమస్య ఉందని సమాచారం.

## హరీష్ రావు తండ్రి మృతి

- హుటిన హరీష్ ఇంటికి వెళ్లిన మాజీ సీఎం కేసీఆర్..
- భర్తను కోల్పోయిన అక్క లక్ష్మమ్మని ఓదార్చిన కేసీఆర్
- తన బావతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకున్న మాజీ సిఎం



హైదరాబాద్ : మాజీ మంత్రి, పార్టీ సీనియర్ నేత తన్నీరు హరీష్‌రావు తండ్రి సత్యనారాయణ బుధవారం తెల్లవారు జామున మృతి చెందిన విషయం తెలిసిందే.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తాజాగా హరీష్‌రావు ఇంటికి చేరుకున్నారు. తన బావ తన్నీరు సత్యనారాయణ పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. భర్తను కోల్పోయిన అక్క లక్ష్మమ్మకు ధైర్యం చెప్పారు. మాజీ మంత్రి హరీష్‌రావుని కౌగిలించుకుని ఓదార్చారు.

అంతకు ముందు కేసీఆర్.. తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల సంతాపం ప్రకటించారు. మరణ వార్త తెలిసిన వెంటనే హరీష్ రావుకు ఫోన్ చేసి పరామర్శించారు కేసీఆర్.. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తన బావతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకుని, వారి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. సత్యనారాయణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.మరోవైపు.. సత్యనారాయణ మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. హరీష్ రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. సత్యనారాయణ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హరీష్ రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాగా.. సత్యనారాయణ పార్థివదేహాన్ని హైదరాబాద్‌లోని ఆయన నివాసమైన క్రిన్స్ విల్లాస్‌లో కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషుల సందర్శనార్థం ఉంచారు. అంత్యక్రియలు ఈ రోజు మధ్యాహ్నం ఫిల్మ్ నగర్ మహాప్రస్థానంలో నిర్వహించనున్నారు.

# మావోయిస్ట్ పార్టీకి మరో ఎదురు దెబ్బ

- లొంగిపోయిన కీలక నేతలు బండి ప్రకాశ్, చంద్రన్న
- 45 ఏళ్లు వివిధ స్థాయిల్లో పని చేసిన బండి ప్రకాశ్

హైదరాబాద్ : మావోయిస్ట్ పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. ఆ పార్టీ కీలక నేత బండి ప్రకాశ్ లొంగిపోయారు. ఆయనతో పాటు మరో మావోయిస్టు పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న సైతం లొంగిపోయారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో బండి ప్రకాశ్‌తో కలిసి పుల్లూరి ప్రసాదరావు లొంగిపోయినట్లు పోలీసులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఉన్న బండి ప్రకాశ్, మావోయిస్టు పార్టీలో 45 సంవత్సరాలు వివిధ స్థాయిల్లో పని చేశారు. ప్రభాత్ అనే పేరుతో ప్రెస్టమ్ ఇన్చార్జిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుతో మావోయిస్టులు లొంగిపోయారు : మావోయిస్టుల లొంగుబాటు వివరాలను తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులపై ఎలాంటి చర్యలు ఉండవని ఆయన స్పష్టం చేశారు. మావోయిస్టు నేత బండ ప్రకాశ్ అలియాస్ ప్రభాత్ 45 సంవత్సరాలు వివిధ స్థాయిల్లో పని చేశారని తెలిపారు. అతని స్వస్థలం తెలంగాణలోని మందమర్రి అని, ఏడో తరగతి చదువుతున్నప్పుడే నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారని, 2004లో జరిగిన శాంతి చర్చల్లో ప్రకాశ్ పాల్గొన్నారని తెలిపారు. 2019లో స్టేట్ కమిటీ సభ్యుడయ్యారని, నేషనల్ పార్క్ ఏరియా కీలక ఆర్గనైజర్‌గా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు.

1980లో మావోయిస్టు మరో నేత పుల్లూరి ప్రసాదరావు కిషన్‌జీకి అనుచరుడిగా మారారని డీజీపీ తెలిపారు. 1981లో పీపుల్స్ వార్‌లో చేరి 1983లో కమాండర్ అయ్యారని, 1992లో ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శిగా పని చేశారని చెప్పారు. 2008లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు అయ్యారని, 17 ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఉన్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుతో పుల్లూరి ప్రసాదరావు లొంగిపోయారని వివరించారు.

అవసరమైతే వారికి రక్షణ కల్పిస్తాం : బండ ప్రకాశ్‌పై ఉన్న రూ.20 లక్షల రివార్డు ఆయనకు ఇస్తామని, పుల్లూరి ప్రసాదరావుపై ఉన్న రూ.25 లక్షల రివార్డు ఆయనకు ఇస్తామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు చెందిన ఇంకా 64 మంది మావోయిస్టులు కొనసాగుతున్నారని, పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు నేతలపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ కరెక్ట్ కాదని, అవసరమైతే వారికి రక్షణ కల్పిస్తామని వివరించారు.మావోయిస్టులు చంద్రన్న, బండి ప్రకాశ్ అజ్ఞాతం వీడారు. సీఎం పిలుపుతో అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. చంద్రన్న 15 ఏళ్లు కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్నారు. చంద్రన్న ఆరోగ్యం కూడా బాగోలేకపోవడంతో అజ్ఞాతం వీడారు. ప్రస్తుతం తెలంగాణకు సంబంధించిన 64 మంది మావోయిస్టులు యాక్టివ్‌గా ఉన్నారు. 64 మందిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులుగా ఉన్నారు. మరో 10 మంది తెలంగాణ స్టేట్ కమిటీ సభ్యులుగా ఉన్నారు. 64 మందిలో 9 మంది మాత్రమే తెలంగాణలో ఉన్నారు. అని డీజీపీ – శివధర్ రెడ్డి అన్నారు.



సీఎం పిలుపుతో ముందుకు..

ఈ సందర్భంగా తమది లొంగుబాటు కాదని, అభివృద్ధిలో కలిసి పని చేయడానికి వచ్చామని చంద్రన్న పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పిలుపుతో ముందుకు వచ్చామన్నారు. 'ఇప్పటి వరకు ఉద్యమంలో పీడిత ప్రజల కోసమే పని చేశాను. భవిష్యత్తులో కూడా ప్రజల కోసమే పని చేస్తాను. మా సిద్ధాంతం ఓడిపోలేదు, ఓడించడం ఎవరితరం కాదు. ప్రజల మధ్య ఉండి సేవ చేయాలనుకున్నాను. నా ఆయుధాలను పార్టీకి ఇచ్చి వచ్చాను' అని వెల్లడించారు.



"సృజనాత్మకత అనేది ఉత్సాహం యొక్క సహజ విస్తరణ."
- ఎర్ల్ నైటింగేల్



"మీరు మరొక లక్ష్యాన్ని నిర్దేశించుకోవడానికి లేదా కొత్త కలలు కనడానికి ఎప్పటికీ పెద్దవారు కాదు."
- సి.ఎస్. లూయిస్



"మీరే ఉండండి మిగతా వారందరూ ఇప్పటికే తీసుకోబడ్డారు."
- ఆస్కార్ వైల్డ్



# "ఏరో-ఇంజిన్" రాజధానిగా తెలంగాణ

● 2030 నాటికి తీర్చిదిద్దేలా సమగ్ర "రోడ్ మ్యాప్" ● ఇక్కడి నుంచే ఎయిర్‌బస్, బోయింగ్ సంస్థలకు "ఏరో ఇంజిన్ రొటేటివ్ కాంపోనెంట్స్" ● రూ.425 కోట్ల పెట్టుబడి... 500 మందికి కొత్తగా ఉద్యోగాలు
● ఆదిభట్ల "న్యూ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 2030 నాటికి తెలంగాణను దేశ "ఏరో-ఇంజిన్" రాజధానిగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని అని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనకు అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ ఏరో సంస్థలు రాష్ట్రంలో కొత్తగా పెట్టుబడులు పెట్టేలా సమగ్ర "రోడ్ మ్యాప్"ను సిద్ధం చేస్తున్నామన్నారు. "టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్" , "సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్" సంయుక్తంగా రూ.425 కోట్ల పెట్టుబడితో ఆదిభట్లలో ఏర్పాటు చేసిన "ఏరో ఇంజిన్ రొటేటివ్ కాంపోనెంట్స్" న్యూ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని మంగళవారం హైటెక్ సిటీలోని ఐటీసీ కోహినూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వర్చువల్‌గా ఆయన ప్రారంభించారు. గ్లోబల్ "ఏరోస్పేస్-డిఫెన్స్ - స్పేస్" హబ్ గా తెలంగాణ ను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. హైదరాబాద్ అంటే కేవలం "సిటీ ఆఫ్ పెరల్స్" మాత్రమే కాదని, ప్రొపల్షన్, ప్రెసిషన్, ప్రోగ్రెస్ నగరంగా మార్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. ఏరోస్పేస్, రక్షణ రంగాల ఎగుమతులు 2023-24లో రూ.15,900 కోట్లు ఉండగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొదటి 9 నెలల్లోనే ?30,742 కోట్లకు పెరిగాయన్నారు. ఇవి కేవలం అంకెలు మాత్రమే కాదని, తమ ప్రభుత్వ హయాంలో ఈ రంగం సాధించిన వృద్ధి రేటుకు నిదర్శనమన్నారు. ఈ "న్యూ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ"లో ఎయిర్‌బస్, బోయింగ్ సంస్థలు లీప్ ఇంజిన్ల తయారీలో వినియోగించే బేరింగ్ హౌసింగ్ (స్టేషనరీ కాంపోనెంట్), లో ప్రెషర్ టర్బైన్ షాఫ్ట్ (రొటేటివ్ కాంపోనెంట్) తయారవుతాయన్నారు. ఫలితంగా తెలంగాణ బ్రాండ్ విశ్వవ్యాప్తమవ్వడంతో పాటు కొత్తగా 500 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. "విమాన ప్రయాణ భవిష్యత్తును నిర్మించాలనుకుంటే - దానిని తెలంగాణలో నిర్మించండి" అని ఈ వేదికగా అంతర్జాతీయ దిగ్గజ ఏరో సంస్థలకు పిలుపునిచ్చారు.




ఇంజిన్స్, కాంపోనెంట్స్, ఎమ్మార్వో, కన్వర్షన్స్, స్పేస్, డ్రోన్స్, డిజిటల్, ఏఐ మాన్యుఫ్యాక్చరింగ్ తదితర రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో టాటా అడ్వాన్స్ సిస్టమ్స్ లిమిటెడ్ సీఈవో, ఎండీ సుకరన్ సింగ్, ఈడీ మసూద్ హుస్సేన్, సాఫ్రాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్స్ వైస్ ప్రెసిడెంట్ డొమినిక్ దూప్, టీజీఐఐసీ ఎండీ శశాంక, తెలంగాణ ఏరో స్పేస్ డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్ పీఏ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో బీసీ రథయాత్ర

● బీసీ బంద్‌తో రాజకీయ పార్టీల్లో వణుకు
● రాజ్యాంగ బద్ధమైన హక్కులు దక్కించుకుంటాం
● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు సాధనకై త్వరలో బీసీ రథయాత్ర ప్రారంభిస్తామని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య ప్రకటించారు. మంగళవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చి కలిసిన బీసీ నాయకులు ఆర్. కృష్ణన్న రథయాత్ర జరపాలని విజ్ఞప్తి చేశారు. దీనికి వెంటనే స్పందించి త్వరలో రథయాత్ర జరుగుతాయని హామీ ఇచ్చారు. ఈనెల 18న జరిగిన రాష్ట్ర బంద్ చారిత్రాత్మకంగా జరిగిందని బంద్ ప్రభావంతో కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు స్పందిస్తాయని రాజ్యాంగ సవరణ చేస్తారనే కృష్ణయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. దీక్షలు ధర్నాలు జరపండి. 42 శాతం రిజర్వేషన్లు సాధనకై దీక్షలు ధర్నాలు జరపాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే రాష్ట్రంలో 150 పట్టణ కేంద్రాలలో దీక్షలు ప్రదర్శనలు జరుగుతున్నాయన్నారు. అన్ని పట్టణ, మండల కేంద్రాలలో దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఉద్యమాన్ని ఉధృతం చేయాలనీ పిలుపునిచ్చారు.



# తెలంగాణపై మొంథా ఎఫెక్ట్

● రాష్ట్రంలోని పలు జిల్లాలపై తీవ్ర ప్రభావం ● పలు జిల్లలో భారీ నుంచి అతి భారీ వర్షాలకు అవకాశం
● ఇప్పటికే9 కురిసిన వర్షాలతో కొట్టుకుపోయిన ధాన్యం ● లబో దిబో మంటున్న రైతాంగం

'హైదరాబాద్ : మొంథా' తుపాన్ తీరం దాటిన దగ్గర నుంచి రాష్ట్రంలోని పలు జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం తెలిపింది. మూడు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని, ఎనిమిది జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని అంచనా వేసింది. మరో ఏడు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని, మిగిలిన జిల్లాల్లో మోస్తరు వాన పడే అవకాశముందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, ఖమ్మం జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. హనుమకొండ, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. నాగర్ కర్నూలు, యాదాద్రి, జనగామ, సిద్దిపేట, కరీంనగర్, జగిత్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. మిగిలిన జిల్లాల్లో మోస్తరు వానలు పడొచ్చని తెలిపింది. రేపు పన్నెండు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముండగా, ఏడు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని హెచ్చరించింది. మిగిలిన జిల్లాల్లో జల్లులు, మోస్తరు వాన పడొచ్చని తెలిపింది.

వాతావరణ శాఖ ముఖ్య సూచనలు : మొంథా తుపాన్ ప్రభావంతో రాష్ట్రంలో నేడు వర్షాలు కురిసే అవకాశం నేడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం
రాష్ట్రంలో నేడు అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం
ఇవాళ ఉమ్మడి ఖమ్మం, ములుగు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం
ఉమ్మడి ఖమ్మం, ములుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం
హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం
మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
సూర్యాపేట, నల్గొండ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

కొట్టుకుపోయిన ధాన్యం : మెదక్ జిల్లాలో కురిసిన అకాల వర్షం వల్ల పలు కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది. కొంగోడు కొనుగోలు కేంద్రంలో తూకం వేసిన ధాన్యం బస్తాలు తడిసిపోగా, నాయిని జలాల్పూర్, కొంగోడు కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం వర్షానికి కొట్టుకుపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు టార్పాలిన్ కవర్లు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని రైస్ మిల్ యజమానులు ఎలాంటి తరుగు లేకుండా, ప్రభుత్వం నిర్ణయించిన ధరకే కొనుగోలు చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు. రాత్రి కురిసిన భారీ వర్షం వల్ల పలు గ్రామాల్లో కోతకు వచ్చిన వరి పంట నేలకొరిగింది.

# రాచకొండ జోన్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

సైకిల్ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న పోలీసు అధికారులు




హైదరాబాద్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ ఆదేశాల మేరకు రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఎల్బీనగర్, యాదాద్రి భువనగిరి, మల్కాజిగిరి, మహేశ్వరం జోన్ ల డీసీపీల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. ఈ వారం రోజుల్లో రాచకొండలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ లు, ఎస్ఏ రైటింగ్ కాంపిటీషన్, షార్ట్ ఫిలిం కాంపిటీషన్, ఫోటోగ్రఫీ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ ర్యాలీలలో పోలీసులతో పాటు ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారికి డయల్ - 100, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలు, పోక్సో చట్టం, మరియు సీసీ కెమెరాల ఉపయోగాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అక్టోబర్ 21 నుండి ఈనెల వరకు 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసులకి పది రోజులపాటు సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నారని అధికారులు తెలిపారు.

అలాగే రోడ్డు భద్రత గురించి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయవద్దని, లైసెన్స్, రిజిస్ట్రేషన్ లేని వాహనాలను నడపవద్దని సూచించారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలను నడపకూడదని హెచ్చరించారు. ప్రమాదం జరిగినప్పుడు బాధితులకు ప్రథమ చికిత్స అందించడం గురించి, అలాగే గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. సైబర్ నేరాల గురించి ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఎవరైనా మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు విద్యార్థులు ఉత్సావంతంగా పాల్గొని పోలీసులకు నివాళులు అర్పించారు.

ప్రజా ప్రకటన
ఇన్సూరెన్స్ బ్రోకింగ్ లైసెన్స్ నిష్క్రమణ
ఇది ద్వారా తెలియజేస్తున్నాం:
CallHealth Insurance Broking Services Private Limited, నివాస కార్యాలయం: 1-66/1/RI/08/8,11వ అంతస్తు, రామ్కీ గ్రాండియోస్ టవర్స్ కాంప్లెక్స్, గచ్చిబౌలి, హైదరాబాదు – 500032, వద్ద ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (IRDAI) జారీ చేసిన ఇన్సూరెన్స్ బ్రోకింగ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ — లైసెన్స్ కోడ్: IRDA/DB 667/16 మరియు లైసెన్స్ నంబర్: 586 — ను స్వచ్ఛందంగా సరెండర్ చేసింది.
కంపెనీ ఇకపై ఎలాంటి ఇన్సూరెన్స్ బ్రోకింగ్ వ్యాపారాన్ని కొనసాగించాలని అనుకోదు.
మరింత సమాచారం కోసం దయచేసి సంప్రదించండి:
పేరు: రమాదేవి కొట్టకోట (ప్రిన్సిపల్ ఆఫీసర్)
ఇమెయిల్: companysecretary@callhealth.com
CallHealth Insurance Broking Services Private Limited తరఫున
సదస్యుడు (Sd/-)
హరీ తలపల్లి, డైరెక్టర్
తేదీ: 29.10.2025

# మా ఆత్మగౌరవాన్ని కాపాడింది మోడీనే

● మేము ఆయనేతోపాటే ఉంటాం
● మా ఆత్మగౌరవంపై దాడిచేస్తే మేము ఎవరినైనా వ్యతిరేకిస్తాం ● పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కామెంట్స్

సికింద్రాబాద్: సుప్రీం కోర్ట్ జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ నవంబర్ 1వ తేదీనాడు హైదరాబాదులో జరగబోయే దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన విజయవంతం చేయాలని కోరుతూ మల్కాజిగిరి నియోజకవర్గం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత న్యాయమూర్తి జస్టిస్ గావాయి పై దాడి జరిగినప్పుడు సుప్రీంకోర్టు దీన్ని సుమోటోగా ఎందుకు తీసుకోలేదని పోలీసులు ఎందుకు సుమోటో కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు. దాడిని ఖండించిన రాజకీయ పక్షాలు దాడి చేసిన వ్యక్తిపై చేయాలని ఎందుకు డిమాండ్ చేయడం లేదని, ఇలాంటి రాజకీయానికి మేము వ్యతిరేకమని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ పై నేషనల్ రాల్ కేసులు అయినప్పుడు దేశవ్యాప్తంగా నిరసనలు పిలుపునిచ్చిన కాంగ్రెస్ పార్టీ, జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఎందుకు నిరసనలు చేయడం లేదు అని ప్రశ్నించారు.మరోవైపు సుప్రీం కోర్ట్ జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ నవంబర్ 1వ తేదీనాడు హైదరాబాద్ లో జరగబోయే దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన విజయవంతం చేయాలని కోరుతూ మల్కాజిగిరి నియోజకవర్గం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత న్యాయమూర్తి జస్టిస్ గావాయి పై దాడి జరిగినప్పుడు సుప్రీంకోర్టు దీన్ని సుమోటోగా ఎందుకు తీసుకోలేదని పోలీసులు ఎందుకు సుమోటో కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు.దాడిని ఖండించిన రాజకీయ పక్షాలు, నాయకులు దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఎందుకు డిమాండ్ చేయడం లేదన్నారు.
ఇలాంటి రాజకీయాలను మేము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పై నేషనల్ హెరాల్డ్ కేసులు అయినప్పుడు దేశవ్యాప్తంగా నిరసనలు పిలుపునిచ్చిన కాంగ్రెస్ పార్టీ,జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఎందుకు నిరసనలు చేయడం లేదు అని ప్రశ్నించారు.జార?ండ్ లో హైకోర్టు న్యాయమూర్తి పై కేసు విషయంలో హైకోర్టు న్యాయవాది వాదోపవాదాలకు దిగిన సందర్భంలో దురుసుగా మాట్లాడాడని న్యాయవాది పైననే సుమోటోగా కేసును నమోదు చేసిన పోలీసులు దేశఅత్యున్నత న్యాయస్థాన న్యాయమూర్తి పైన బూటుతో దాడి జరిగితే ఇంతవరకు కేసు నమోదు చేయకపోవడంపై ఏమి చెయ్యాలో సమాజమే చెప్పాలన్నారు.సుప్రీంకోర్టు న్యాయమూర్తి దళితుడు అయినందువలనే ఇంత వివక్ష జరుగుతుందని అత్యున్నత న్యాయస్థానా న్యాయమూర్తి పైనే ఇలాంటి వివక్షత ఉంటే అట్టడుగు వర్గాల ఉన్న దళితులపైన ఎలాంటి పరిస్థితులు ఉంటాయో ఎంతటి అవమానానికి గురి అవుతున్నామో సమాజంలోని ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించేవారు చెప్పాలని కోరారు.ఢిల్లీ పోలీసులు,జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు ఎందుకు నమోదు చేయటం లేదని ప్రశ్నించారు.నవంబర్ 1న ప్రపంచంలోని,దేశంలోని దళితులంతా హైదరాబాద్ నగరం వైపు చూసేలా నిరసన



ప్రదర్శన ఉంటుందని మాదిగలు దళితుల కోసమే కాకుండా మానవ హక్కుల కోసం పనిచేస్తారని, జరగనున్న నిరసనలో యువత,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని సమాజంలో దళితుల పట్ల దళిత సమాజం పట్ల జరుగుతున్న అవమానాలను నిలదీయాలని కృష్ణమాదిగా పిలుపునిచ్చారు. ఈ దేశంలో ఉండాలంటే రాజ్యాంగాన్ని గౌరవించాల్సిందేనని కరాకంటిగా చెప్పారు.
ఈ సందర్భంగా విలేకరు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ నరేంద్ర మోడీ దాడిని వ్యతిరేకించారని,దాడిని రాజ్యాంగంపై దాడిగా పరిగణించారని,మా ఆత్మగౌరవాన్ని,రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను అవమానిస్తే ఎవరినైనా వ్యతిరేకిస్తాం ఎంతటి ఉద్యమమైన చేస్తామని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో
ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు,జిల్లా ఇన్చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, జాతీయ నాయకులు,ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు కేశపాగ రామచందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ,ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్,వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు వినయ్, బచ్చలకూర స్వామి, సలోమి,రాసమల్ల యాదగిరి, బత్తిని శివ, ముత్తిపాక శ్రీనివాస్ సిలివేరు శీను, బండారి సాయి, కోరిపాక అంజి,మందుల శ్రీధర్,బాల నరసింహ,పరశురాం,కృష్ణ, పిఏ సీను,నర్సింగ్ రావు, ఇస్తారి,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి వెళ్లాల్సిన 18 విమానాలు రద్దు

● మొంథా తుఫాను ఎఫెక్ట్‌తో - 107 రైళ్లు రద్దు
● 6 రైళ్లు దారి మళ్లింపు - 18 రైళ్ల సమయాల్లో మార్పులు

హైదరాబాద్ : మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో శంషాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్కు వెళ్లాల్సిన 18 విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. వాతావరణం అనుకూలించని కారణంగా హైదరాబాద్ నుంచి విజయవాడ, విశాఖపట్టణం, రాజమహేంద్రవరానికి వెళ్లాల్సిన విమానాలను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. విజయవాడ, విశాఖ, రాజమహేంద్రవరం నుంచి శంషాబాద్ రావాల్సిన 17 విమాన సర్వీసులను కూడా రద్దు చేసినట్లు పేర్కొన్నారు. రద్దయిన వాటిలో విశాఖపట్టణం నుంచి 9, రాజమహేంద్రవరం నుంచి 5, విజయవాడ నుంచి 5 విమానాలు ఉన్నాయి.
107 రైళ్లు రద్దు : మొంథా తుపాను నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే అప్రమత్తమైంది. మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో ఏపీ రాష్ట్రంలోనిఇ కోస్తా ప్రాంత జిల్లాలకు వెళ్లే పలు రైళ్లను రైల్వేశాఖ రద్దు చేసింది. 107 రైళ్లను రద్దు చేసింది. రేపు, ఎల్లుండి కూడా రైళ్ల రద్దు ఉంటుందని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ తెలిపారు. మంగళవారం 70, బుధవారం 36, గురువారం ఒక రైలును రద్దు చేసినట్లు వెల్లడించింది. ప్రయాణికుల సౌకర్యార్థం హెల్ప్‌డెస్కులు, రైల్ నిలయంలో కంట్రోల్ రూమ్, వార్ రూమ్ ఏర్పాటు చేశామని అన్నారు.
6 రైళ్లు దారి మళ్లింపు - 18 రైళ్ల సమయాల్లో మార్పులు : హైదరాబాద్, చెన్నై, భువనేశ్వర్, బెంగళూరు, విజయవాడ, విశాఖపట్టణం, రాజమహేంద్రవరం, కాకినాడ, గుంటూరు, తెనాలి, రేపల్లె, మార్కాపురం, మచిలీపట్నం, నిడదవోలు, నర్సాపురం, భీమవరం, ఒంగోలు, మాచర్ల నుంచి బయల్దేరే పలు రైళ్లు రద్దు అయ్యాయి. 6 రైళ్లను దారి మళ్లించినట్లు 18 రైళ్ల సమయాల్లో మార్పులు చేసినట్లు అధికారులు వివరించారు.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
టెండరు నోటీసు నెం. 13/DB/AEE/PA to EE/(R&B)/HNK/2025-26/560 తేదీ: 22-10-2025
హనుమకొండ జిల్లాలో అత్యవసర మరమ్మతులు / వార్షిక నిర్వహణ కోసం నాలుగు (04) పనుల కోసం అంచనా వ్యయం రూ. 33.55 లక్షలతో ఈ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ కింద ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి. మరిన్ని వివరాలను ఈ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా https://tender.telangana.gov.in/ నుండి పొందవచ్చు. బిడ్ అప్‌లోడ్ ప్రారంభ తేదీ: 27.10.2025 మ॥ 3.00 గంటల నుండి మరియు టెండర్లు స్వీకరించడానికి చివరి తేదీ మరియు సమయం 03.11.2025 మ॥3.30 గంటల వరకు ఉంటుంది.
DIPR.RO.No.9834-PP/CL/Advt/1/2025-26 , Dt: 28-10-2025 సం/- జిల్లా (ఆర్&బి) ఆఫీసర్, హనుమకొండ

# దేశంలో ఆర్ఎస్ఎస్, బీజేపీపై రాజకీయంగా, సైద్ధాంతికంగా పోరాటం చేయాలి

● ఇందుకోసం వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులను ఐక్యం చేస్తాం ● సీపీఐ(ఎం) మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్‌కరత్ వెల్లడి
● రాజకీయ తరగతుల ముగింపు సమావేశంలో కీలక అంశాలపై దిశా నిర్దేశం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దేశంలో ఆర్ఎస్ఎస్, బీజేపీపై రాజకీయంగా, సైద్ధాంతికంగా పోరాటం చేయాలలని సీపీఐ(ఎం) మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్‌కరత్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందుకోసం వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులను ఐక్యం చేస్తామని చెప్పారు. ఎన్నికల కమిషన్ (ఈసీ) రాజకీయ ఉద్దేశంతో నిర్ణయాలు తీసుకుంటున్నదని విమర్శించారు. 12 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్‌ను అమలు చేయాలని నిర్ణయించడం సరైంది కాదన్నారు. ఎస్ఐఆర్‌పై సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వులు మాత్రమే ఇచ్చిందనీ, ఇంకా తుది తీర్పును వెల్లడిరచలేదని గుర్తు చేశారు. ఈసీ స్వతంత్రంగా వ్యవహరించాలనీ, ప్రజలు స్వేచ్ఛగా ఓటేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 23న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమైన సీపీఐ(ఎం) అఖిల భారత స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఆరు రోజులపాటు నిర్వహించారు. మంగళవారం ముగింపు కార్యక్రమానికి ప్రకాశ్‌కరత్ ముఖ్యఅతిథిగా పాల్గన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయాలని ఏప్రిల్‌లో మధురైలో నిర్వహించిన సీపీఐ(ఎం) 24వ మహాసభలో లక్ష్యంగా నిర్దేశించుకున్నామని చెప్పారు. పార్టీ స్వతంత్ర బలాన్ని పెంచుకోవడంతోపాటు రాజకీయంగా, సైద్ధాంతికంగా బలోపేతం కావాలని అన్నారు. రాజకీయ శిక్షణ తరగతులను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. పార్టీ సభ్యత్వం, నిర్మాణం బలోపేతం కావాలని చెప్పారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ, హిందూత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగ వ్యవస్థలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గుప్పెట్లో పెట్టుకుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తున్నదని చెప్పారు. 12 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ నిర్వహించాలని ఈసీ ప్రకటించిందని అన్నారు. రెండు నెలల క్రితం ఎస్ఐఆర్‌ను బీహార్‌లో నిర్వహించిందని గుర్తు చేశారు. లౌకిక, ప్రతిపక్ష పార్టీలన్నీ ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశాయని చెప్పారు. బతికున్న ప్రజల ఓట్లను ఈసీ తొలగించిందని విమర్శించారు. ఎస్ఐఆర్‌పై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని అభ్యంతరాలు వ్యక్తం చేసిందన్నారు. ఇప్పుడు 12 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ అమలు చేయాలని ఈసీ ప్రకటించిందని అన్నారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించలేదన్నారు. మధ్యంతర ఉత్తర్వులు మాత్రమే ఇచ్చిందనీ, ఇంకా తుది తీర్పు వెల్లడిరచలేదని గుర్తు చేశారు. ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ కేరళ అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు. అక్కడ స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయని చెప్పారు. ఈ సమయంలో ఎస్ఐఆర్‌ను నిర్వహిస్తే ప్రజలు గందరగోళానికి గురవుతారని అన్నారు. ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకునేందుకు ఆధార్ కార్డును కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఈసీని సుప్రీంకోర్టు ఆదేశించిందని చెప్పారు. రాజకీయ ఉద్దేశంతో ఈసీ నిర్ణయాలు తీసుకుంటున్నదని విమర్శించారు. ఈసీ స్వతంత్రంగా వ్యవహరించాలనీ, ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈసీ తీరుపై అనుమానాలు వస్తున్నాయని అన్నారు. గతంలో ఈసీ నిర్ణయాలను అధికారంలో ఉన్న పార్టీ వ్యతిరేకించేదని గుర్తు చేశారు. ఇప్పుడు అధికార పార్టీకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదన్నారు. ఈసీ స్వతంత్రతను కోల్పోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ హిందూత్వ ఎజెండాను అమలు చేస్తున్నాయని విమర్శించారు. మైనార్టీలపై దాడులు చేస్తున్నాయని చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మైనార్టీలే లక్ష్యంగా పాలన సాగుతున్నదని అన్నారు. బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులు పార్టీ బలోపేతానికి, నాయకుల ఎదుగుదలకు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**లౌకిక శక్తులను ఒక వేదిక మీదకు తేవడమే లక్ష్యం : రాఘవులు**

పార్టీ నాయకులు, కార్యకర్తలకు సిద్ధాంత, రాజకీయ అవగాహనను పెంచడం కోసమే ఈ శిక్షణ తరగతులను నిర్వహించామని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు చెప్పారు. రాబోయే కాలంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు తమ పార్టీ శ్రేణులను సంసిద్ధం చేస్తామని అన్నారు. లౌకిక శక్తులన్నింటినీ ఒక వేదిక మీదకు తేవడం తమ లక్ష్యమన్నారు.

**ఫీజు బకాయిలను విడుదల చేయాలి : జాన్‌వెస్లీ**

రాష్ట్రంలో పెండిరగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఫీజు బకాయిలను చెల్లించకుండా కాలయాపన చేయడం వల్ల విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. ధ్రువపత్రాలు కాలేజీ యాజమాన్యాల వద్ద ఉన్నాయని అన్నారు. ఉన్నత చదువులకు వెళ్లడానికి ఉద్యోగాలు చేయడానికి ఇబ్బందిగా మారిందన్నారు. ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న విద్యార్థి సంఘాల రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పిందని అన్నారు. ఖాళీ పోస్టులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భర్తీ చేయాలంటూ నిరుద్యోగ జేఏసీ చేపట్టే ఆందోళనలకు మద్దతు ప్రకటించారు. సీపీఐ(ఎం) మాజీ ఎంపీ పికే బిజు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ తదితరులు పాల్గన్నారు.

FORM NO. 14
[See Regulation 33(2)]
By Regd. A/D, Dasti failing which by Publication.
OFFICE OF THE RECOVERY OFFICER -I/II
DEBTS RECOVERY TRIBUNAL JABALPUR
2nd & 3rd Floor, Sanchar Vikas Bhavan (BSNL Building), Near Head Post Office Residency Road, Jabalpur-482001, MP.
DEMAND NOTICE
NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.
RC/21/2016 08-10-2025
STATE BANK OF INDIA
Versus
PRAMOD KUMAR GALIPALLI
To
(CD 1) PRAMOD KUMAR GALIPALLI SARASWATI
17-1-391/T/44, NAGAR, SAIDABAD, HYDRABAD
(TELANGANA)-500059
Hyderabad, TELANGANA-
This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL JABALPUR in OA/14/2015 an amount of Rs 1568816.00 (Rupees Fifteen Lakhs Sixty Eight Thousands Eight Hundred Sixteen Only) along with pendentellite and future interest @12% Simple Interest Yearly w.e.f. 12/01/2015 till realization and costs of Rs 18000 ( Rupees Eighteen Thousands Only) has become due against you (Jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 09/02/2026 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay :
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date : 08/10/2025
Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL JABALPUR

## భారత్-మలేషియా మధ్య బలపడుతున్న బంధం!

భారతదేశ విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఇటీవల మలేషియాలో చేసిన పర్యటన రెండు దేశాల సంబంధాలలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. ఆగ్నేయాసియాలో మన కీలక మిత్రదేశాలలో ఒకటైన మలేషియాతో బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవడం లక్ష్యంగా సాగిన ఈ పర్యటన, దేశీయంగా, ప్రాంతీయంగా మన వ్యూహాత్మ క ప్రయోజనాలకు గొప్ప ఊతమిచ్చింది. 'తూర్పు వైపు దృష్టి' (తూర్పు ఆసియా దేశాలతో సంబంధాలను పెంచుకునే విధానం)లో మలేషియాను కీలక భాగస్వామిగా నిలబెట్టేం దుకు, ఆర్థికపరమైన మరియు రక్షణపరమైన అంశాలపై చర్చలు జరిగాయి. మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో జరిగిన ఉన్నత స్థాయి భేటీలు, ఇరుదేశాల మధ్యఉన్న సహ కారాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చడానికి, ముఖ్యంగా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత దేశం యొక్క ప్రభావాన్ని పెంచడానికి మార్గం సుగమం చేశాయి. ఈ పర్యటనలో ప్రధా నంగా, ఇరు దేశాల మధ్య ఉన్న మెరుగుపరచిన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడంపై దృష్టి సారించారు. జైశంకర్ తన మలేషియా పర్యటనలో అక్కడి విదేశాంగ మంత్రి, ఇతర ప్రముఖ నేతలతో విస్తృతంగా చర్చించారు. ఈ చర్చల్లో వాణిజ్యం, రక్షణ, సాంకేతికత, డిజిటల్ సహకారం, విద్య మరియు సాంస్కృతిక మార్పిడి వంటి రంగాలలో సహకారాన్ని ఎలా పెంచాలో నిర్ణయించారు. మలేషియా, ఆగ్నేయా సియా దేశాల కూటమి ఆసియాన్లో బలమైన గొంతుకగా ఉంది. ఈ దేశంతో బంధం బలోపేతం కావడం వలన, భారత్‌కు మొత్తం ఆగ్నేయాసియా దేశాలతో మెరుగైన సం బంధాలు ఏర్పడతాయి. ఈ పర్యటన భారతదేశానికి ఆర్థికంగా చాలా లాభాలను చేకూర్చే అవకాశం ఉంది. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వ్యాపారాన్ని వేగంగా పెంచాలని, పెట్టుబ డులను ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీని ద్వారా భారతీయ కంపెనీలకు మలేషియా మార్కెట్‌లో కొత్త అవకాశాలు లభిస్తాయి. ముఖ్యంగా, భారతీయ నైపుణ్యం మరియు ప్రతిభకు మలేషియాలో మరిన్ని ఉ ద్యోగ, వ్యాపార అవకాశాలు కల్పించడం గురించి చర్చ జరిగింది. మలేషియా నుండి వచ్చే పెట్టుబడులు భారతదేశంలో ఉపాధి ని, వృద్ధిని పెంచుతాయి. జైశంకర్ అక్కడి వ్యాపార ప్రముఖులు మరియు పారిశ్రామిక వేత్తలతో కూడా సమావేశమై, భారతదేశంలో ఉన్న పెట్టుబడి అవకాశాలను వివరిం చారు. జైశంకర్ కేవలం మలేషియా నేతలతోనే కాకుండా, ఆసియాన్ సదస్సు సంద ర్భంగా అమెరికా, దక్షిణ కొరియా వంటి ఇతర దేశాల విదేశాంగ మంత్రులను కూడా కలవడం అంతర్జాతీయంగా భారత్ యొక్క స్థానాన్ని బలోపేతం చేసింది. ఈ భేటీలు ప్రపంచ మరియు ప్రాంతీయ అంశాలపై, ముఖ్యంగా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఎదు రవుతున్న సవాళ్లపై భారత్ తన వైఖరిని స్పష్టం చేయడానికి ఉపయోగపడ్డాయి. మలేషియాలోని భారతీయ వలసదారులతో మాట్లాడి, వారి సంక్షేమానికి భరోసా ఇవ్వడం ద్వారా, సాంస్కృతిక మరియు మానవ సంబంధాలకు భారత్ ఇస్తున్న ప్రాధాన్యతను మరోసారి చాటిచెప్పారు. భారతదేశం మరియు మలేషియా మధ్య దశాబ్దాల కాలంగా మైత్రీబంధం కొనసాగుతోంది. ఈ బంధానికి బలమైన చారిత్రక మరియు సాంస్కృతిక మూలాలు ఉ న్నాయి. ప్రాచీన కాలంలో చోళ సామ్రాజ్యం నాటికే ఇరు ప్రాంతాల మధ్య వాణిజ్య మరియు సాంస్కృతిక మార్పిడి జరిగిందనడానికి ఆధారాలు ఉన్నాయి. ఆధునిక యుగంలో, మలేషియా పూర్వ రూపమైన మలయా సమాఖ్య స్వాతంత్ర్యం పొందిన వెంటనే, అంటే 1957లోనే, భారతదేశం దౌత్య సంబంధాలను ఏర్పాటు చేసింది. తొలి ప్రధానులైన జవహర్‌లాల్ నెహ్రూ మరియు టంకు అబ్దుల్ రెహమాన్ పుత్రా మధ్యఉన్న వ్యక్తిగత స్నేహం ఈ సంబంధాల తొలి దశలో బలమైన పునాది వేసింది. ఈ సం బంధాలు కేవలం చరిత్రకే పరిమితం కాకుండా, వివిధ రంగాలలో బహుముఖంగా వృద్ధి చెందాయి. సాంస్కృతిక అనుసంధానం అనేది ఈ బంధంలో అత్యంత ముఖ్యమైన అంశం. మలేషియాలో రెండున్నర మిలియన్ల (పాతిక లక్షలకు పైగా) భారతీయ మూలా లున్న పౌరులు నివసిస్తున్నారు, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రవాస భారతీయ సమూ హాలలో ఒకటి. వీరి ఉనికి రెండు దేశాలను సామాజికంగా, సాంస్కృతికంగా మరింత దగ్గర చేసింది. తమిళం, తెలుగు వంటి భారతీయ భాషల సంస్కృతులు మలేషియా సంస్కృతిలో భాగమయ్యాయి. ఇది ప్రజల మధ్య సంబంధాల పెరుగుదలకు మరియు ఇరు దేశాలపై పరస్పరం మంచి అభిప్రాయం ఏర్పడటానికి దోహదపడింది. ఆర్థిక మరియు వాణిజ్య సహకారం ఈ సంబంధాల ప్రధాన ఆధారంగా మారింది. మలేషియా ఆగ్నేయాసియా దేశాల కూటమి ఆసియాన్లో భారతదేశానికి మూడవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. 2010లో కుదిరిన సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందం మరియు 2015లో సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచడం వంటి చర్యలు వాణిజ్యాన్ని మరింత సులభతరం చేశాయి. పామాయిల్, విద్యుత్ మరియు ఎలక్ట్రానిక్ వస్తువులను భారత్ మలేషియా నుండి ప్రధానంగా దిగుమతి చేసుకుంటుంది, అయితే భారతదేశం నుండి యంత్ర పరికరాలు, లోహాలు మరియు రసాయనాలు మలేషియాకు ఎగుమతి అవుతున్నాయి. ఇరు దేశాల్లో వందల సంఖ్యలో భారతీయ మరియు మలేషియా కంపెనీ లు పెట్టుబడులు పెట్టడం ద్వారా పరస్పర ఆర్థిక ప్రయోజనాలు పెరుగుతున్నాయి. రక్షణ మరియు వ్యూహాత్మక సహకారం కూడా క్రమంగా వృద్ధి చెందింది. 1993లో రక్షణ సహకారంపై ఒక ఒప్పందం కుదరడంతో, ఇరు దేశాల మధ్య సంయుక్త సైనిక విన్యాసాలు మరియు శిక్షణా కార్యక్రమాలు క్రమం తప్పకుండా జరుగుతున్నాయి. మలేషియా భారతదేశం యొక్క రక్షణ ఉత్పత్తులు మరియు సాంకేతికతపై ఆసక్తి చూపడం వలన ఈ రంగంలో బంధం మరింత పటిష్టం అవుతోంది. ఇటీవల, ఇరు దేశాలు తమ సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచుకోవాలని నిర్ణయించడం, రాజకీయ, ఆర్థిక, రక్షణ మరియు సాంకేతిక రంగాలలో మరింత లోతైన సహకారాన్ని సూచిస్తుంది. మలేషియాకు సంబంధించిన ఇండో-పసిఫిక్ ప్రాంత భద్రత మరియు స్వేచ్ఛాయుత నౌకాయానానికి భారతదేశం మద్దతు ఇవ్వడం ద్వారా, ఈ బంధం కేవలం ద్వైపాక్షికంగానే కాకుండా, ప్రాంతీయ స్థిరత్వానికి కూడా కీలకంగా మారింది. మలేషియాతో సన్నిహిత సంబంధాలు కొనసాగించడం భారతదేశ విదేశాంగ విధానానికి ముఖ్యంగా 'యాక్ట్ ఈస్ట్ ' విధానానికి చాలా కీలకం. మలేషియా అనేది ఆగ్నేయాసియా దేశాల కూటమిలో ఒక ముఖ్యమైన సభ్య దేశం మరియు దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాల మధ్య ఒక వారధి వంటిది. ఈ దేశంతో బంధం పటిష్టంగా ఉంటే, ఆసియాన్ కూటమిలో భారత్ తన ప్రభావాన్ని పెంచుకోవడానికి, కీలకమైన ఆసి యా-పసిఫిక్ ప్రాంతంలో శాంతి మరియు సుస్థిరతకు సంబంధించిన చర్చలలో చురు కైన పాత్ర పోషించడానికి వీలు కలుగుతుంది. సముద్ర భద్రత విషయంలో, ముఖ్యంగా మలక్కా జలసంధి వంటి కీలకమైన వాణిజ్య మార్గాల భద్రతను పర్యవేక్షించడంలో మలేషియా సహకారం భారత్‌కు ఎంతో అవసరం. ఆర్థిక రంగంలో మలేషియా భాగస్వా మ్యం భారతదేశానికి ఎంతో కీలకం. ఆగ్నేయాసియాలో మలేషియా భారత్‌కు మూడవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. ఈ సంబంధాల బలోపేతం వలన ద్వైపాక్షిక వాణిజ్యం పెరుగుతుంది, ఇది భారతీయ ఉత్పత్తులకు మరింత పెద్ద మార్కెట్‌ను అందిస్తుంది. భారత కంపెనీలు మలేషియాలో, ముఖ్యంగా నిర్మాణ రంగం, సమాచార సాంకేతికత (ఐటీ) మరియు ఫార్మాస్యూటికల్స్ వంటి రంగాలలో భారీగా పెట్టుబడులు పెట్టాయి. మలేషియా నుండి పామాయిల్ వంటి ముఖ్యమైన వస్తువులను భారత్ దిగుమతి చేసుకుంటుంది. స్థానిక కరెన్సీలలో (రూపాయి,రింగిట్) వాణిజ్యలావాదేవీలు జరుపు కునేందుకు ఇరుదేశాలు చేసిన ప్రయత్నాలు కూడా ఈ ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలపరుస్తాయి. సుమారు రెండున్నర మిలియన్ల మంది భారతీయ మూలాలున్న పౌరులు మలేషియాలో నివసిస్తున్నారు. ఈ పెద్ద ప్రవాస భారతీయ సమాజం భారత్ మరియు మలే షియా మధ్య బలమైన సాంస్కృతిక మరియు మానవ సంబంధాలకు పునాది. మలేషియా ప్రభుత్వం ఈ భారతీయ సమాజం సంక్షేమానికి మరియు హక్కులకు ప్రాధాన్యత ఇవ్వడం వలన, భారతదేశానికి వారి పట్ల రక్షణ మరియు శ్రేయస్సు గురించి భరోసా లభిస్తుంది. విద్య, పర్యాటకం మరియు సాంస్కృతిక మార్పిడి రంగాలలో ఇరుదే శాల సహకారం, ఈ ప్రజల మధ్య సంబంధాలను మరింత సుదృఢం చేసి, పరస్పర విశ్వాసాన్ని మరియు అవగాహనను పెంచుతుంది. ఈ అంశాలన్నీ కలిసి, భారతదేశానికి మలేషియాతో ఉన్న సత్సంబంధాలను కేవలం వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయిలోనే కాకుండా, సుదీర్ఘకాల స్నేహంగా కూడా నిలబెడుతున్నాయి. భారతదేశం మరియు మలేషియా మధ్య దశాబ్దాల నాటి సాంస్కృతిక అనుసంధానంపై ఆధారపడిన సంబం ధాలు, నేడు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంగా పరిణామం చెందాయి. విదేశాంగ మంత్రి జైశంకర్ పర్యటన ఈ బంధాన్ని మరింత బలోపేతం చేయాలనే ఇరుదేశాల సంకల్పాన్ని మరోసారి స్పష్టం చేసింది. మలేషియా అనేది 'యాక్ట్ ఈస్ట్ ' విధానంలో భారతదేశానికి కేవలం ఒక ఆర్థిక భాగస్వామి మాత్రమే కాదు, ఆగ్నేయాసియాలో మన వ్యూహాత్మక ప్రయోజనాలకు కీలకమైన ముఖద్వారం. ముఖ్యంగా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సుస్థిరత మరియు సముద్ర భద్రతను పెంపొందించడానికి, ఆసియాన్ కూటమిలో కీలక పాత్ర పోషించడానికి ఈ మైత్రి భారత్‌కు ఎంతో అవసరం. ఆర్థిక, సాంకేతిక, రక్షణ మరియు ప్రవాస భారతీయుల బలం వంటి అంశాల ఆధారంగా ఈ సంబంధాలు మరింత వృద్ధి చెంది, రాబోయే రోజుల్లో ఇరు దేశాల పరస్పర వృద్ధికి మరియు ప్రాంతీయ స్థిరత్వానికి దోహదపడతాయనడంలో సందేహం లేదు

## విద్యావ్యవస్థలో సమతుల్యత - బాధ్యతగల పౌర సమాజ నిర్మాణం




అశోక్ గుంటుక
9908144099

■ విద్యావ్యవస్థలో కనిపిస్తున్న రెండు ధోరణులు ■ కేవలం పాఠ్యపుస్తకాలలో పూర్తిగా మునిగిపోవడం అసమంజసం ■ సామాజిక చర్చల్లో విద్యార్థులు, పాల్గొనే లా చేయాల్సిన అవసరం ■ ఆటస్థలాల్లో, వివిధ క్రీడలు ఆడుతూ కనిపించే విద్యార్థులలో ఉత్సాహం ■ అద్భుత ఆరోగ్యం , నూతన ఆలోచనలతో పౌర సమాజం బలోపేతం ■ జాతీయ విద్యా విధానం (2020) అమలులో గణనీయమైన పురోగతి

భారతదేశ విద్యావ్యవస్థ ఇపుడు రెండు రకాలుగా మనకు కనిపిస్తుంది. ఒక వైపు, విద్యార్థులను జీవిత సవాళ్లను ఎదుర్కొనే ధైర్యవంతులుగా, సమాజానికి అవసరమైన బాధ్యతాయుత పౌరులుగా, తీర్చిదిద్దే సమగ్ర విద్యా విధానాలు (హోలిస్టిక్ ఎడ్యుకేషన్ అప్రోచేస్ ) అమలవుతున్నాయి. మరో వైపు, కేవలం సాంకేతిక పరిజ్ఞానంపైనే దృష్టి పెట్టి, విద్యార్థులను యంత్రాల్లా మార్చుతున్నట్లు అనిపించే, ఇంజినీరింగ్, ఐటీ-కేంద్రిత విద్యావిధానం కూడా బలపడుతోంది. ఎక్కడైనా, కళాశాలల యొక్క విశాలమైన ఆటస్థలాల్లో, వివిధ క్రీడలు ఆడుతూ కనిపించే విద్యార్థులు లేదా ఆర్ట్స్ మరియు కామర్స్ విభాగాల్లో జరిగే సామాజిక చర్చల్లో నిమగ్నమయ్యే యువతను చూస్తే, మన విద్యావ్యవస్థ ద్వారా, దేశానికి అవసరమైన సజీవమైన పౌరసమాజం నిర్మితం అవుతున్నది అనే నమ్మకమైతే కలుగుతుంది. కానీ, మరోవైపు, కంప్యూటర్ స్క్రీన్లకు, మొబైల్ స్క్రీన్లకు బానిసలవుతున్న యువతను గమనించి నప్పుడు, మనం ఏదో అత్యంత ముఖ్యమైన దాన్ని కోల్పోతున్నామనే ఆందోళన కూడా కలుగుతుంది. అయితే, 2025 సెప్టెంబర్ నాటికి జాతీయ విద్యా విధానం (2020) అమలులో గణనీయమైన పురోగతి కనిపించినా, కొన్ని సమస్యలు సవాళ్లు మాత్రం ఇంకా కొనసాగుతున్నా యి.

**సమగ్ర విద్య యొక్క ప్రాధాన్యం ::** సమగ్ర విద్య అంటే కేవలం పాఠ్యపుస్త కాలలో పూర్తిగా మునిగిపోవడం ఒకటే కాదు. అది విద్యార్థి శరీరం, మనసు, సమాజంతో సమతుల్యతను కలిగించడం . అయితే, కళాశాలల యొక్క విశా లమైన ఆటస్థలాల్లో ఆటలు ఆడుకునే పిల్లలు, ఆర్ట్స్ మరియు కామర్స్ విభా గాల్లో సామాజిక చర్చల్లో పాల్గొనే విద్యార్థులు, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే ధైర్యం, సమాజానికి ఎంతోకొంత సహకారం (కంట్రిబ్యూట్) చేయాలనే ఆసక్తి కలిగిన వారిగా తయారవుతున్నారు అనే భావననైతే కలుగుతుంది. 2025 మే లో వెలువడిన ఒక అధ్యయనం ప్రకారం, జాతీయ విద్యా విధానం 2020లో ప్రతిపాదించిన సమగ్ర మరియు బహుశాఖల (మల్టీ డిసిప్లినరీ) విద్యా విధానం, విద్యార్థుల్లో నిజజీవిత నైపుణ్యాలు (రియల్-వరల్డ్ స్కిల్స్) , భావోద్వేగ బుద్ధి (ఎమోషనల్ ఇంటెలిజెన్స్), సృజనాత్మకత ( క్రియేటివిటీ), ధైర్యసహనం (రెసిలియెన్స్) మరియు లక్ష్యస్పృహ(పర్పస్ గుర్తింపు) పెంచుతున్నాయి. ఇటువంటి విద్యావ్యవస్థలు, విద్యార్థుల్లో మెంటల్ రెసిలియెన్స్ (మానసిక ధైర్యసహనం) ను 30-40% పెంచుతాయి. సామాజిక బాధ్యతల గురించి ఆలోచించే సామర్థ్యాన్ని కూడా పెంచుతాయి. 2025 ఆగస్టులో ప్రచురితమైన ఒక స్టడీలో, సమగ్ర విద్య అవలంబించిన విద్యార్థులు రోట్ లెర్నింగ్ (వల్లె వేయడం బట్టీ పట్టడం) చేసినవారి కంటే 25 శాతం ఎక్కువ విమర్శాత్మక ఆలోచన నైపుణ్యాలు (క్రిటికల్ థింకింగ్ స్కిల్స్) ను ప్రదర్శించారు. ఇది మాత్రమే కాకుండా, ఈ విద్యార్థుల్లో దేశం మరియు సమాజం పట్ల స్పష్టమైన అవగాహన మరియు కన్సర్న్ (ఆందోళన/చింతన) కనిపిస్తోంది. 2025 మార్చిలో జరిగిన జాతీయ సర్వే ప్రకారం, 75 శాతం యువత ప్రజాస్వామ్య విలువలను సమర్థిస్తున్నారు. అలాగే డిజిటల్ మీడియా ద్వారా పౌర భాగస్వామ్యం 40 శాతం పెరిగింది. ఇందులో సోషల్ మీడియా క్రియాశీలత, కమ్యూనిటీ సర్వీస్ ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. అంతేకాక, 46% యువత ఎన్జీఓలు, అడ్వకసీ గ్రూపులు, సిటిజన్ ఫోరమ్స్ వంటి వేదికలలో చురుకుగా పాల్గొం టున్నారు. యువ ఎంటర్ప్రెన్యూర్స్ (నూతన తరహా వ్యవసాయదారులు, స్టార్ట్-అప్ యువకులు) స్థానిక సమస్యలు, పర్యావరణం, ఆరోగ్యం వంటి వాటిని, నూతన ఆలోచనలతో పరిష్కరిస్తూ పౌర సమాజాన్ని బలోపేతం చేస్తున్నారు. ఈ దృక్పథమే జాతీయ విద్యా విధానం 2020 లోనూ ప్రతిబింబిస్తుంది. 2025 నాటికి 5o3o3o4 కరిక్యులమ్ పూర్తిగా అమలు చేయబడింది. ఇందులో వొకేషనల్ స్కిల్స్ (వృత్తిపర నైపుణ్యాలు) మరియు ఎక్స్ట్రా-కరిక్యులర్ కార్యకలాపాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వబడింది. అలాగే, 2025 జూలైలో, జాతీయ విద్యా విధానం రెండో దశలో, రూ. 4,000 కోట్ల పెట్టుబడి మరియు గ్లోబల్ టై-అప్లు (అంతర్జాతీయ భాగస్వామ్యాలు) ద్వారా ఇన్క్లూసివ్, టెక్-ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ (సమగ్ర, సాంకేతిక సమన్విత విద్య) దిశగా గణనీయమైన పురోగతి సాధించబడింది.

**సాంకేతిక విద్య - అవకాశాలు మరియు సమస్యలు ::** భారతదేశంలో ఇంజనీరింగ్, ఐటీ (సమాచార సాంకేతికత) విద్య అనునది ఉద్యోగాలు మరియు ఆదాయ అవకాశాల కారణంగా ఒక ట్రెండ్గా మారింది. కానీ, ఇదే విద్యా విధానం బాల్యాన్ని బంధించి, జీవితాన్ని "కంప్యూటర్ గుంజకు" కట్టేసి తిప్పుతుందనే విమర్శలు కూడా పెరుగుతున్నాయి. 2025 ఆగస్టులో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, ఇంజనీరింగ్ విద్యార్థుల్లో, అధికంగా స్క్రీన్ వినియోగం మరియు ఎప్పటికప్పుడు అనేక పనులు చేయడం (కాన్స్టెంట్ మల్టీటాస్కింగ్ ) వల్ల, నిరంతర ఏకాగ్రత (సస్టైన్డ్ అటెన్షన్) దెబ్బతింటుంది, ప్రాసెసింగ్ వేగం మందగిస్తుంది. అలాగే ఒక పని నుండి మరో పనికి మారడం ( టాస్క్-స్విచింగ్ ) మరింత కష్టతరం అవుతుంది. రోజుకు సగటు 3.8 గంటల స్క్రీన్ టైమ్ కారణంగా ఆందోళన, డిప్రెషన్ 20%-%30 శాతం పెరుగుతున్నాయి. మే 2025లో జరిగిన మరో అధ్యయనం ప్రకారం, అధిక స్క్రీన్ టైమ్ విద్యార్థుల అకాడమిక్ పెర్ఫార్మెన్స్ క్రిటికల్ థింకింగ్ సామర్థ్యంలను బలహీనపరుస్తోంది. అలాగే, బయట ఆటలు ఆడుకోవడం తగ్గడం వలన మానసిక ఆరోగ్యం దెబ్బతింటోందని తేలింది. జూలై 2025లో పిల్లలపై జరిగిన ఒక పరిశోధనలో, అధిక స్క్రీన్ ఎక్స్పోజర్ వారి లాంగ్వేజ్ డెవలప్మెంట్ (భాషా అభివృద్ధి), కాగ్నిటివ్ ఫంక్షన్ (జ్ఞాన సంబంధిత పనితీరు), సోషల్ స్కిల్స్ (సామాజిక నైపుణ్యాలు) ను దెబ్బతీస్తుందని హెచ్చరించారు. మే 2025లో ప్రచురితమైన మరో నివేదిక ప్రకారం, గాడ్జెట్లపై అధిక ఆధారపడటం వల్ల డిప్రెషన్, ఆంక్జైటీ, అగ్రెషన్ (దౌర్జన్యం) మాత్రమే కాకుండా సూసైడల్ ఇంటెన్షన్స్ (ఆత్మహత్య ఆలోచనలు) కూడా పెరుగుతున్నాయి. అంతేకాక, ఈ సాంకేతిక కేంద్రిత విద్యా విధానం ఒక స్కిల్ గ్యాప్ (నైపుణ్య లోటు) ను సృష్టిస్తోంది. 2025లో ఏఐ ఆటోమేషన్ (కృత్రిమ మేధస్సు ఆధారిత ఆటోమేషన్) కారణంగా ప్రపంచవ్యాప్తంగా సుమారు 300 మిలియన్ ఉద్యోగాలు ప్రభావితమవుతాయి. కానీ మన విద్యా వ్యవస్థ ఈ మార్పులకు తగిన విధంగా సిద్ధంగా లేదు .అయినా, ఒక తరం సృజనాత్మకత, సామాజిక బాధ్యతలను మరచి పోతూ, మెషిన్లా ఆలోచించడం తప్ప మానవీయ విలువలను పూర్తిగా కోల్పోతున్న విద్యార్థులుగా తయారవుతోంది.

**తాజా పోకడలు, సవాళ్లు - జాతీయ విద్యా విధానం ::** 2025 సెప్టెంబర్ 15 నాటికి, జాతీయ విద్యా విధానం 2020 అమలులో గణనీయమైన పురోగతి నమోదైంది. లెర్నర్-సెంట్రిక్ ఎడ్యుకేషన్ (విద్యార్థి-కేంద్రిత విద్య), డిజిటల్ లెర్నింగ్ (డిజిటల్ అభ్యాసం), ఇండస్ట్రీ- ఇన్స్టిట్యూట్ కోలాబరేషన్ (పరిశ్రమల-విద్యాసంస్థల భాగస్వామ్యం) వంటి ప్రధాన అంశాలపై నిరంతర మానిటరింగ్ జరుగుతోంది. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ప్రాథమిక అక్షరాస్యత మరియు అంకెల జ్ఞానం) లక్ష్యం 2025 నాటికి 100% సాధ్యమవుతోంది. సుమారు 80% టీచర్లు ఆధునిక బోధనా పద్ధతుల్లో ట్రైనింగ్ పొందుతున్నారు. ఎడ్టెక్ పుష్ (విద్యా సాంకేతిక ఉత్సాహం) వలన విద్యలో కొత్త ఉత్సాహం ఏర్పడింది. అయితే, ఇంకా డిజిటల్ యాక్సెస్, వొకేషనల్ స్కిల్స్, ఈక్విటీ గోల్స్ (సమానత్వ లక్ష్యాలు) విషయంలో కొంత లోటు కనిపిస్తోంది. యువతలో సివిక్ పౌర భాగస్వామ్యం పట్ల సానుకూలంగా పెరుగుతోంది. 2025 జనవరి నెలలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా, సస్టైయినబుల్ డెవలప్మెంట్ గోల్స్ (స్థిరమైన అభివృద్ధిలక్ష్యాలు) కి అనుగుణంగా పది సంవత్సరాల విజన్ ప్రకటించబడింది. సోషల్ మీడియా ద్వారా యువత ఎన్నికలు, పాలసీ డిస్కషన్స లో చురుకుగా పాల్గొంటున్నారు. అదేవిధంగా, మానసిక ఆరోగ్య కార్యక్రమాలు వలన ఆంక్జైటీ తగ్గుతున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. యూత్ ఫర్ గవర్నెన్స్2025 వంటి కార్యక్రమాలు యువతను పాలన ప్రక్రియ లో కి తీసుకువస్తున్నాయి. అయితే, యువతకి సాంప్రదాయ రాజకీయాలు పై విశ్వాసం తగ్గడం, వివిధ కారణాల వల్ల వోటింగ్ బారియర్స్ (ఓటింగ్ అడ్డంకులు) ఏర్పడటం కూడా జరుగుతుంది.

**సమతుల్యత ద్వారా పౌర సమాజం నిర్మాణం ::** మన విద్యా వ్యవస్థ సమగ్ర అభివృద్ధి మరియు సాంకేతిక నైపుణ్యాల మధ్య సరైన సమతుల్యతను సాధించాలి. జాతీయ విద్యా విధానం, యువత భాగస్వామ్య కార్యక్రమాలుతో , ఈ తరాన్ని మెషిన్లుగా కాకుండా బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దగలదు. మేధావులు, విధాన నిర్ణేతలు ఈ మార్పును వేగవంతం చేస్తే, భారతదేశం 2047 నాటికి గ్లోబల్ లీడర్ గా ఎదగగలదు. ఎందుకంటే, బలమైన పౌర సమాజమే దేశ భవిష్యత్తును నిర్మిస్తుంది.

## స్పీడుగా దూసుకుపోతున్న పాడెలు

అదుపులేని ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ప్రయాణీకుల ప్రాణాల్ని గాలిలో దీపాలుగా చేస్తున్నాయి. కర్నూలు దగ్గరలో జరిగిన అగ్ని ప్రమాదంలో బస్సులోనే ఆహుతి అయిన 19 మానవ ప్రాణాలు ఈ దుస్థితి కి ఉదాహరణ. ఆ ప్రమాద కారణాలు ప్రత్యక్షంగా ఏవైనప్పటికీ, అలాంటి ప్రమాదం ఏర్పడడానికి పరోక్షంగా దోహద పడిన పరిస్థితుల్ని చక్కదిద్దడానికి పూనుకోకపోతే మళ్లీ మళ్లీ అలాంటి దురదృష్టకర సంఘటనలకు పెచ్చరిల్లుతాయి. ఈ దుర్ఘటన జరిగాక ఆంధ్ర ప్రదేశ్ లో సంబంధిత అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. రెండు రోజుల్లో 360 కి పైగా అతిక్రమణలు గుర్తించారు. నలభై బస్సుల్ని సీజ్ చేశారు. కళ్లెదుట ప్రతి రోజూ లక్షలాది మంది ప్రయాణించే బస్సులు ఒక్క రోజు తనిఖీలోనే పదుల సంఖ్యలో ప్రయాణింప వీలుగాని కండిషన్ లో ఉన్నాయంటే వ్యవస్థ ఏ స్థితిలో ఉందో అర్థమౌతుంది. మితిమీరి లాభాలు పొందడానికి ప్రైవేట్ ట్రావెల్ సంస్థలు గడ్డి కరిచినా,వాటిని నియంత్రించే వ్యవస్థ కి ఏమైంది?ఆల్ ఇండియా పర్మిట్ లు ఈశాన్య రాష్ట్రాల్లో తీసుకోవడం, బళ్ళు ఇక్కడ తిప్పడంలోనే అవినీతి జాడలున్నాయి. సిటింగ్ కి అనుమతి తీసుకుని, స్లీపర్ గా మార్చి ప్రయాణీకుల రక్షణ ని రోడ్డున పడేస్తే,అధికారులు గమనించలేక పోతున్నారా?అగ్నిమాపక నిబంధనల్ని ఖచ్చితంగా అమలు చేయాల్సిన చోట చూసీచూడనట్లు వదిలేయడం ఎంత దారుణం?ఈ రెండు రోజుల్లో నమోదైన అతిక్రమణల కేసులు చూస్తే అర్థమయ్యేది ఏమిటంటే నిబంధనలు పాటించే వారి కన్నా అతిక్రమించే వాళ్లే ఎక్కువగా ఉన్నారు. నియంత్రించాల్సిన వ్యవస్థలు అలసత్వం తోనో,అవినీతి తోనో కళ్లు మూసుకొంటున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే జరిగే తనిఖీల హడావిడి రెండ్రోజుల తర్వాత పూర్తిగా అటకెక్కుతుంది. తర్వాత షరా మామూలే. పాడె మారువేషంలో స్పీడుగా తిరుగుతుంది రోడ్ల మీద. ఈ స్థితి మారాలి. రోడ్డు నిబంధనల్ని నిక్కచ్చిగా పాటించేలా చూడాలి. స్పీడు అతిక్రమించితే బైక్ నైనా సీజ్ చెయ్యాలి. భారీగా పెనాల్టీ వెయ్యాలి. ప్రజా రవాణా వాహనాల్ని ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ కండిషన్ లో నియంత్రణలో ఉంచాలి. రోడ్డు ప్రమాదాల్లో విలువైన ప్రాణాల్ని కోల్పోతున్నాం. సరైన చర్యల ద్వారా వాటిని బాగా తగ్గించగలం. ప్రభుత్వం బాధ్యత పడాలి.

డా. డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.
9440836931.

## మంచు చిరుతల్ని రేపటి తరానికి అందించలేమా !

మంచు పర్వతాలకు అందాలను అద్దే జంతువులుగా "మంచు చిరుత పులులు" లేదా "స్నో లిపర్డ్స్"లు మన మనసులను దోచుకుంటూనే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా మంచు చిరుత పులుల సంఖ్య గణనీయంగా తగ్గుతూ, జీవ వైవిధ్యానికి విఘాతంగా నిలుస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వీటి సంఖ్య 3,920 నుంచి 6,590 వరకు మాత్రమే ఉండడాన్ని గమనించారు. వీటి వీటి వాస్తవ సంఖ్యను నిర్ధారించడం కష్టమే అయినప్పటికీ అంచనాలు వేయడం కొనసాగుతున్నది. ప్రపంచ దేశాల్లో మంచు చిరుతల సంఖ్య అత్యధికంగా చైనా (2,000 - 2,500)లో ఉండగా, మంగోలియా రెండవ స్థానంలో నిలిస్తున్నది. ఈ రెండుదేశాలతో పాటు ఇండియా, అఫ్ఘానిస్థాన్,పాకిస్థాన్, భూటాన్ లాంటి మరో 12 దేశాల్లో జంతువులు మనుగడసాగిస్తున్నాయి 'అంతర్జాతీయ ప్రకృతి పరిరక్షణ సంఘం ' అధ్య యనాల ప్రకారం మంచు చిరుత పులుల మనుగడ ప్రశ్నార్థకంగా మారినుందని హెచ్చరిస్తున్నది. అంతరించే జీవ జాతుల జాబితాలో చేరడానికి దగ్గరగా ఉందని, ఈ జంతువులను పరిరక్షించుకోని యెడల రానున్న తరాలకు ఇవి కనిపించకుండా పోతాయని, కేవలం ఫోటోల్లో లేదా వీడియోల్లో మాత్రమే చూడాల్సి వస్తుందని విన్నవి స్తున్నారు. ఈ గంభీరమైన విషయాన్ని గుర్తించిన ఐరాస జనరల్ అసెంబ్లీ, వీటిని పరిక్షించుకోవడానికి కృషి చేయాల్సిన అవసరం ఏర్పడిందని "అంతర్జాతీయ మంచు చిరుత పులుల దినోత్స వంపాటించారని ప్రపంచ దేశాలను కోరుతున్నది. కాల క్రమంలో మంచు చిరుతల సంఖ్య తగ్గడానికి ప్రధాన కారణాలుగా ప్రతికూల వాతావరణ మార్పులు, ఎముకలు/వెంట్రుకల కోసం అక్రమ వేటలు, సహజ ఆహారం అందక పోవడం, మానవతప్పిదాలతో వీటి సంఖ్య తగ్గడం, వీటి ఆవాసాలు క్రమం గా కుచించుకుపోవడం లాంటివి ఉన్నాయి. అత్యధిక ఎత్తులపై మంచు పర్వతాల్లో నివసించగల మంచు చిరుతలు గర్జించలేవు. ఇవి ఒక రాత్రి పూట 25 మైళ్ల వరకు పరుగు తీయగలవు. ఆహారంగా బ్లూ షీప్స్, ఐబెక్స్, హిమాలయన్ తెహర్, మర్మోట్, పీకా, హేర్స్, స్మాల్ రొడెంట్స్ లాంటివి ఉపయోగపడుతున్నాయి. దాదాపు 18 ఏండ్లు జీవించగలడా మంచు చిరుత పులులు అరుదైన, అందమైన, అమాయక జీవులుగా మానవ ఆవాసాలకు దూరంగా మంచు పర్వతాల్లో సంచరిస్తున్నాయి. అయినప్పటికీ మానవ వాంఛనీయ లేదా అవాంఛనీయ తప్పిదాలతో వీటి సంఖ్య తగ్గడం రాబోయే జీవ వైవిధ్య ప్రమాదాన్ని సూచిస్తున్నది. వీటి మనుగడకు అవసరమైన నీరు, ఆహారం, ఆరో గ్యకర జీవనాలను కల్పిస్తూ వీటి శ్రేయస్సుకు పాటుపడదాం. రేపటి తరాలకు వీటిని అరుదైన ఆస్తులుగా బహుకరిద్దాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037

## ప్రమాద ఘడియలు భారతావనికా?

■ సవాళ్లు కేవలం సరిహద్దు భద్రతకే పరిమితం కాకూడదు ■ దేశ అంతర్గత ఆర్థిక విధానాలు, సాంకేతిక స్వీకరణ ■ ఆర్థికంగా తీసుకునే ప్రతి నిర్ణయం దేశ భవిష్యత్తును ప్రభావితం
■ ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధ వాతావరణం భారత్ కి పెను సవాలు
■ సరిహద్దు ఉగ్రవాదం, కశ్మీర్ ప్రాంతంలో అస్థిరతకు కారణమవుతోంది

తేజస్వి
హైదరాబాద్

(నిన్నటి సంచిక తరువాయి)

**ఓ వైపు రష్యా %"%..ఇంకో వైపు అమెరికా:**

పశ్చిమ దేశాలు ముఖ్యంగా అమెరికా నుంచి బహుముఖ ఒత్తిళ్లు ఎదురవుతున్న ప్రస్తుత తరుణంలో, భారతదేశానికి రష్యాతో ఉన్న చారిత్రక, వ్యూహాత్మక సంబంధాలు ఎంతో కీలకంగా నిలుస్తున్నాయి. రష్యా, పూర్వపు సోవియట్ యూనియన్ కాలం నుంచీ, భారతదేశానికి నమ్మకమైన స్నేహితుడిగా ఉంది. అనేక దశాబ్దాలుగా ఈ రెండు దేశాల మధ్య బంధం బలంగా, స్థిరంగా కొనసాగింది. రక్షణ రంగంలో రష్యా అందించిన నిరంతర మద్దతు కారణంగానే భారతదేశం ఆ దేశాన్ని విశ్వసిస్తుంది. 1971 నాటి భారత్-పాకిస్తాన్ యుద్ధం సమయంలో, అమెరికా పాకిస్తాన్కు మద్దతుగా నౌకాదళాన్ని పంపినప్పుడు, అప్పటి సోవియట్ యూనియన్ భారతదేశానికి బహిరంగంగా అండగా నిలబడింది. క్లిష్ట సమయాలలో రష్యా ఎప్పుడూ భారతదేశానికి మద్దతుగా నిలబడింది, ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వేదికగా కాశ్మీర్ అంశంలో భారతదేశ వైఖరిని బలపరిచింది.

భారత రక్షణ దళాలకు అవసరమైన ఆయుధాలు, యుద్ధ విమానాలు, జలాంతర్గాములు మరియు ఇతర కీలకమైన సైనిక పరికరాలలో దాదాపు 60 శాతం పైగా సరఫరా రష్యా నుంచే జరుగుతుంది. రష్యా ఆయుధాలను సరఫరా చేయడమే కాకుండా, వాటి సాంకేతికతను భారతదేశానికి బదిలీ చేయడానికి సిద్ధంగా ఉంటుంది. దీనివల్ల భారతదేశం దేశీయంగా ఆయుధాలను తయారు చేసుకునే సామర్థ్యాన్ని పెంచుకోగలిగింది. ఈ సహకారం ఎలాంటి షరతులు లేకుండా, స్థిరంగా కొనసాగింది.

మరోవైపు, అమెరికా విధానాలు తరచుగా అస్థిరంగా మరియు పొందగలిగే అవకాశాలపై ఆధారపడి ఉంటాయి. అమెరికా తన విదేశాంగ విధానాలను, రక్షణ ఒప్పందాలను తరచుగా మార్చుకుంటూ ఉంటుంది. గతంలో అమెరికా పాకిస్తాన్కు సైనిక మద్దతు ఇచ్చింది, మళ్లీ ఇప్పుడు భారతదేశానికి దగ్గరవుతోంది. ఈ విధానం ఎప్పుడూ తమ వ్యూహాత్మక అవసరాలకు అనుగుణంగా మారుతూ ఉంటుంది. ఉదాహరణకు, అమెరికా ఆయుధాలను సరఫరా చేసినప్పటికీ, వాటి కీలకమైన సాంకేతికతను బదిలీ చేయడానికి తరచూ నిరాకరిస్తుంది. ఇది భారతదేశానికి దీర్ఘకాలిక రక్షణ ప్రణాళికలలో అనిశ్చితిని సృష్టిస్తుంది. అందుకే, రష్యా నుంచి వచ్చే విశ్వసనీయత మరియు స్థిరత్వాన్ని భారతదేశం అమెరికా నుంచి ఆశించలేదు.

ప్రస్తుతం ఉక్రెయిన్ యుద్ధం కారణంగా రష్యాపై అంతర్జాతీయ ఆంక్షలు ఉన్నప్పటికీ, భారతదేశం రష్యాతో చమురు, రక్షణ మరియు ఇతర రంగాలలో సంబంధాలను కొనసాగించడానికి ఇదే ప్రధాన కారణం. తమ చారిత్రక మిత్రు డిని ఈ కష్టకాలంలో విస్మరించకూడదనే విధానాన్ని భారత్ అనుసరిస్తోంది. ఇది బహుళ-ధ్రువ ప్రపంచంలో భారతదేశం యొక్క వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి నిరూపిస్తుంది. అమెరికా నుంచి ఒత్తిళ్లు పెరుగుతున్నా, భారతదేశం తన విదేశాంగ విధానంలో సంతులనాన్ని పాటించడానికి, తన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడానికి రష్యాతో ఉన్న స్నేహ బంధాన్ని ఎప్పటికీ కొనసాగించాలని నిర్ణయించుకుంది.

ఒకేసారి చైనా, పాకిస్తాన్ మరియు బంగ్లాదేశ్లతో యుద్ధం వస్తే, భారతదేశానికి ఇది తీవ్రమైన సవాలు అవుతుంది. భారత సాయుధ దళాలు శక్తివంతమైనవైనప్ప టికీ, మూడు వేర్వేరు సరిహద్దులలో %-% ముఖ్యంగా హిమాలయాలలో చైనాకు వ్యతిరేకంగా, పశ్చిమాన పాకిస్తాన్కు వ్యతిరేకంగా, మరియు తూర్పున బంగ్లాదేశ్తో %-% ఏకకాలంలో సైన్యాన్ని మోహరించడం మరియు వనరులను కేటాయించడం భారీ కష్టాలతోకూడుకున్నది. ఈ పరిస్థితిలో, యుద్ధానికి అవసరమై న వనరులు, లాజిస్టిక్స్, ఆర్థిక భారం, మరియు అంతర్జాతీయ మద్దతు అత్యంత కీలకం అవుతాయి. భారత్ తన అపారమైన సైనిక బలం మరియు సాంకేతికతతో ఈ సంయుక్త ముప్పును ఎదుర్కొనే ప్రయత్నం చేసినా, ఇది భారీ నష్టాన్ని మరియు దీర్ఘకాలిక భద్రతా అనిశ్చితిని కలిగించే యుద్ధంగా మారుతుంది. అంటే ఇది భారత్ కి కొంత క్లిష్టమైన సమయమే.

> *ప్రపంచ వేదికపై శక్తివంతమైన దేశంగా ఎదుగుతున్న భారతదేశం ప్రస్తుతం అనేక క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ సవాళ్లు కేవలం సరిహద్దు భద్రతకే పరిమితం కాకుండా, దేశ అంతర్గత ఆర్థిక విధానాలు, సాంకేతిక స్వీకరణ మరియు అంతర్జాతీయ వాణిజ్య సంబంధాల వరకు విస్తరించి ఉన్నాయి. వ్యూహాత్మకంగా మరియు ఆర్థికంగా తీసుకునే ప్రతి నిర్ణయం దేశ భవిష్యత్తును ప్రభావితం చేయనుంది. భద్రత, ఆర్థిక స్థిరత్వం, సాంకేతిక పురోగతి వంటి ముఖ్యమైన అంశాలలో భారత్ తన నిబద్ధతను నిరూపించుకోవాల్సిన సమయం ఇది.*

ప్రస్తుతం భారతదేశం అంతర్జాతీయంగా, అంతర్గతంగా ఎదుర్కొంటున్న సున్నితమైన సవాళ్లను సమర్థంగా ఎదుర్కోవడానికి సమతుల్య విధానం అత్యంత కీలకం. అమెరికా నుంచి వస్తున్న ఒత్తిడి, రష్యా-చైనా సరిహద్దు అంశాలు వంటి క్లిష్ట పరిస్థితుల్లో, భారతదేశం తన వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని ఏ మాత్రం కోల్పోకుండా, తన జాతీయ ప్రయోజనాలకే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఏ ఒక్క దేశానికో లేదా కూటమికో పూర్తిగా లొంగకుండా, ప్రతి సమస్యను ప్రత్యేకంగా పరిగణించి, భారతదేశ ఆర్థిక, భద్రతా లక్ష్యాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలి. చమురు కొనుగోలు, ఆయుధ ఒప్పందాలు వంటి అంశాలలో,




దేశీయ అవసరాలు, ధరల స్థిరత్వం ఆధారంగా మాత్రమే వ్యవహ రించాలి. రష్యా నుంచి రాయితీతో చమురు కొనుగోలు, ఇతర దేశాల నుంచి ఆయుధాల కొనుగోలు వంటి నిర్ణయాలు భారతదేశ సార్వభౌమాధికారం కింద తీసుకున్నట్లు స్పష్టం చేయాలి.

ఈ ఒత్తిళ్ల మధ్య కూడా దేశం తన ఆర్థిక స్థిరత్వం మరియు ఉపాధి కల్పనపై దృష్టి సారించాలి. అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతలు పెరిగినా, ఇతర దేశాలైన ఆస్ట్రేలియా, యూరప్, ఆగ్నేయాసియా దేశాలు మరియు గల్ఫ్ దేశాలతో కొత్త స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను చురుకుగా కుదుర్చుకోవాలి. దీనివల్ల ఒక దేశంపై ఆధారపడటం తగ్గుతుంది. అంతేకాకుండా, 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసి, దేశీయ తయారీ రంగాన్ని ప్రోత్సహించాలి. దేశంలో తయారయ్యే వస్తువుల నాణ్యతను పెంచి, ప్రపంచ మార్కెట్లో పోటీపడేలా చేయాలి. ఇది దేశీయంగా కొత్త పరిశ్రమలను స్థాపించడానికి, ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి దారితీస్తుంది. భారతీయ యువత ఈ అనిశ్చిత పరిస్థితుల వల్ల ప్రభావితం కాకుండా చూసుకోవడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత. అమెరికా నుంచి ఆంక్షలు వచ్చినా, అంతర్జాతీయ మార్కెట్లు మందగించినా, యువతలో నిరాశ కలగకుండా చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం, ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తృతం చేయాలి. బ్లాక్చెయిన్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సు , క్లౌడ్ కంప్యూటింగ్ వంటి భవిష్యత్ సాంకేతికతలలో శిక్షణ ఇవ్వాలి. ముఖ్యంగా, క్రిప్టోకరెన్సీపై అనిశ్చితి ఉన్నా, బ్లాక్చెయిన్ పరిశోధన మరియు అభివృద్ధి కి ప్రోత్సాహం ఇవ్వాలి. దేశీయంగా ఈ టెక్నాలజీలను అభివృద్ధి చేయడం ద్వారా, విదేశాలకు తరలిపోతున్న టాలెంట్ను ఆపి, వారికి ఇక్కడే అత్యున్నత స్థాయి ఉపాధిని కల్పించాలి. వ్యవసాయంపై అమెరికా ఒత్తిడి వస్తే, దేశీయ వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహించి, రైతులకు, యువతకు కొత్త ఆహార ప్రాసెసింగ్ రంగాలలో ఉపాధి కల్పించాలి.

జమ్మూ-కాశ్మీర్ వంటి అంతర్గత రాజకీయ అంశాలలో ఏ దేశ జోక్యాన్ని అనుమతించకుండా, దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవాలి. అంతర్జాతీయ సమాజానికి ఈ అంశం భారతదేశ అంతర్గత వ్యవహారమని, ఇందులో మధ్యవర్తిత్వానికి తావు లేదని స్పష్టం చేయాలి. ఇటువంటి సున్నితమైన సమస్యలలో రాజీ పడితే, అది భవిష్యత్తులో దేశ సమగ్రతకు మరిన్ని ముప్పులను తెచ్చిపెడుతుంది. అందుకే, ఈ క్లిష్ట సమయంలో, భారతదేశం నిశ్చలంగా, సమయస్ఫూర్తితో కూడిన దౌత్యాన్ని మరియు జాతీయ ప్రయోజనాలే సర్వోన్నతం అనే విధానాన్ని అనుసరించాలి.

# నికాన్ జెడ్ ఎఫ్ ఫర్మ్‌వేర్ 3.00 విడుదల



నికాన్ ఇండియా జెడ్ ఎఫ్ ఫుల్-ఫ్రేమ్ మిర్రర్‌లెస్ కెమెరా కోసం ఫర్మ్‌వేర్ వెర్షన్ 3.00 ను విడుదల చేసింది. ఈ అప్‌డేట్ ద్వారా ఫిల్మ్ గ్రెయిన్ ఫీచర్, మాన్యువల్ ఫోకసింగ్ కోసం కొత్త ఆప్షన్లు మరియు ఫ్రేమింగ్, ఆపరేటబిలిటీ మెరుగుదలలు అందించబడ్డాయి. ఫిల్మ్ గ్రెయిన్ ఫీచర్ ఫోటోలు, వీడియోల్లో గ్రైన్ ని జోడించి, సహజమైన ఫిల్మ్ లాంటి అనుభవాన్ని ఇస్తుంది. ఫిల్మ్ గ్రెయిన్ ఫీచర్ ద్వారా యూజర్లు గ్రైన్ పరిమాణం (3 ఎంపికలు) మరియు తీవ్రత (6 ఎంపికలు) సర్దుబాటు చేసుకుని సృజనాత్మక ఫోటోలు, వీడియోలు తీసుకోవచ్చు. ప్రతి షాట్ లో గ్రైన్ అనేది భిన్నంగా కనిపించడం వల్ల ప్రత్యేక ఫిల్మ్ అనుభవాన్ని అందిస్తుంది. నికాన్ ఇమేజింగ్ వంటకాలు మరియు చిత్ర నియంత్రణలు తో కలిపి ఈ ఫీచర్ సులభంగా వినియోగించవచ్చు. మాన్యువల్ ఫోకసింగ్ కోసం కొత్త ఫోకస్ పీకింగ్ ఆప్షన్ జోడించబడింది. ఫోకస్ మరియు కాంపోజిషన్ ను సులభంగా చెక్ చేయడానికి ఇది సహాయపడుతుంది. అదనంగా, గరిష్ఠ అపర్చర్ లెవెల్, 4:3 మరియు 9:16 గ్రిడ్ ఆప్షన్లు కూడా యాడ్ చేయబడ్డాయి, దీని ద్వారా సోషల్ మీడియా కోసం అనుకూలమైన కాంపోజిషన్ పొందవచ్చు. ఇతర ఫంక్షన్లు: హెచ్డీఎంఐ డివైస్ లకు నేరుగా లైవ్ స్ట్రీమింగ్, ఆటోమేటిక్ మానిటర్ డిస్ప్లే స్విచ్, ఎలక్ట్రానిక్ షట్టర్ శబ్దం, పోర్ట్రెయిట్ వీడియో రికార్డింగ్ మరియు ఇమేజింగ్ వంటకాలు డిజిప్లేషన్ సులభతరం చేయడం. ఈ ఫర్మ్‌వేర్ యాప్‌డేట్ ద్వారా సృజనాత్మకత, ఫోకస్ నిశ్చితత్వం మరియు వినియోగ సౌకర్యం మరింత మెరుగుపడుతుంది. ఈ ఫర్మ్‌వేర్ 3.00 అప్డేట్ ద్వారా నికాన్ జెడ్ ఎఫ్ యూజర్లు తమ కెమెరా సామర్థ్యాలను పూర్తి స్థాయిలో వినియోగించగలుగుతారు. ఫిల్మ్ గ్రెయిన్ వంటి సృజనాత్మక ఫీచర్లు, ఫోకసింగ్ సౌకర్యాలు, మరియు సమగ్ర ఆపరేటబిలిటీ మెరుగుదలలు కలిపి, ఫోటోగ్రాఫీ మరియు వీడియో రికార్డింగ్‌లో మరింత వ్యక్తిగత, నాణ్యమైన అనుభవాన్ని అందిస్తాయి. అధునాతన విజువల్ కంట్రోల్ ను ఇస్తాయి.

## అత్యాధునిక సాంకేతికతతో కొత్త హ్యుందాయ్ వెన్యూ ఆవిష్కరణ




కొత్త హ్యుందాయ్ వెన్యూ అత్యాధునిక కనెక్టెడ్ కార్ నావిగేషన్ కాక్‌పిట్ (సిసిఎన్‌సి) వ్యవస్థతో భారత మార్కెట్లో ప్రవేశించింది. ఎన్విడియా ఆధారిత ఈ సాంకేతికతతో వాహనం డిజిటల్ అనుభవాన్ని కొత్త స్థాయికి తీసుకువెళ్తుంది. 31.24 సెం.మీ (12.3") డ్యుయల్ ప్యానోరమిక్ డిస్‌ప్లేలు, బోస్ 8 స్పీకర్ సౌండ్ సిస్టమ్, ఓవర్-ద-ఎయిర్ (ఓటీఏ) అప్‌డేట్‌లకు అనుకూలమైన 20 కంట్రోలర్లు, 70 కనెక్టెడ్ ఫీచర్లు మరియు 400 కంటే ఎక్కువ వాయిస్ కమాండ్లు వాహనానికి అధునాతన సౌలభ్యాన్ని అందిస్తున్నాయి. భద్రత విషయంలో కూడా కొత్త వెన్యూ అగ్రగామిగా నిలుస్తోంది. 65కుపైగా సురక్షా ఫీచర్లతో పాటు 33 ప్రామాణిక ఫీచర్లు అన్ని వేరియంట్లలో అందుబాటులో ఉన్నాయి. హ్యుందాయ్ స్మార్ట్‌సెన్స్ అడాస్ లెవెల్ 2లో 16 అధునాతన డ్రైవర్ సహాయక ఫీచర్లు, సూపర్ స్ట్రాంగ్ బాడీ స్ట్రక్చర్, 6 ఎయిర్‌బ్యాగులు, ఇ.ఎస్.సి., హిల్-స్టార్ట్ అసిస్ట్, ఎలక్ట్రిక్ పార్కింగ్ బ్రేక్ వంటి సదుపాయాలు డ్రైవింగ్‌ను మరింత సురక్షితంగా మార్చుతున్నాయి.

## లగ్జరీ సువాసనలతో కొత్త 'కంఫర్ట్ పర్ఫ్యూమ్ డీలక్స్' ఆవిష్కరణ




లక్మే ఫ్యాషన్ వీక్‌లో హిందుస్తాన్ యూనిలీవర్ సంస్థకు చెందిన కంఫర్ట్ బ్రాండ్ తన కొత్త లగ్జరీ ఫ్యాబ్రిక్ కండీషనర్ శ్రేణి 'కంఫర్ట్ పర్ఫ్యూమ్ డీలక్స్'ను ఆవిష్కరించింది. ఈ ప్రత్యేక సహకారం ఫ్యాషన్, సువాసన, వ్యక్తిత్వాన్ని ఏకీకరించి, కంఫర్ట్‌ను లగ్జరీ పర్ఫ్యూమ్ నిపుణుడిగా ప్రతిష్ఠించింది. విన్నెర్, ఫ్యాషన్ అనే మూడు వేర్వేరు కొటూర్ తరహా సువాసనలతో ప్రతిదిన దుస్తులకు ప్రత్యేకమైన ఆహ్లాదకర అనుభూతిని అందిస్తున్నాయి. నటి పూజా హెగ్డే ఈ కొత్త శ్రేణికి ప్రతినిధిగా మెరిసింది. జెన్నిఫర్ వింగెట్, ప్రియాంకా మోహన్, కల్యాణి ప్రియదర్శన్, అమలాపాల్, నిహారికా ఎన్ఎమ్, సుముఖి సురేష్ వంటి ప్రముఖులు కూడా పాల్గొని ప్రతి సువాసనను ప్రతిబింబించారు. సువాసన, స్టైల్, ఫ్యాషన్ మేళవింపుతో కంఫర్ట్ ఈ కార్యక్రమాన్ని బహుళంగా విజయవంతంగా ముగించింది. ఫ్యాషన్ వీక్ వేదికపై ఈ ఆవిష్కరణతో కంఫర్ట్ తనను గృహోపకరణం నుండి లైఫ్‌స్టైల్ చిహ్నంగా మలుచుకుంది.

## భారతదేశంలో ప్రారంభమైన షెర్లాక్ 3సిజి+
### క్యాన్సర్ రోగుల చికిత్సలో నూతన దశ



బీడీ (బెక్టన్, డికిన్సన్ అండ్ కంపెనీ) ఇండియా తమ ఆధునిక వైద్య పరికరం షెర్లాక్ 3సిజి+ను దేశవ్యాప్తంగా ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతాలో నిర్వహించిన రోడ్‌షో ద్వారా ఆవిష్కరించింది. ఈ పరికరం క్యాన్సర్ రోగులకు మరియు దీర్ఘకాలిక సిరా చికిత్స (4 యూక్సెస్) పొందుతున్న వారికి పిఐసిసి లైన్ చొప్పించడం సమయంలో అత్యంత ఖచ్చితత్వం మరియు వేగాన్ని అందిస్తుంది. పేషెంట్‌ను ఎక్స్-రే కోసం తరలించాల్సిన అవసరం లేకుండా, వైద్యులు పరికరం ద్వారా లైవ్ ట్రాకింగ్ మరియు ఇసిజి ఆధారిత టిప్ కన్ఫర్మేషన్ ను బెడ్‌సైడ్‌లోనే చేయగలరు, తద్వారా చికిత్సలో ఆలస్యం, అసౌకర్యం తగ్గుతుంది. అంతర్జాతీయ క్లినికల్ ఆధారాలు చూపించినట్లుగా, పాత విధానంలో పిఐసిసి టిప్ తప్పుగా ఉండటం శాతం సుమారు 20% ఉండగా, షెర్లాక్ 3సిజి+ ఉపయోగంతో అది 0%కు చేరింది. అలాగే, టిప్ నిర్ధారణకు అవసరమైన సమయం 176 నిమిషాల నుండి కేవలం 33 నిమిషాలకు తగ్గింది. బీడీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అతుల్ గ్రోవర్ మాట్లాడుతూ, ఈ సాంకేతికత భారత వైద్య సమాజానికి ఒక పెద్ద ముందడుగుగా నిలుస్తుందని, రోగుల సౌకర్యం మరియు వైద్యుల సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని తెలిపారు. ఈ పరికరం ద్వారా రేడియాలజీ ఆధారిత నిర్ధారణ నుంచి ఇసిజి ఆధారిత బెడ్‌సైడ్ నిర్ధారణ వైపు భారత వైద్య పద్ధతులు మలుపు తిరుగుతున్నాయి.

## మోచి లాంచ్ చేసిన 'లిట్ కలెక్షన్'-పండుగ మెరుపుకు కొత్త అర్థం

MOCHI
SHOES & ACCESSORIES

భారతదేశంలోని ప్రముఖ ఫుట్‌వేర్ బ్రాండ్ మోచి, మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పరిమిత ఎడిషన్ 'లిట్ కలెక్షన్' ను విడుదల చేసింది. ఈ కలెక్షన్ పండుగ ఉత్సాహాన్ని, ఆధునికంగా, శక్తివంతంగా ప్రతిబింబిస్తూ "పటాకులు కాల్చే బదులు, మీరు మీరే వెలుగుగా మారండి" అనే ఆలోచన చుట్టూ రూపొందించబడింది. మెట్రో బ్రాండ్స్ లిమిటెడ్ అధ్యక్షురాలు అలీషా మాలిక్ మాట్లాడుతూ, ఈ కలెక్షన్ మహిళల మరింత ధైర్యంగా, మెరిసే విధంగా పండుగను ఆస్వాదించేందుకు ప్రేరణనివ్వాలి అనే ఉద్దేశంతో తయారైందని తెలిపారు. ఉత్తరాలు, గులాబీ, మెటాలిక్ టచ్‌లు, మెరుస్తున్న అప్పర్‌లతో రూపొందించిన ఈ ఫుట్‌వేర్ ప్రతి పండుగ దుస్తులకు సరిపోయేలా రూపొందించబడ్డాయి. లెహంగా, చీర లేదా పార్టీ డ్రెస్సుతో కలిపి ధరించడానికి అనువైన ఈ డిజైన్లు ప్రతి అడుగులో మెరుపును జోడిస్తాయి. ఈ లిట్ కలెక్షన్ అన్ని మోచి స్టోర్లలో మరియు ఆన్‌లైన్‌లో అందుబాటు.

## స్థిరతతో పన్ను ప్రయోజనాలు అందించే కొత్త నిధి

MUTUAL FUND

యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ "యాక్సిస్ ఇన్‌కమ్ ప్లస్ ఆర్బిట్రాజ్ పాసివ్ ఫండ్ ఆఫ్ ఫండ్"ను ప్రారంభించింది. ఇది ఓపెన్-ఎండెడ్ పథకం కాగా, ప్యాసివ్ రుణ ఆధారిత మ్యూచువల్ ఫండ్లు (50–65%) మరియు ఆర్బిట్రాజ్ ఫండ్లు (35–50%) లో పెట్టుబడులు పెడుతుంది. ఈ పథకం ద్వారా పెట్టుబడిదారులు మధ్యకాలిక దృష్టితో స్థిరమైన, పన్ను పరంగా సమర్థవంతమైన లాభాలను పొందే అవకాశం ఉంది. ఈ నిధి యొక్క ప్రమాణ సూచిక 65% నిఫ్టీ షార్ట్ డ్యురేషన్ డెట్ ఇండెక్స్ మరియు 35% నిఫ్టీ 50 ఆర్బిట్రాజ్ టిఆర్ఐ కలయికగా ఉంది. ఈ ఫండ్‌లో ఎగ్జిట్ లోడ్ లేకుండా, కనీస పెట్టుబడి (రూ.5000) చెల్లింపు అందుబాటులో ఉంటుంది. దీని ప్రధాన లక్ష్యం పెట్టుబడిదారులకు స్థిరమైన ఆదాయం, తక్కువ ప్రమాదం, మరియు పన్ను ప్రయోజనాలను కలిపిన పరిష్కారం అందించడం. సాంప్రదాయ డిపాజిట్లు లేదా రుణ ఫండ్‌లతో పోల్చితే ఇది తక్కువ పన్ను భారాన్ని కలిగి ఉంటుంది. 24 నెలలకు మించి ఉంచినప్పుడు దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను కేవలం 12.5% మాత్రమే. స్థిరమైన రాబడి, పారదర్శకత మరియు నాణ్యమైన పెట్టుబడుల ద్వారా ఈ పథకం విశ్వసనీయమైన ఎంపికగా నిలవాలని యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ పేర్కొంది.

## భారత్ ఎక్స్‌పోర్ట్‌లో అమెజాన్ విజయపు మైలురాయి

అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ కార్యక్రమం ద్వారా భారతీయ వ్యాపారులు 2015 నుంచి 2025 వరకు 20 బిలియన్ డాలర్ల ఎగుమతి ఎక్స్‌పోర్ట్‌లను దాటారు. ఈ కార్యక్రమంలో 2 లక్షల పైగా ఎక్స్‌పోర్టర్లు చేరడం, 75 కోట్ల 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా అమ్మకాలు పొందడం ముఖ్యంగా ఉంది. దేశంలోని అన్ని ప్రధాన రాష్ట్రాల నుండి వ్యాపారులు ఇందులో చేరి, తమ ఉత్పత్తులను అమెరికా, యూకే, జర్మనీ, కెనడా, యుఏఇ వంటి దేశాలలో విక్రయిస్తున్నారు. హెల్త్ %ఉ% పర్సనల్ కేర్, బ్యూటీ, ఆటల, హోమ్, ఫర్నిచర్ వంటి విభాగాలు అత్యధిక వృద్ధిని చూపాయి. గత 10 సంవత్సరాలలో అమెజాన్ టెక్నాలజీ, లాజిస్టిక్స్, చెల్లింపు వ్యవస్థల ద్వారా ఎంఎస్ఎంఈలు, చిన్న వ్యాపారాల ఎగుమతులను సులభతరం చేసింది. కాన్పూర్, జునాగఢ్, ఎరోడ్, ఆనంద్, హరిద్వార్, పానిపత్ వంటి చిన్న పట్టణాల నుంచి కూడా గణనీయమైన ఎగుమతులు నమోదవుతున్నాయి.

# లాభాల స్వీకరణతో నష్టాల్లో ముగిసిన సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. రియాల్టీ, ఐటీ, ఫైనాన్షియల్ సర్వీసెస్, కన్జూమర్ డ్యూరబుల్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడితో సూచీలు నేల చూపులు చూశాయి. దీనికితోడు గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడమూ సూచీలు ఒత్తిళ్లు ఎదుర్కొన్నాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 84,625.71 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,778.84) నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపు లాభాల్లోకి వచ్చిన సూచీ.. తర్వాత మళ్లీ నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 84,219.39 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 150.68 పాయింట్ల నష్టంతో 84,628.16 వద్ద ముగిసింది. నిఫ్టీ 29.85 పాయింట్ల నష్టంతో 25,936.20 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.27గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ట్రెంట్, ఐసీఐసీఐ బ్యాంక్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టాటా స్టీల్, ఎల్అండ్‌టీ, ఎస్‌బీఐ, కోటక్ మహీంద్రా బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3906 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# ఎల్ అండ్ టి హేవీ ఇంజనీరింగ్ గ్లోబల్ ఆర్డర్లు గెలుపు

LARSEN & TOUBRO

ఎల్ అండ్ టి హేవీ ఇంజనీరింగ్ విభాగం ఐదేళ్ల అంతర్జాతీయ మరియు దేశీయ మార్కెట్లలో అనేక ముఖ్యమైన ఆర్డర్లను సాధించింది. అమెరికా నుండి ఎన్‌ఐబిఎల్ ఫ్యూజనేటర్ ప్రాజెక్ట్ కోసం వెసెల్ మరియు లూసియానాలో బ్లూ అమోనియా ప్రాజెక్ట్ కోసం కార్బన్ తయారీ ఆర్డర్ లభించింది. మెక్సికోలో రెండు ఉరిధ్యాన ప్రాజెక్టుల కోసం అమోనియా మరియు యూరియా ప్లాంటింగ్ పరికరాల ఆర్డర్లు పొందింది. బ్రెజిల్‌లో రిఫైనరీమెంట్ మార్కెట్లో క్రిటికల్ హీట్ ఎక్స్ఛేంజర్లు కోసం ఆర్డర్ లభించింది. సౌదీ అరేబియాలో రిఫైనరీ మరియు ఇంటిగ్రేటెడ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్ కోసం హెచ్ ఓ ఎఫ్ సిని రియాక్టర్ మరియు రీజనరేటర్ రివాంప్ సంబంధిత కీలక కాంట్రాక్ట్ సవరణ ఆర్డర్ సంతరించుకుంది. ఈ ఆర్డర్లు ఎల్ అండ్ టి సాంకేతిక నైపుణ్యం మరియు విశ్వసనీయతను ప్రపంచస్థాయిలో చూపిస్తున్నాయి. న్యూక్లియర్ పవర్ పరికరాల విభాగంలో అంతర్జాతీయ మరియు దేశీయ ప్రాజెక్టులకు కీలక పరికరాల సరఫరా కోసం ఆర్డర్లు సాధించాయి. దేశీయంగా, గుజరాత్‌లోని దాహేజ్‌లో 3 ఎంఎంటిపిఎ పిడిఎ ప్రాజెక్ట్ కోసం 2అరే65 హీట్ ఎక్స్ఛేంజర్ ప్యాకేజ్ (4 యూనిట్లు) ముఖ్యమైన పరికరాల ఆర్డర్ పొందింది. ఈ ఆర్డర్లు ఎల్ అండ్ టి కట్టింగ్-ఎడ్జ్ తయారీ సామర్థ్యాలను, ప్రామాణిక నాణ్యతతో పూర్తిగా పరికరాలను ప్రపంచవ్యాప్తంగా అందించగల సామర్థ్యాన్ని పునరుద్ఘాటిస్తున్నాయి. ఎల్ అండ్ టి ఒక డాలర్ల 30 బిలియన్ భారతీయ బహురాష్ట్రీయ సంస్థగా, ఈపీసీ ప్రాజెక్టులు, హైటెక్ తయారీ, మరియు సేవలలో కీలకంగా కార్యకలాపాలు నిర్వహిస్తుంది. కస్టమర్ ఫోకస్, నాణ్యతపై నిరంతర దృష్టి కారణంగా, ఎల్ అండ్ టి ఎనిమిది దశాబ్దాలుగా తన ప్రధాన వ్యాపారాలలో లీడర్‌గా కొనసాగుతోంది.

# మహీంద్రా 10 కొత్త డీలర్‌షిప్స్ ప్రారంభం



మహీంద్రా ఈ ఉత్సవ సీజన్‌లో ట్రక్కులు మరియు బస్సుల కోసం 10 కొత్త 3ఎస్ డీలర్‌షిప్స్‌ను ప్రారంభించింది. ఈ డీలర్‌షిప్స్ దుర్గాపూర్, గువాహటి, హల్ద్వానీ, హిస్సార్, భోపాల్, హుబ్లి, గంగాపూర్, ముజఫర్‌పూర్, జలంధర్, కాన్పూర్ లో ఉన్నవి. కొత్త డీలర్‌షిప్స్ ద్వారా 60 కొత్త వెహికల్ సర్వీస్ బేలు చేరతాయి, మొత్తం సర్వీస్ పాయింట్లు 1200 బేల్స్ వరకు పెరుగుతుంది, కస్టమర్లకు వేగవంతమైన సేవలు అందించడానికి. ప్రతి డీలర్‌షిప్ పూర్తి రేంజిలో సేల్స్, స్పేర్స్, సర్వీస్ సౌకర్యాలతో మహీంద్రా కవర్ చేసే అన్ని వాణిజ్య వాహనాల సేవను అందిస్తుంది. ఎస్ఎంఎల్ నెట్‌వర్క్‌లో కలిపి, మహీంద్రా ట్రక్ బస్ సేల్స్, సర్వీస్, స్పేర్స్ నెట్‌వర్క్ 203 3ఎస్, 137 2ఎస్ డీలర్‌షిప్స్, 273 అధీకృత వర్క్‌షాప్స్, 2000 స్పేర్ రిటైలర్లు, 200ఎ మొబైల్ సర్వీస్ వ్యాన్లు మరియు 22 ఎంపార్ట్ ప్లాజాలు విస్తరించింది. ప్రతి డీలర్ రోజుకు 100కు పైగా వాహనాలను సర్వ్ చేయగల సామర్థ్యం కలిగి, డ్రైవర్ లాంజ్, 24 గంటల బ్రేక్‌డౌన్ సహాయం మరియు అద్భుత అందిస్తుంది. మహీంద్రా %ఉ% మహీంద్రా ట్రక్ మరియు బస్ మార్కెట్‌లో సుమారు 7% షేర్ కలిగి ఉంది, ఐ%ఉ%ఎల్‌సివి బస్సులలో 24% మార్కెట్ షేర్ ఉంది, ఆర్థిక సంవత్సరం 36 వరకు 20% కు పైగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీ కస్టమర్ సెంట్రిక్ విధానాన్ని దృష్టిలో ఉంచుకుని, గ్యారంటీ ఉన్న అధిక మైలేజ్, అధునాతన టెలిమాటిక్స్ బిమాక్స్, విస్తరిస్తున్న డీలర్షిప్ నెట్‌వర్క్ వంటి అంతరాయం కలిగించే విలువ ప్రతిపాదనలు అందిస్తూ, భారత వాణిజ్య వాహన పరిశ్రమలో అత్యుత్తమ కస్టమర్ అనుభవం ఇవ్వడానికి కట్టుబడి ఉంది.

# అంతర్జాతీయ విస్తరణలో కేఫిన్ టెక్ మైలురాయి

KFINTECH
EXPERIENCE TRANSFORMATION

కేఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ 2025 సెప్టెంబర్ 30 నాటికి ముగిసిన ఆర్థిక త్రైమాసికంలో స్థిరమైన వృద్ధిని సాధించింది. ఆరు నెలల కాలంలో సంస్థ ఆదాయం ₹5,832.9 మిలియన్లకు చేరింది, గత సంవత్సరానికి పోల్చితే 12.6% వృద్ధి. ముఖ్యంగా అంతర్జాతీయ మరియు ఇతర పెట్టుబడి పరిష్కారాల ఆదాయం 27.5% పెరిగింది, విలువ ఆధారిత సేవల ఆదాయం 37.8% వృద్ధి చెందింది. ఇబిఐటిడిఎ ₹2,495.7 మిలియన్లు, లాభ నికర ఆదాయం ₹1,705.7 మిలియన్లు మరియు డైల్యూటెడ్ ఇ.పి.ఎస్. ₹9.83 రీచయింది. నెట్ నగదు ₹6,908.2 మిలియన్లుగా ఉంది, దీన్ని సంస్థ స్థిర ఆర్థిక స్థితిగా పేర్కొంది. వ్యాపార పరంగా, కేఫిన్ టెక్ మొత్తం ఆయమ్ 16.8% వృద్ధి సాధించి, మార్కెట్ షేర్ 32.5%గా ఉంది. కొత్త ఆర్బీఐ, ఎస్ఐఎఫ్ మరియు ఐపిఓ కాంట్రాక్టులను గెలుచుకున్నది. అంతర్జాతీయ కస్టమర్ బేస్ 934కి చేరింది, మలేషియాలో ఫండ్ అడ్మినిస్ట్రేషన్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెన్సీ సేవల ఒప్పందాలు సాధించింది. ఆసియానికి విస్తరణకు అసెంట్ ఫండ్ సర్వీసెస్ సింగపూర్‌లో 51% వాటా పొందింది. ఎన్‌పిఎస్ సబ్‌స్క్రైబర్ బేస్ 1.79 మిలియన్లకు చేరింది, ఇది గత ఏడాది పోల్చితే 30.2% వృద్ధి. ఈ వృద్ధి, విస్తరణ మరియు నూతన సేవల జోడింపు ద్వారా కేఫిన్ టెక్ గ్లోబల్ ఫండ్ అడ్మినిస్ట్రేషన్ లో ఒక ప్రధాన స్థానం పొందింది.

# సుధా రెడ్డి డిపిఐఎఫ్ఎఫ్ సలహాదారుగా ఎంపిక



హైదరాబాద్‌లో 28 అక్టోబర్ 2025 న, భారతీయ సినీ పరిశ్రమకు ప్రతిష్ఠాత్మకమైన దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (డిపిఐఎఫ్ఎఫ్) తన సలహాదారుల బోర్డులో ప్రముఖ వ్యాపార నాయకురాలు, సాంస్కృతిక దూత, గ్లోబల్ ఫిలాంత్రోపిస్ట్ సుధా రెడ్డిను చేర్చుకున్నందున ఆనందం వ్యక్తం చేసింది. ఆమె చేర్పుతో, పూర్వ ఇండస్ట్రీ నాయకులు, సాంస్కృతిక నిపుణులు, ఫిల్మ్ ప్రోగ్రామింగ్ మరియు క్రియేటివ్ ప్రొడ్యూసర్లు కలిసిన బోర్డ్ మరింత విస్తృతమైన సాంస్కృతిక, నాయకత్వ, మరియు మనవీయ దృష్టిని ప్రతిబింబిస్తుంది. డిపిఐఎఫ్ఎఫ్ గౌరవిస్తే కళ, సంస్కృతి, మరియు సినిరంగాన్ని ప్రపంచ స్థాయిలో ప్రదర్శించడానికి ప్రధాన వేదికగా నిలుస్తుంది. సుధా రెడ్డి, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (మీల్) డైరెక్టర్‌గా, వివిధ రంగాలలో విజయవంతంగా సాంఘిక బాధ్యత కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సుధా రెడ్డి ఫౌండేషన్ ద్వారా విద్య, సామాజిక విభజనల సాధికారత, మరియు కమ్యూనిటీ అభివృద్ధికి దోహదపడుతున్నారు. ఆమె అంతర్జాతీయ వేదికల్లో, మెట్ గాలా, వైట్ హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్, కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రత్యేకత వ్యక్తి. డిపిఐఎఫ్ఎఫ్ సలహా బోర్డు లో చేరడం ద్వారా, సుధా రెడ్డి భారతీయ సినిమా ప్రతిభను జాతీయ, అంతర్జాతీయ వేదికల్లో మరింత ప్రమోట్ చేయడంలో కీలక పాత్ర పోషించనుంది. 2025 డిపిఐఎఫ్ఎఫ్ అవార్డ్ ముంబైలో అక్టోబర్ 29%-%30న జరగనుండగా, చిన్న సినిమాలు, మాస్టర్‌క్లాసులు, మరియు సాంస్కృతిక ప్రదర్శనలు ఇందులో చోటు పొందనున్నాయి.

# సంప్రే న్యూట్రిషన్స్ పెద్ద ఒప్పందాలతో విస్తరణ

SAMPRE
Sampre Nutrition Limited

తెలంగాణ, అక్టోబర్ 28, 2025: సంప్రే న్యూట్రిషన్స్ లిమిటెడ్ రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ తో కొత్త తయారీ ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ద్వారా సంప్రే వార్షికంగా 12%–%15 కోట్ల రూపాయల వ్యాపారం సాధించగలదు. ఒప్పందం మూడు సంవత్సరాల కాలానికి ఉన్నది, ఇది కంపెనీ ఆదాయానికి గణనీయమైన సహకారం అందిస్తుంది. ప్రకారం ఉత్పత్తులు తయారవుతాయి. ఈ ఒప్పందం సంప్రే ఉత్పత్తి విభాగానికి మరింత బలాన్ని కల్పిస్తుంది. సంప్రే 3 అక్టోబర్ 2025న విదేశీ కరెన్సీ కన్వర్టిబుల్ బాండ్స్ (ఎఫ్‌సిసిబిలు) ద్వారా 4 మిలియన్ డాలర్లు %-% సుమారుగా 355.06 కోట్ల రూపాయల సమకూర్చు చేయడానికి నిర్ణయించింది. ఈ నిధులను కంపెనీ అంతర్జాతీయ విస్తరణకు, ముఖ్యంగా ఈజిప్ట్ మరియు లిబియా మార్కెట్లలో వ్యాపార వృద్ధికి ఉపయోగిస్తుంది. కంపెనీ ఆర్‌సిపిఎల్ కోసం న్యూట్రాస్యూటికల్ మరియు ఆహార ఉత్పత్తులు, కాంఫెక్షనరీ ఉత్పత్తులను తయారు, ప్యాక్ చేసే సరఫరా చేస్తుంది. ఆర్‌సిపిఎల్ నిర్ణయించిన నాణ్యత ప్రమాణాల ఇంకా, సంప్రే టోటారం వెల్నెస్ లిమిటెడ్ (నైజీరియా) మరియు రామా ఎక్స్‌పోర్ట్స్ తో మూడు సంవత్సరాల ఒప్పందాలను సంతకం చేసింది. ఈ ఒప్పందాల మొత్తం 45 కోట్ల రూపాయల వ్యాపారం సృష్టిస్తాయి. ఆర్థిక సంవత్సరం త్రైమాసికం 26లో కంపెనీ 10.87 కోట్ల రూపాయల ఆదాయాన్ని, 70.76 లక్షల నికర లాభాన్ని సాధించి, గత సంవత్సరం కంటే గణనీయమైన వృద్ధిని సాధించింది.

# హయత్ కొత్త ప్రపంచం క్యాంపెయిన్ ప్రారంభం



హయత్ భారతదేశంలో ప్రముఖ బాలీవుడ్ నటుడు కరిష్మా కపూర్ తో కొత్త "ప్రపంచం హయత్" బ్రాండ్ క్యాంపెయిన్ ను ప్రారంభించింది. ఈ క్యాంపెయిన్ ద్వారా అతిథులు హయత్ లో సత్కృత్యం పొందడం ద్వారా ప్రత్యేక రివార్డులు, వ్యక్తిగత గుర్తింపు పొందగలరని హయత్ సూచిస్తుంది. ప్రతి అతిథి కి ప్రాధాన్యం ఇవ్వడం మరియు వారిని మించిన అనుభవాలను అందించడం హయత్ ప్రధాన లక్ష్యం. ప్రపంచం హయత్ సత్కృత్యం ద్వారా ప్రతి నివాసం నుండి లబ్ధులు పొందవచ్చు. రూమ్ అప్‌గ్రేడ్‌లు, ఉచిత రాత్రులు, ప్రత్యేక అనుభవాలు వంటి లబ్ధులు ప్రతి స్థాయి సభ్యత్వానికి అందించబడతాయి. అంతేకాకుండా, ప్రపంచం హయత్ అనేది వ్యక్తిగతీకరణను, ఎంపికలను, మరియు ప్రతి ప్రయాణాన్ని మరింత ప్రత్యేకంగా మార్చే విధానాన్ని కలిగి ఉంది. హయత్ నిజమైన ఆతిథ్యాన్ని, నిశ్శబ్దమైన, ముఖ్యమైన క్షణాలను అతిథులకు అందించడానికి విశ్వసిస్తుంది. ఈ విధేయత కార్యక్రమం కేవలం రివార్డ్ కోసం కాకుండా, వ్యక్తిత్వాన్ని గుర్తించడం మరియు అతిథుల అనుభవాలను మరింత సార్థకంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది అతిథుల కోసం ఒక సానుకూల, అనుసంధానమైన సంఘాన్ని సృష్టిస్తుంది. కరిష్మా కపూర్ పాల్గొనడం ద్వారా ఈ క్యాంపెయిన్ హయత్ లో వ్యక్తిగత కేర్, స్నేహపూర్వకత మరియు అనుభవాలను ప్రతిబింబిస్తుంది. ఆమె అనుభవం ద్వారా ప్రయాణం కేవలం ఉండటానికి కాకుండా, ఇల్లు లాంటి అనుభూతిని అందిస్తుంది. ఈ క్యాంపెయిన్ డిజిటల్, సామాజిక మాధ్యమాల ద్వారా అందరికి చేరుతుంది, హయత్ లో అతిథులను కలుపుతూ, వారికి మరింత విలువైన అనుభవాలను అందిస్తుంది. కరిష్మా కపూర్ మాట్లాడుతూ, "వ్యక్తిగతీకరణతో మిళితం చేయ సరళమైన మధువుగాని అనుభవాలతో మిళితం అయ్యే వరల్డ్ ఆఫ్ హయత్‌తో అనుబంధం కలిగి ఉండటం నాకు చాలా ఆనందంగా ఉంది. లగ్జరీని మరొక స్థాయికి తీసుకెళ్లడం. ఇది ఐన కంటే ఎక్కువ-మీరు ఎక్కడ ఉన్నా ఇల్లులా అనిపించే క్షణాలను సృష్టించడం గురించి. ప్రయాణాన్ని శాశ్వతంగా నిలిచే క్షణాలుగా మార్చే అనుభవాలను వేదిక చేసుకోవడానికి నేను ఉత్సాహంగా ఉన్నాను" అని అన్నారు.

## యాస్ దీవిలో స్ట్రేంజర్ థింగ్స్ అనుభవం ప్రారంభం




అబుదాబిలోని యాస్ దీవి నవంబర్ 14 నుంచి "స్ట్రేంజర్ థింగ్స్: ది ఎక్స్‌పీరియన్స్" కార్యక్రమాన్ని ప్రారంభించబోతోంది. ప్రసిద్ధ వెబ్ సిరీస్ ఆధారంగా రూపొందిన ఈ అనుభవం ద్వారా సందర్శకులు హాకిన్స్ పట్టణం మరియు "అప్‌సైడ్ డౌన్" ప్రపంచంలో భాగమవుతారు. న్యూయార్క్, లండన్, పారిస్‌లలో విజయవంతంగా నిర్వహించిన ఈ ఈవెంట్ లో అద్భుతమైన సెట్లు, ప్రత్యక్ష నటులు, ప్రత్యేక దృశ్య ప్రభావాలు ఉంటాయి. కార్యక్రమం ముగింపు భాగంలో 80ల వాతావరణాన్ని గుర్తుచేసే 'మిక్స్ టేప్' ప్రదేశం ఏర్పాటు చేయబడుతుంది, ఇందులో థీమ్ ఫుడ్, ఫోటో అవకాశాలు, ప్రత్యేక వస్తువులు మరియు సిరీస్‌కు సంబంధించిన ఆశ్చర్యాలు ఉంటాయి. "స్ట్రేంజర్ థింగ్స్" ఐదవ మరియు తుది సీజన్‌ను ప్రపంచవ్యాప్తంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్న సందర్భంలో, ఈ అనుభవం అభిమానులకు అద్భుతమైన అవకాశంగా నిలుస్తోంది. మిరాల్ డెస్టినేషన్స్ సీఈఓ లియామ్ ఫిండ్లే మాట్లాడుతూ, "యాస్ దీవి ఎల్లప్పుడూ ప్రపంచ స్థాయి వినోద బ్రాండ్‌లతో కలిసి కొత్త అనుభవాలను అందిస్తోంది. 'స్ట్రేంజర్ థింగ్స్: ది ఎక్స్‌పీరియన్స్' మా గమ్యస్థానానికి ప్రత్యేకమైన జోడింపు," అన్నారు. ఈ ఈవెంట్ యాస్ దీవిని సంపూర్ణమైన "స్ట్రేంజర్ థింగ్స్" ప్రపంచంగా మార్చబోతోంది.

## కాగ్నిజెంట్ టైటిల్ స్పాన్సర్‌గా న్యూ ఢిల్లీ మారథాన్




భారత రాజధానిలో జరగబోయే ప్రతిష్ఠాత్మక న్యూ ఢిల్లీ మారథాన్‌కు కాగ్నిజెంట్ టైటిల్ స్పాన్సర్‌గా ఎంపికైంది. ఈ కార్యక్రమం 2026 ఫిబ్రవరి 22న నిర్వహించబడుతుంది. ఏఐఎంఎస్ ప్రమాణాలతో గుర్తింపు పొందిన ఈ మారథాన్ ఆసియాలో అత్యంత విశ్వసనీయమైన లాంగ్ డిస్టెన్స్ ఈవెంట్స్‌లో ఒకటిగా నిలుస్తోంది. 2026లో 11వ ఎడిషన్ జరుపుకుంటున్న ఈ మారథాన్ ప్రతి సంవత్సరం 30,000 మందికి పైగా దేశీయ, అంతర్జాతీయ రన్నర్లను ఆకర్షిస్తోంది. కాగ్నిజెంట్ భారత అధ్యక్షుడు రాజేష్ వారియర్ మాట్లాడుతూ, "క్రీడలు మనుషుల మనోబలాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ భాగస్వామ్యం మా సమాజంతో ఉన్న అనుబంధాన్ని మరింత బలపరుస్తుంది" అని తెలిపారు. ఎన్ఈబీ స్పోర్ట్స్ సిఎమ్‌డీ నాగరాజ్ అడిగా మాట్లాడుతూ, "కాగ్నిజెంట్ భాగస్వామ్యం ఈ ఈవెంట్ విశ్వసనీయతను మరింత పెంచింది," అన్నారు. ఈ మారథాన్‌లో మారథాన్, హాఫ్ మారథాన్, 10కి మరియు 5కి వంటి విభాగాలు ఉంటాయి, అన్ని వయస్సుల వారు పాల్గొనవచ్చు. ఢిల్లీలోని చారిత్రక ప్రదేశాలు – ఇండియా గేట్, రాజ్‌పథ్, రాష్ట్రపతి భవన్ – మార్గంలో ఉండేలా రూట్ రూపొందించబడింది. ఆసిక్స్ అధికారిక క్రీడా భాగస్వామిగా, పోలిస్ రికవరీ భాగస్వామిగా ఉండగా, ఈ ఈవెంట్ పలు సామాజిక సేవా సంస్థలకు మద్దతుగా కొనసాగుతుంది.

## న్యూబర్గ్, విజయా మెడికల్ సెంటర్ భాగస్వామ్యం



న్యూబర్గ్ డయాగ్నోస్టిక్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో తన ప్రస్తుత కార్యకలాపాలను విస్తరించడానికి విజాగ్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన విజయా మెడికల్ సెంటర్‌తో భాగస్వామ్యం చేసుకుంది. ఈ కలిసి పనిచేయడం ద్వారా న్యూబర్గ్ యొక్క గ్లోబల్ నైపుణ్యాన్ని మరియు విజయా 40 ఏళ్ల విశ్వసనీయ స్థానిక వారసత్వాన్ని మిళితం చేస్తుంది. దీని ద్వారా పేషెంట్లు విస్తృతమైన ప్యాథాలజీ, రేడియాలజీ, రోబోటిక్ మరియు ప్రివెంటివ్ హెల్త్ సేవల్లో వేగవంతమైన, ఖచ్చితమైన, నమ్మకమైన ఫలితాలను పొందగలరు. న్యూబర్గ్ యొక్క ప్రస్తుత కేంద్రాల ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో విజయా బ్రాండ్‌కి మిళితం చేయబడతాయి, తద్వారా 59 జిల్లాల్లో ప్రత్యేక డయాగ్నోస్టిక్స్ ప్రాముఖ్యతను 2 సంవత్సరాల్లో కల్పించే లక్ష్యం ఉంది. విజయా మెడికల్ సెంటర్ 18 కేంద్రాల్లో ఆంధ్రప్రదేశ్‌లో విజయనగరం, విశాఖ, కాకినాడ తదితర నగరాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. న్యూబర్గ్-విజయా భాగస్వామ్యం ద్వారా అగ్ర-సాంకేతిక పరిజ్ఞానం, జెనోమిక్స్, మాలిక్యులర్ టెస్టింగ్, రేడియాలజీ మరియు న్యూక్లియర్ మెడిసిన్ విభాగాల్లో సేవలను విస్తరించి, పేషెంట్లకు అధునాతన, ఖచ్చితమైన డయాగ్నోస్టిక్స్ అందిస్తుంది. స్థాపకులు డా. మదన్, డా. సుమన్, డా. సూర్యనారాయణ, డా. సత్యనారాయణ ఈ విస్తరణలో ప్రధాన పాత్రలను కొనసాగిస్తారు, స్థానిక విశ్వాసం మరియు నాణ్యతను కాపాడుతూ విస్తరణను సమర్థవంతంగా నడిపిస్తారు.

## పేటీఎమ్ యూపీఐ సేవలు ఎన్ఆర్ఐలకు కోసం అందుబాటు




పేటీఎమ్ ఇప్పుడు 12 దేశాలలోని ఎన్ఆర్ఐలకు కు అంతర్జాతీయ మొబైల్ నంబర్లతో యూపీఐ చెల్లింపులు చేయడానికి అవకాశం కల్పించింది. ఎన్ఆర్ఈ లేదా ఎన్.ఆర్.ఓ. ఖాతాల్ని లింక్ చేసి, భారతదేశంలోని ఏదైనా యూపీఐ మర్చెంట్‌కి వెంటనే చెల్లించవచ్చు. స్థానిక భారతీయ సిమ్ కార్డ్ అవసరం లేకుండా ఈ సౌలభ్యం ఎన్ఆర్ఐలు కు అందుతుంది. ఎన్ఆర్ఐలు బంధువులకు తక్షణంగా జమ చేయడం, షాపింగ్ లేదా ఆన్‌లైన్ చెల్లింపులు, ఖాతాల మధ్య నిధుల లావాదేవీలు చేయడంలన్నీ యూపీఐ ద్వారా సులభంగా చేసుకోవచ్చు. పేటీఎమ్ యాప్‌లో ప్రత్యేక ఫీచర్లు కూడా ఉన్నాయి, పేటీఎమ్ యూపీఐ స్టేట్‌మెంట్ డౌన్‌లోడ్ చేసుకోవడం, ఖర్చుల విభజన మరియు విశ్లేషణ, చెల్లింపులను దాచడం, ఖాతాల మొత్తం బ్యాలెన్స్ పరిశీలించడం, ఎవ రాహ్ సాంగ్ సృష్టించడం వంటి వినూత్న ఫీచర్లు ఉన్నాయి. ఈ కొత్త సేవ ఎన్ఆర్ఐలకు మా భారతీయ మొబైల్ చెల్లింపు వ్యవస్థకు కొనసాగించి, భారతీయుల అంతర్జాతీయ ఆర్థిక చురుకుదనం కోసం పేటీఎమ్ తన ప్రతిబద్ధతను ప్రదర్శిస్తుంది.

## హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ చొరవ: ఆర్థిక అవగాహన ఉద్యమం




హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ 'ఎనో యువర్ మనీ' కార్యక్రమంలో భాగంగా 'క్యా ఆప్ తయ్యార్ హెం?' అనే ఫ్రాడ్ అవగాహన ఉద్యమాన్ని ప్రారంభించింది. నితేష్ తివారి దర్శకత్వంలో రూపొందిన ఈ ప్రచారం, 'ఫ్రాడ్‌స్టర్ ఫ్యామిలీ' అనే కథా సన్నివేశాల ద్వారా వాస్తవమైన పెట్టుబడి మోసాలపై ప్రజల అవగాహనను పెంచుతుంది. హాస్యంతో, గుర్తింపుతో, సరళమైన కథనం ద్వారా ప్రతి వ్యక్తి మోసపూరిత వ్యాపారాల పట్ల జాగ్రత్తగా ఉండేలా చేసేపుతోంది. ఆకర్షిత, ఆఫ్‌లైన్ మాధ్యమాల ద్వారా ఈ ప్రచారం సమగ్రమైన ఆర్థిక విద్యను అందిస్తూ, భారతీయులను పెట్టుబడుల రక్షణ మరియు సక్రమ ఆర్థిక నిర్ణయాల్లో శక్తివంతంగా మారుస్తుంది. ప్రచారం గ్రామీణ మరియు నగర భారతదేశంలో విద్యా, కమ్యూనిటీ కార్యక్రమాల ద్వారా విస్తృతంగా అందుబాటులో ఉంది. విద్యార్థులు, మహిళా ఎంటర్‌ప్రెన్యూర్స్, గిగ్ వర్కర్స్ తదితరులు ఆన్‌లైన్ గేమ్స్, కామిక్స్, పాడ్‌కాస్ట్‌లు మరియు ప్రత్యేక హ్యాండ్‌బుక్స్ ద్వారా ఆర్థిక అవగాహన పొందుతున్నారు. హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ ఈ 25 ఏళ్ల సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ, నూతనత, నమ్మకత్వం, వినూత్నత కలిపి ప్రతి భారతీయుడు పెట్టుబడులను సురక్షితంగా నిర్వహించడానికి అవసరమైన ఆర్థిక సురక్షను సాధించగలుగుతారు అని లక్ష్యాన్ని సాధిస్తుంది. ఈ ప్రచారంలో పనిచేసిన డి స్ట్రెక్ రూమ్ సహ వ్యవస్థాపకుడు అయ్యప్ప్ రాజ్ ఇలా అన్నారు, "స్కామింగ్ అనే భావన ఇంటర్నెట్‌లో కొన్ని కంప్యూటర్లు మరియు యంత్రాల ద్వారా సృష్టించబడినట్లు అనిపిస్తుంది. అది కాదు, దీని వెనుక మనిషి ఉన్నాడు. పెట్టుబడి స్కామ్‌లను మానవీకరించడం, ప్రతి ఒక్కరూ దానితో సంబంధం కలిగి ఉండటం మరియు అర్థం చేసుకోవడం మరియు బహుశా రోజువారీ జీవితంలో దాని గురించి తెలుసుకోవడం ఈ ప్రచార ఆలోచన. చిత్ర పరంగా, మేము క్రైమ్, విచిత్రమైన ప్రకటనల జోన్ నుండి దూరంగా ఉండి, కథ చెప్పే క్లాసిక్ రూపాన్ని ఎంచుకున్నాము. ఈ స్క్రిప్ట్‌లను చాలా అద్భుతంగా మరియు ఆకర్షణీయంగా దిగ్గజ దర్శకుడు నితేష్ తివారీ మరియు ఎక్స్‌క్లోను బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు. సెక్యూరిటీస్ బృందానికి హృదయపూర్వక అభినందనలు. "మోసాలను గుర్తించి నిరోధించడంలో మరియు అవగాహన సాధ్యమైనంత మరియు జాగ్రత్తను పొందవచ్చని ఉదాహరణలుగా వారి వాస్తవ కథలను ఉపయోగించుకున్న సాధారణ పౌరులను కూడా ఈ ప్రచారం సత్కరిస్తుంది.



మీరు నిశ్శబ్దంగా మారితే, మీరు వినేంత ఎక్కువగా ఉంటారు."
రామ్ దాస్



"విశ్వం మీ హృదయం యొక్క ఫ్రీక్వెన్సీకి ప్రతిస్పందిస్తుంది."
గాబ్రియెల్ బెర్న్‌స్టెయిన్



"లోపల ఉన్న ఏకైక ప్రయాణం."
రైనర్ మరియా రిల్కే

# రబీ సీజన్లో రైతన్నలకు సబ్సిడీ ఎరువులు

● తాత్కాలిక బడ్జెట్ గా సుమారు రూ. 37,952.29 కోట్లు ● ప్రధాని అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రి వర్గం అమోదం
● రైతులకు సరసమైన ధరలకు ఎరువులు అందించడమే లక్ష్యం
● 8వ కేంద్ర వేతన సంఘం ఏర్పాటుకూ పచ్చజెండా ఊపిన కేబినెట్

న్యూఢిల్లీ : 2025-26 రబీ సీజన్ (01.10.2025 నుండి 31.03.2026 వరకు) కోసం ఫాస్ఫేటిక్ మరియు పొటాసిక్ ఎరువులపై పోషక ఆధారిత సబ్సిడీ రేట్లను నిర్ణయించడానికి ఎరువుల శాఖ ప్రతిపాదనను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఈరోజు ఆమోదించింది. 2025-26 రబీ సీజన్కు తాత్కాలిక బడ్జెట్ అవసరం సుమారు రూ. 37,952.29 కోట్లు. ఇది సుమారు రూ. 2025 ఖరీఫ్ సీజన్కు బడ్జెట్ అవసరం కంటే 736 కోట్లు ఎక్కువ.
డై అమ్మోనియం ఫాస్ఫేట్ మరియు (నైట్రోజన్, భాస్వరం, పొటాష్, సల్ఫర్) గ్రేడ్లతో సహా పి అండ్ కే ఎరువులపై సబ్సిడీని 2025-26 రబీకి (01.10.2025 నుండి 31.03.2026 వరకు వర్తిస్తుంది) ఆమోదించబడిన రేట్ల ఆధారంగా అందించబడుతుంది, తద్వారా రైతులకు సరసమైన ధరలకు ఈ ఎరువులు సజావుగా అందుబాటులో ఉండేలా చూసుకోవచ్చు.
**ప్రయోజనాలు:** రైతులకు సబ్సిడీతో కూడిన, సరసమైన మరియు సహేతుకమైన ధరలకు ఎరువుల లభ్యత నిర్ధారించబడుతుంది అంతర్జాతీయ ఎరువులు మరియు ఇన్పుట్ల ధరలలో ఇటీవలి ధోరణుల దృష్ట్యా పి అండ్ కే ఎరువులపై సబ్సిడీని హేతుబద్ధీకరించడం. ప్రభుత్వం ఎరువుల తయారీదారులు/దిగుమతిదారుల ద్వారా రైతులకు సబ్సిడీ ధరలకు డిఏపీ తో సహా 28 గ్రేడ్ల ఎరువులను అందుబాటులోకి తెస్తోంది. ఎరువులపై సబ్సిడీ ఎన్ బిఎస్ పథకం ద్వారా నిర్వహించబడుతుంది. 01.04.2010. రైతు స్నేహపూర్వక విధానానికి అనుగుణంగా, ప్రభుత్వం రైతులకు సరసమైన ధరలకు పి అండ్ కే ఎరువుల లభ్యతను నిర్ధారించడానికి కట్టుబడి ఉంది. యూరియా, డిఏపీ, ఎంఒపీ మరియు సల్ఫర్ వంటి ఎరువులు ఇన్పుట్ల అంతర్జాతీయ ధరలలో ఇటీవలి ధోరణుల దృష్ట్యా, డిఏపీ మరియు ఎన్పికే గ్రేడ్లతో సహ ఫాస్ఫేటిక్ మరియు పొటాసిక్ ఎరువులపై 2025-26 రబీకి ఎన్బిఎస్ రేట్లను %ా% 1.10.2025 నుండి 31.03.2026 వరకు అమలులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎరువుల కంపెనీలకు ఆమోదించబడిన మరియు నోటిఫై చేయబడిన రేట్ల ప్రకారం సబ్సిడీ అందించబడుతుంది, తద్వారా రైతులకు సరసమైన ధరలకు ఎరువులు అందుబాటులో ఉంటాయి.
8వ కేంద్ర వేతన సంఘం ఏర్పాటు : ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం 8వ కేంద్ర వేతన సంఘం నిబంధనలను ఆమోదించింది. 8వ కేంద్ర వేతన సంఘం తాత్కాలిక సంస్థగా ఉంటుంది. ఈ కమిషన్లో ఒక చైర్పర్సన్బీ ఒక సభ్యుడు (పార్ట్టైమ్) మరియు ఒక సభ్య-కార్యదర్శి ఉంటారు. ఇది దాని ఏర్పాటు తేదీ నుండి 18 నెలల్లోపు దాని సిఫార్సులను చేస్తుంది. అవసరమైతే, సిఫార్సులు ఖరారు అయినప్పుడు ఏవైనా విషయాలపై మధ్యంతర నివేదికలను పంపడాన్ని ఇది పరిగణించవచ్చు. సిఫార్సులు చేసేటప్పుడు కమిషన్ ఈ క్రింది వాటిని పరిగణనలోకి తీసుకుంటుంది: ప్రస్తుత 7వ వేతన సవరణ సంఘం కాలపరిమితి 2026తో ముగుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ తర్వాత కొత్త వేతన సవరణ అమలు చేయడానికి వీలుగా 8వ పే కమిషన్ను ఏర్పాటు చేయనున్నట్లు ఈ ఏడాది జనవరిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై పలువురు కేంద్ర మంత్రులు, మంత్రిత్వ విభాగాల సిబ్బందితో విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరిపింది. అనంతరం కమిషన్ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్లో ఛైర్పర్సన్, ఇద్దరు సభ్యులు ఉండనున్నారు ఇందుకు అనుగుణంగా ఈ కమిటీ దేశంలోని ఆర్థిక పరిస్థితులు



మరియు ఆర్థిక వివేకం అవసరంపై చర్య లు తీసుకుంటుంది. అలాగే . అభివృద్ధి వ్యయం మరియు సంక్షేమ చర్యలకు తగిన వనరులు అందుబాటులో ఉన్నాయని నిర్ధారించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనికి తోడు సహకార రహిత పెన్షన్ పథకాల నిధుల్లేని ఖర్చు పైనా చర్చ జరిపి నివేదిక ఇస్తుంది. ఇక . సాధారణంగా కొన్ని మార్పులతో సిఫార్సులను స్వీకరించే రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వ్యవస్థపై సిఫార్సుల ప్రభావంబీ మరియు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు మరియు ప్రైవేట్ రంగ ఉద్యోగులకు అందుబాటులో ఉన్న జీతం నిర్మాణం, ప్రయోజనాలు మరియు పని పరిస్థితులు పైనా చర్చ చేసి వేతన సవరణలపై కేంద్రం తీసుకోవలసిన చర్యలు సిఫారసు చేస్తుంది. నిజానికికేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాల నిర్మాణం, పదవీ విరమణ ప్రయోజనాలు మరియు ఇతర సేవా పరిస్థితులకు సంబంధించిన వివిధ అంశాలను పరిశీలించడానికి మరియు వాటిపై అవసరమైన మార్పులపై సిఫార్సులు చేయడానికి కేంద్ర వేతన కమిషన్లను కాలానుగుణంగా ఏర్పాటు చేస్తారు. సాధారణంగా, వేతన కమిషన్ల సిఫార్సులు ప్రతి పదేళ్ల విరామం తర్వాత అమలు చేయబడతాయి. ఈ ధోరణి ప్రకారం, 8వ కేంద్ర వేతన కమిషన్ సిఫార్సుల ప్రభావం సాధారణంగా 01.01.2026 నుండి ఆశించబడుతుంది.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు మరియు ఇతర ప్రయోజనాలలో మార్పులను పరిశీలించడానికి మరియు సిఫార్సు చేయడానికి ప్రభుత్వం జనవరి, 2025లో 8వ కేంద్ర వేతన కమిషన్ ఏర్పాటును ప్రకటించింది

# ఎస్ఐఆర్ నిర్వహణ ప్రజాస్వామ్యానికి ముప్పు

● కేరళ సీఎం విజయన్ కీలక వ్యాఖ్యలు
● కేరళలో ఎస్ఐఆర్ నిర్వహించడానికి సిద్ధమవుతున్న ఈసీ



తిరువనంతపురం : రెండో దశ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ను చేపట్టనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం చేసిన ప్రకటనపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కీలక కామెంట్స్ చేశారు. ఎస్ఐఆర్ను ఆయన తప్పుబట్టారు. ఎస్ఐఆర్ అనేది ప్రజాస్వామ్యానికి ముప్పు అని వ్యాఖ్యానించారు. ఈ చర్య ఎన్నికల కమిషన్ ఉద్దేశాలపై సందేహాన్ని కలిగిస్తుందని, అంతేకాకుండా ఎన్నికల వ్యవస్థపై ప్రజలకున్న విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని విజయన్ అన్నారు. ప్రస్తుత ఓటర్ల జాబితాకు బదులుగా 2002 నుంచి 2004 వరకు ఉన్న ఓటర్ లిస్ట్ను సవరించడానికి కమిషన్ సన్నాహాలు చేస్తోందని, ప్రజాప్రాతినిధ్య చట్టం-1950తో పాటు ఓటర్ల నమోదు నియమాలను ఉల్లంఘించడమే అన్నారు.ఆధార్ ఆధారంగా ప్రస్తుత ఓటర్ల జాబితాను నవీకరించాలని ఈ చట్టాలు స్పష్టంగా చెబుతున్నాయని ముఖ్యమంత్రి విజయన్ అన్నారు. కేరళ స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో ఎస్ఐఆర్ నిర్వహించడం అసాధ్యమని, ఈ విషయాన్ని రాష్ట్ర ఎన్నికల అధికారి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. అయినప్పటికీ ఎస్ఐఆర్ నిర్వహించడంపై పలు సందేహాలు లేవనెత్తుతున్నాయని విజయన్ అన్నారు. ఎన్నికల సంఘం సోమవారం 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ నిర్వహించాలని ప్రకటించింది.

# రోజుకు రూ.60 వేల ఆదాయం

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేరిట ఫేక్ వీడియో వైరల్




న్యూఢిల్లీ : ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వేలల్లో రోజు వారీ ఆదాయాన్ని పొందే సులభమైన పెట్టుబడి స్కీమ్ ను ప్రోత్సహిస్తున్నారని సోషల్ మీడియాలో ఓ ఏఐ వీడియో చక్కర్లు కొడుతుంది. ఈ వీడియో ఫేక్ అని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ వీడియోను డిజిటల్గా మార్పు చేశారని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెక్ యూనిట్ తెలిపింది.కేంద్ర ఆర్థిక మంత్రి లేదా ప్రభుత్వం అలాంటి ఏ పథకాన్ని ప్రారంభించలేదని పేర్కొంది. ఈ వీడియోలు తేదీ, లోగో ఇతర వివరాలు ఫ్యాక్ట్ చెక్ లో పూర్తిగా ఫేక్ అని తేలిందని తెలిపింది. ఇలాంటి వీడియో లింక్ లపై క్లిక్ చేసే ముందు ప్రజలు పూర్తి విషయాలను పరిశీలించాలని పీఐబీ సూచించింది.
నెలకు రూ.10 లక్షల సంపాదన 24 గంటల్లో రూ. 60,000, నెలకు రూ. 10 లక్షలు సంపాదించే పెట్టుబడి పథకాన్ని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రమోట్ చేస్తున్నట్లు ఓ ఏఐ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ఈ వీడియో గురించి పీఐబీ ఫ్యాక్ట్ చెక్ సోమవారం నెటిజన్లను హెచ్చరించింది."ఫేస్బుక్లోని ఒక వీడియోలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రోజువారీ ఆదాయాన్ని సులభతరం చేసే పెట్టుబడి పథకాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తప్పుగా చూపించారు. కేంద్ర ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రారంభించలేదు" అని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ ఎక్స్ లో పోస్ట్ చేసింది. ఇలాంటి గెట్ రిచ్ ట్రాప్లలో ప్రజలు పడొద్దని సూచించింది. ఏదైనా పథకంలో పెట్టుబడి పెట్టే ముందు పూర్తిగా విచారించాలని కోరింది.
**ఏఐతో నకిలీ వీడియోలు :** ఏఐ టెక్నాలజీ అభివృద్ధి ఇలాంటి ఫేక్ వీడియోలను సులభంగా చేస్తున్నారని, ఈ తరహా వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఏఐ వీడియోలను గుర్తించేందుకు.. వీడియోలో స్పీకర్ పెదవుల కదలిక లేదా వారు మాట్లాడే తీరు గమనించాలని తెలిపింది. అలాగే వీడియోలో తేదీ, నేపథ్యం, లోగో సరిపోల్చుకోవాలని తెలిపింది.
**బీఎస్ఈ పేరిట ఫేక్ వీడియోలు :** భారత ప్రభుత్వ అధికారిక వెబ్ సైట్లు ఎప్పుడూ . తో ముగుస్తాయని పీఐబీ తెలిపింది. ఈ లింక్ పై క్లిక్ చేయండి అని వచ్చే వీడియోలపై అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇటీవల బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ అధికారుల ఫొటోలను ఫేక్ ఐడీలను క్రియేట్ చేసి పెట్టుబడిదారులను తప్పుదారి పట్టించే ఫేక్ వీడియోలని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ తెలిపింది. స్టాక్స్, షేర్ మార్కెట్ లో పెట్టుబడులపై వచ్చే ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.



# ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం

## మహాఘట్ బంధన్ మేనిఫెస్టో విడుదల

పట్నా : బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు, మహా కూటమి శుక్రవారం తన ఉమ్మడి మేనిఫెస్టోను విడుదల చేసింది. దీనికి "బీహార్ కా తేజస్వి ప్రణబ్" అని పేరు పెట్టారు. తేజస్వి యాదవ్ నాయకత్వంలో విడుదల చేసిన ఈ మానిఫెస్టోలో, ఉపాధి, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తామని మహా కూటమి హామీ ఇచ్చింది. ఈ మేనిఫెస్టో కేవలం ఎన్నికల వాగ్దానాలు మాత్రమే కాదని, బీహార్ పునర్నిర్మాణానికి ఒక బ్లూప్రింట్ అని మహా కూటమి పేర్కొంది.
ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్, కాంగ్రెస్కు చెందిన పవన్ ఖేరా, ముఖేష్ సాహ్ని, వామపక్షాల ప్రతినిధులు, ఇతర మిత్రదేశాల నాయకులు మ్యానిఫెస్టో విడుదల కార్యక్రమంలో వేదికపై పాల్గొన్నారు. తేజస్వి యాదవ్ మాట్లాడుతూ, "ఇది మా మ్యానిఫెస్టో మాత్రమే కాదు, బీహార్ ప్రజల ప్రతిజ్ఞ. ఈ రాష్ట్రాన్ని నిరుద్యోగం, వలసలు, అవినీతి నుండి విముక్తి చేస్తాము" అని అన్నారు. గత రెండు దశాబ్దాలుగా నితీష్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పాలనా వైఫల్యం, అవినీతి, పెరుగుతున్న నిరుద్యోగానికి కారణమని తీర్మానం ఆరోపించింది.
ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం : ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన 20 రోజుల్లోపు ప్రతి కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించే చట్టాన్ని ప్రవేశపెడతామని అఖిల భారత కూటమి హామీ ఇచ్చింది. ఉద్యోగాలను అందించే ప్రక్రియ 20 నెలల్లోపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.
మహిళల కోసం 'మై-బెహిన్ మాన్ యోజన' : డిసెంబర్ 1 నుండి మహిళలు నెలకు రూ. 2,500 ఆర్థిక సహాయం పొందుతారు. వారు ఐదు సంవత్సరాలలో సంవత్సరానికి మొత్తం రూ. 30,000 అందుకుంటారు. కుమార్తెల కోసం " బేటీ పథకం, తల్లుల కోసం పథకం ప్రకటించారు.
**కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ :** కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేస్తారు. జీవికా దీదీస్ ప్రభుత్వ ఉద్యోగి హోదా రూ. 30,000 జీతం పొందుతారు.
పాత పెన్షన్ పథకం తిరిగి చెల్లింపు:రాష్ట్రంలో (పాత పెన్షన్ పథకం)ని తిరిగి అమలు చేస్తామని హామీ ఇచ్చారు.
**ఉచిత విద్యుత్, పెన్షన్:** ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లభిస్తుంది. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు వరుసగా రూ. 1,500, రూ. 3,000 నెలవారీ పెన్షన్.
**విద్య, ఉపాధిపై ప్రాధాన్యత:** ప్రతి సబ్డివిజన్లో మహిళా కళాశాలలు, 136 బ్లాక్లలో కొత్త డిగ్రీ కళాశాలలను ప్రకటించారు. పోటీ పరీక్షలకు దరఖాస్తు ఫీజులను తొలగించడం, విద్యార్థుల పరీక్షా కేంద్రాలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వంటి వాగ్దానాలు కూడా ఇందులో ఉన్నాయి.రైతులకు కనీస మద్దతు ధర హామీ కనీస మద్దతు ధరకు అన్ని పంటల కొనుగోలుకు హామీ ఇచ్చారు.
ఆరోగ్య రక్షణ:ప్రతి వ్యక్తికి రూ. 25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా లభిస్తుంది.
ఎన్ ఎం ఆర్ ఈ జిఏ, రిజర్వేషన్ విస్తరణ:ఎన్ ఎం ఆర్ ఈ జిఏ వేతనాలను రూ. 255 నుండి రూ. 300కి పెంచుతున్నట్లు, పని దినాల సంఖ్యను 100 నుండి 200కి పెంచుతున్నట్లు ప్రకటించారు. ఓబిసి, ఎస్ సీ / ఎఎస్టి వర్గాలకు రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని, వాటిని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కూడా ఇది ప్రతిపాదించింది.
**జీరో టాలరెన్స్ పాలసీ:** నేరాలు, అవినీతికి వ్యతిరేకంగా జీరో-టాలరెన్స్ విధానాన్ని ప్రకటించింది.
**మైనారిటీ, వక్ఫ్ ఆస్తి రక్షణ:** వక్ఫ్ సవరణ బిల్లుపై తాత్కాలిక నిషేధం. బోధగయలోని బౌద్ధ దేవాలయాల నిర్వహణను కూడా బౌద్ధ అప్పగిస్తున్నట్లు ప్రకటించారు.

# మీ సీఎం అభ్యర్థి ఎవరో చెప్పండి'

## ఎన్డీఏపై విపక్ష సీఎం అభ్యర్థి తేజస్వీ విమర్శనాస్త్రాలు

పట్నా : బిహార్ ఎన్నికల్లో సీఎం అభ్యర్థి ఎవరో ప్రకటించాలని ఎన్డీఏ కూటమిని రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) అగ్రనేత తేజస్వీ యాదవ్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో మహాగఠ్బంధన్ ప్రకటించిందని, ఇక ఆ విషయంపై క్లారిటీ ఇవ్వాల్సిన బాధ్యత ఎన్డీఏ కూటమిపై ఉందన్నారు. మంగళవారం రోజు పట్నా నగరం వేదికగా 'తేజస్వీ ప్రణ్ పత్ర' పేరుతో ఆర్జేడీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తామని విలేకరులకు తేజస్వీ తెలిపారు. రానున్న ఐదేళ్లలో బిహార్లో ఏయే పనులు చేయబోతున్నామనే వివరాలన్నీ 'తేజస్వీ ప్రణ్ పత్ర'లో ఉన్నాయన్నారు. విపక్ష ఇండియా కూటమిపై తప్పుడు ఆరోపణలు చేయడాన్ని ఆపి, అజెండా, విజన్ ఏమిటో చెప్పాలని ఎన్డీఏ కూటమిని ఆయన కోరారు.
**'మాకు విజన్ ఉంది- మీకు ఉందా?'**
'వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో ఏయే పథకాలను అమలు చేయబోతున్నారో ఎన్డీఏ కూటమి చెప్పాలి. రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తారో ప్రజలకు క్లారిటీ ఇవ్వాలి. 'తేజస్వీ ప్రణ్ పత్ర' రూపంలో మేం బిహార్ కోసం ఒక రోడ్ మ్యాప్ను సిద్ధం చేశాం. ఒక స్పష్టమైన విజన్తో మేం ఉన్నాం. బిహార్ను నంబర్ 1 రాష్ట్రంగా మార్చేందుకు ఏమేం చేయాలనే దానిపై మాకు క్లారిటీ ఉంది. కానీ ఎన్డీఏ కూటమి నేతలు కేవలం నెగెటివ్ అంశాలనే మాట్లాడుతుంటారు. మా నేతలను విమర్శించడమే వాళ్ల పనిగా మారింది' అని తేజస్వీ యాదవ్ తెలిపారు.
**ఛఠ్ పండుగ స్పెషల్ రైళ్ల సంగతేమైంది?**
'ఛఠ్ పూజల వేళ బిహార్కు చెందిన ఎంతోమంది రైల్వే ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారు. ఇబ్బందులు పడ్డారు. ఛఠ్ పండుగ కోసం 12వేల స్పెషల్ రైళ్లను నడుపుతామని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. కానీ బిహారీ సోదరులు, సోదరీమణులంతా రైళ్లలో కిక్కిరిసి ప్రయాణించాల్సి వచ్చింది. మరి స్పెషల్ రైళ్ల సంగతేమైంది? ఈ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని ప్రభుత్వాన్ని మార్చాలని ప్రజలు డిసైడ్ అయ్యారు. రాష్ట్ర ప్రజలంతా మార్పును కోరుకుంటున్నారు. మా పర్యటనల్లో ఇదే విషయాన్ని గుర్తించాం. ఛఠ్ పండుగ కోసం తిరిగొచ్చిన వలస కార్మికులు, రాష్ట్రంలోని అధ్వాన పరిస్థితులను చూసి ఆవేదనకు గురవుతున్నారు' అని తేజస్వీ వ్యాఖ్యానించారు.
**అక్టోబరు 19, 23 తేదీల్లో కీలక ప్రకటనలు :** తాజాగా అక్టోబరు 19న కేంద్ర మంత్రి, లోక్ జనశక్తి పార్టీ అధినేత చిరాగ్ పాశ్వాన్ కీలక ప్రకటన చేశారు. ఎన్డీఏ కూటమి సీఎం అభ్యర్థిగా నీతీశ్ కుమార్ ఉంటారని, ఆయనకు తన మద్దతు ఉంటుందని వెల్లడించారు. ఎన్నికయ్యే ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలంతా మరోసారి నీతీశ్నే సీఎంగా ఎన్నుకుంటారని స్పష్టం చేశారు. తమ సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్,



డిప్యూటీ సీఎం అభ్యర్థి ముకేశ్ సహానీ అని అక్టోబరు 23న విపక్ష ఇండియా కూటమి ప్రకటించింది.సామాజిక సమీకరణాలకు విపక్ష కూటమి ప్రాధాన్యత
బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ ఎన్డీఏ, ఇండియా కూటముల మధ్యే జరుగుతోంది. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్కు చెందిన జన్ సురాజ్ పార్టీ కూడా ఎన్నికల బరిలో ఉంది. నవంబరు 6, 11 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది. బిహార్ ఓటర్ల తీర్పు ఏమిటి అనేది నవంబరు 14న తెలిసిపోతుంది. విపక్ష ఇండియా కూటమిలో మెజారిటీ స్థానాల్లో ఆర్జేడీ పోటీ చేస్తోంది. అందుకే ఈ కూటమి నుంచి సీఎం అభ్యర్థిగా తేజస్వీ యాదవ్ను ప్రకటించారు. ఈ కూటమిలో అత్యధిక సీట్లను పొందిన రెండో పార్టీగా కాంగ్రెస్ ఉంది. అయినప్పటికీ డిప్యూటీ సీఎం అభ్యర్థిత్వాన్ని వికాస్ శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) అధినేత ముకేశ్ సహానీ పొందడం గమనార్హం. సామాజిక సమీకరణాల కోసమే ఇండియా కూటమి ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలుస్తోంది.

# ప్రశాంత్‌కిశోర్‌కు ఈసీ నోటీసులు



పట్నా : బీహార్ ఎన్నికల వేళ ఈసీ నకిలీ ఓటర్లపై చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్కు ఎన్నికల కమిషన్ నోటీసులు జారీ చేసింది. పశ్చిమ బెంగాల్, బిహార్ రాష్ట్రాల్లో ఆయనకు రెండు ఓటరు ఐడీలు ఉన్నట్లు గుర్తించడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. ఈ విషయంపై మూడు రోజుల్లో స్పందనను తెలియజేయాలని పీకేకు సూచించింది. త్వరలో జరగనున్న బిహార్ ఎన్నికల్లో పీకే పార్టీ పోటీచేయనున్న నేపథ్యంలో ఈసీ చర్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఎన్నికల అధికారులు వెల్లడించిన అధికారిక రికార్డుల ప్రకారం..ప్రశాంత్ కిశోర్కు పశ్చిమ బెంగాల్ని కాళీఘాట్ రోడ్లో ఓటరు ఐడీ ఉంది. ఇది తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం చిరునామా. 2021 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇక్కడి నుంచే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పోటీ చేశారు. అప్పట్లో పీకే టీఎంసీ పార్టీకి రాజకీయ సలహాదారుగా పనిచేశారు. బిహార్లోని తన స్వస్థలం కార్గహర్ నియోజకవర్గంలోనూ పీకే ఓటరుగా నమోదయ్యి ఉన్నారు.
స్పందించిన జన్ సురాజ్ పార్టీ : ప్రశాంత్ కిశోర్కు ఈసీ నోటీసులపై జన్ సురాజ్ పార్టీ ప్రతినిధి కుమార్ సౌరభ్ సింగ్ స్పందిస్తూ..ఇది ఎన్నికల సంఘం తప్పిదమేనని అన్నారు. ఓటరు కార్డుల జారీ విషయంలో సక్రమంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఈసీకి ఉందని పేర్కొన్నారు. ప్రశాంత్ కిశోర్ వంటి ప్రముఖుల విషయంలో తప్పులు చేసిన ఎన్నికల సంఘం ఇక సామాన్యుల విషయాల్లో ఎలా వ్యవహరిస్తుందో అన్నది తెలిసిన విషయమేనన్నారు.



# ట్రంప్‌కు షాకిచ్చిన పుతిన్

● అణ్వాయుధాల తయారీ చట్టంపై సంతకం చేసిన రష్యాఅధ్యక్షుడు ● అమెరికాకు మొదలైన అణు టెన్షన్..!
● పుతిన్ తీరుపై భగ్గుమన్న ట్రంప్

మాస్కో: ఉక్రెయిన్తో యుద్ధం విషయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ వ్యవహరిస్తోన్న తీరుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహంగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ పరిణామాల వేళ అమెరికాకు పుతిన్ గట్టి షాకిచ్చారు. అగ్రరాజ్యంతో ఉన్న ప్లుటోనియం ఒప్పందాన్ని రద్దు చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన చట్టంపై పుతిన్ తాజాగా సంతకం చేశారు. దీంతో మళ్లీ అణు టెన్షన్ మొదలైనట్లయ్యింది.అమెరికా, రష్యా ల మధ్య 2000 సంవత్సరంలో ది ప్లుటోనియం మేనేజ్మెంట్ అండ్ డిస్పోజిషన్ అగ్రిమెంట్ కుదిరింది. 2010లో దీన్ని సవరించారు. ఈ ఒప్పందం ప్రకారం.. ప్రచ్ఛన్నయుద్ధం తర్వాత తమ వద్ద నిల్వ ఉన్న 34 మెట్రిక్ టన్నుల ప్లుటోనియంను అణ్వాయుధాల తయారీకి కాకుండా.. పౌర అణు విద్యుత్ కోసం వినియోగించేలా నిర్ణయించారు. ఈ ఒప్పందంతో దాదాపు 17 వేల అణ్వాయుధాల తయారుకాకుండా అడ్డుకున్నట్లు అవుతుందని అప్పట్లో అమెరికా అధికారులు అంచనా వేశారు.అయితే, 2016లో నాటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా సమయంలో అగ్రరాజ్యంతో రష్యా సంబంధాలు దెబ్బతిన్నాయి. దీంతో ఈ ఒప్పందం అమలును పుతిన్ నిలిపివేశారు. తాజాగా ఈ అగ్రిమెంట్ను పూర్తిగా రద్దు చేసుకుంటూ చట్టంపై సంతకం చేశారు. ఉక్రెయిన్తో యుద్ధం వేళ.. ఈ పరిణామం చర్చనీయాంశంగా మారింది. దీంతో రష్యా మళ్లీ అణ్వాయుధ తయారీని వేగవంతం చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి.
**మాతో ఆటలొద్దు:** ట్రంప్ ఇదిలా ఉండగా.. ఇటీవల రష్యా అణుశక్తితో నడిచే 'బురెవెస్ట్నిక్' క్రూజ్ క్షిపణిని పరీక్షించిన సంగతి తెలిసిందే. దీనిపై ట్రంప్ తాజాగా స్పందిస్తూ పుతిన్ చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్షిపణి ప్రయోగం తగదని, యుద్ధాన్ని ముగించడంపై రష్యా దృష్టిపెట్టాలన్నారు. "ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన మా అణు జలాంతర్గాములు రష్యా తీరానికి దగ్గర్లోనే ఉన్నాయని వాళ్లకు తెలుసు. మాతో ఆటలాడొద్దు. మేం కూడా ఎవరితోనూ గొడవలు పెట్టుకోవాలనుకోవట్లేదు. ఒక్క వారంలో ముగించాల్సిన యుద్ధాన్ని పుతిన్ తన చర్యలతో నాలుగో సంవత్సరానికి తీసుకొస్తున్నారు. ఇప్పటికైనా క్షిపణి పరీక్షలు ఆపి.. యుద్ధం ముగించడంపై దృష్టిపెట్టాలి" అని ట్రంప్ సూచించారు.ఈ 'బురెవెస్ట్నిక్' క్రూజ్ క్షిపణి.. పరీక్షల సమయంలో 15 గంటల పాటు గాల్లోనే ఉందని, 14వేల కిలోమీటర్లు ప్రయాణించింది. అత్యంత కచ్చితత్వంతో ఎంత దూరంలో ఉన్న లక్ష్యాన్నైనా ఛేదించగల సామర్థ్యం దీని సొంతమని రష్యా సైన్యంలోని చీఫ్ ఆఫ్ స్టాఫ్ వారెలీ గెరాసిమోవ్ పేర్కొన్నారు. దీని మోహరింపునకు అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని సైనికాధికారులను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆదేశించారు.

# ఆరెస్సెస్ ఆంక్షల కొరడాపై స్టే

## సిద్ధూ సర్కార్‌కు కర్నాటక హైకోర్టు ఎదురుదెబ్బ

బెంగళూరు: రాష్ట్రీయ స్వయం సేవక్ (ఆరెస్సెస్) కార్యకలాపాలకు సంబంధించిన వ్యవహారంలో కర్ణాటకలోని సిద్ధరామయ్య ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆరెస్సెస్ కార్యకలాపాలకు ముందస్తు అనుమతిని తప్పనిసరి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై కర్ణాటక హైకోర్టు మంగళవారం మధ్యంతర స్టే విధించింది. దీనిపై తదుపరి విచారణను హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ నవంబరు 17వ తేదీకి వాయిదా వేసింది.ఏవైనా ప్రైవేటు సంస్థలు లేదా సంఘాలు తమ కార్యకలాపాల కోసం.. ప్రభుత్వ మైదానాలు, రహదారులు, బహిరంగ ప్రదేశాలు, విద్యాసంస్థల ఆవరణలను వినియోగించుకోవాలని అనుకుంటే.. తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని అక్టోబరు 18న కర్ణాటక ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎవరైనా దీన్ని ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం అన్ని జిల్లాల యంత్రాంగాలను ఆదేశించింది.
రాజకీయం.. ఓ రంగులరాట్నం : సంఘ్ ఏర్పడి వందేళ్లయిన నేపథ్యంలో భారీస్థాయిలో కవాతులు నిర్వహించేందుకు రాష్ట్ర భాజపా నాయకులు సిద్ధమైన వేళ ఈ ఉత్తర్వులు రావడంతో దీనిపై తీవ్ర వివాదం నెలకొంది. రాష్ట్రంలో ఆరెస్సెస్ను నిషేధించడమే లక్ష్యంగా సిద్ధూ సర్కారు ఈ నిర్ణయం తీసుకుందని భాజపా నేతలు ఆరోపించారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఓ సంస్థ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రైవేటు సంస్థల హక్కులను ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని పిటిషన్లో ఆరోపించింది.

# ఎన్నికల వేళ వివాదంలో ప్రశాంత్ కిశోర్

● బిహార్, బంగాల్ రాష్ట్రాల్లో ఓటు హక్కు , టీఎంసీ కార్యాలయం చిరునామాతో ఓటరు ఐడీ

పట్నా : బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ వివాదంలో చిక్కుకున్నారు. రెండు రాష్ట్రాల్లో ఓటు హక్కు ఉందని ఎన్నికల అధికారి తెలిపడంతో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. బిహార్, బంగాల్ రాష్ట్రాల్ల ఓటరు జాబితాల్లో రెండింటిలోనూ ఆయన పేరు నమోదు అయ్యిందని ఎన్నికల అధికారి పేర్కొన్నారు.అధికారిక రికార్డుల ప్రకారం, ప్రశాంత్ కిశోర్ పేరు కోల్కతాలోని భవానీపూర్ నియోజకవర్గంలో 121 కాళీఘాట్ రోడు చిరుమానామాతో నమోదై ఉంది. ఇది తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం చిరునామా. అలాగే బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించే నియోజక వర్గం కూడా ఇదే. ప్రశాంత్ కిశోర్ ఓటు వేయాల్సిన కేంద్రం బి.రణిశంకరి లేన్లోని సెంట్ హెలెన్ స్కూల్ అని ఎన్నికల అధికారి పేర్కొన్నారు. 2021లో జరిగిన బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ తృణమూర్ కాంగ్రెస్కు రాజకీయ సలహాదారుడిగా పని చేశారు.
**బిహార్లోనూ ఓటరుగా నమోదు**
ఇదే సమయంలో, ప్రశాంత్ కిశోర్ పేరు బీహార్ రాష్ట్రం రోహ్తాస్ జిల్లాలోని కార్గహార్ అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా నమోదు అయింది. అది ససారం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఉంది. పోలింగ్ కేంద్రం కోనార్లోని మాధ్య విద్యాలయ అని అధికారి తెలిపారు. 1950లోని ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 17 ప్రకారం ఒక వ్యక్తి ఒకకంటే ఎక్కువ నియోజకవర్గాల్లో ఓటరుగా నమోదు కావడం చట్టవిరుద్ధమని ఎన్నికల అధికారి తెలిపారు. అదేవిధంగా, సెక్షన్ 18 ప్రకారం, ఒకే నియోజకవర్గంలో బహుళ పేర్లతో నమోదు చేయడాన్ని కూడా నిషేధిస్తుందని చెప్పారు. ఎవరైనా తమ నివాసం మార్చుకున్నప్పుడు, ఫారమ్ 8 ద్వారా ఓటరు రికార్డులను మార్చడం తప్పనిసరి అని ఆయన తెలిపారు.దేశవ్యాప్తంగా



ఓటరు జాబితాల్లో నకిలీ, పేర్లు పునరావృత కావడం వంటి సమస్యలు ఉన్నట్లు ఎన్నికల కమిషన్ అంగీకరించింది. దీనిని దృష్టిలో ఉంచుకుని సమగ్ర ఓటర్ల జాబితా సవరణను ప్రారంభించింది. మొదటగా ఈ ప్రక్రియలో బిహార్లో చేపట్టింది. సెప్టెంబర్ 30న విడుదల చేసి ఓటరు జాబితాలో ఏకంగా 68.66 లక్షల పేర్లు తొలగించింది. అందులో సుమారు 7 లక్షల మందికి రెండు చోట్ల ఓట్ల ఉన్న .



"మీ జీవితం మీ కళ. "దీన్ని ఉద్దేశ్యంతో సృష్టించండి."
- ఎల్లే లూనా



"మీరు వెతుకుతున్న శక్తి మీరు జీవించే కళ."
- యోకో ఒనో



"మీరు వెతుకుతున్నది బయట లేదు. అది మీరే."
- బైరాన్ కేటీ



# కరీంనగర్ పార్లమెంట్ ముఖచిత్రం

# అభివృద్ధి అంతంతే...!!!



కరీంనగర్ లోకసభ పరిధిలో రాజకీయ, అభివృద్ధి పరిస్థితులు గత కొన్ని నెలలుగా అనిశ్చితి పరిస్థితిలో ఉన్నాయి. ఒకప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు ఇప్పుడు ప్రాధాన్యత లేకపోవడంతో కార్యకర్తల్లో నిరుత్సాహం నెలకొంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ సీట్లలో కాంగ్రెస్ నాలుగు స్థానాలు, బిఆర్ఎస్ మూడు స్థానాలలో గెలుపొందింది. బీజేపీ పార్టీ ప్రాతినిధ్యం లేకపోయింది. తరువాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అనూహ్యంగా ప్రజలు బిజెపి పార్టీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు పట్టం కట్టారు. బిఆర్ఎస్ వ్యతిరేక ఓటు అధికార కాంగ్రెస్ పార్టీకి కాకుండా జాతీయస్థాయిలో కీలకంగా మారిన బిజెపికి మళ్ళాయి.దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బండి సంజయ్ కుమార్ రెండవసారి పార్లమెంట్ సభ్యునిగా ఎన్నుకోబడ్డారు .మొత్తంగా చూస్తే...బండి సంజయ్ కేంద్ర మంత్రిగా ఉన్నా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి పనులు మందగించాయి.రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలో బీజేపీ పాలన ఈ ద్వంద్వ పరిస్థితుల్లో పార్టీల మధ్య రాజకీయ పగలే అభివృద్ధి ఆటంకానికి కారణమైందనే అభిప్రాయం ప్రజల్లో ఉంది.ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఒకప్పుడు తెలంగాణ రాజకీయాల కేంద్రబిందువుగా ఉండగా, ఇప్పుడు వర్గపోట్లు, నాయకుల అంతర్గత తగాదాలు, ఇన్చార్జ్ లేమి కారణంగా రాజకీయంగా ప్రభావం కోల్పోతుంది.ఎంపీ, స్థానిక ఎమ్మెల్యేల మధ్య సహకారం లేకపోవడం.. పార్టీ లో అంతర్గత ఘర్షణలు.... ప్రత్యేక నిధులు లేమి, కేంద్ర పథకాల అమలు మాత్రమే... ఇన్చార్జ్‌లు లేకుండా కొన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వ పథకాల అమలు విఫలంగా జరగడం....ప్రస్తుత పరిస్థితిని తక్షణమే సరిచేయకపోతే, పార్టీ పరిస్థితి, స్థానిక ప్రజల నమ్మకం, నియోజకవర్గ అభివృద్ధి ప్రభావితమవ్వచ్చు.

- బోనాల వెంకటేష్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో

## కరీంనగర్ (జనరల్) – గంగుల కమలాకర్



కరీంనగర్ నియోజకవర్గం నుండి నాలుగోసారి గెలిచిన గంగుల కమలాకర్, మాజీ మంత్రిగా ఉన్నప్పటికీ ప్రస్తుతం ప్రోటోకాల్ స్థాయిలోనే ఎమ్మెల్యేగా పరిమితమయ్యారు. అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. ఎంపీగా ఉన్న బండి సంజయ్ సహకారం లేకపోవడంతో స్థానికంగా కొత్త పనులు జరగడం లేదు. మరోవైపు కాంగ్రెస్ ఇన్చార్జి లేకపోవడంతో ప్రభుత్వ పథకాల అమలులో కూడా జాప్యం కనిపిస్తోంది.ప్రభుత్వ పథకాల అమలు మాత్రమే, ప్రత్యేక నిధుల ద్వారా అభివృద్ధి పనులు రాకపోవడం ప్రధాన సమస్య... కరీంనగర్ ఎమ్మెల్యేగా గంగుల కమలాకర్ గత నాలుగు పర్యాయాలు వరుసగా గెలిచారు. ఆయనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్వల్ప తేడాతో ఓడిపోయారు. ఒకప్పుడు అధికార పార్టీలో మంత్రిగా ఉన్న కమలాకర్ నేడు అధికారం లేకపోయేసరికి నియోజక వర్గంలో అభివృద్ధి కుంటుపడింది. అదేవిధంగా కాంగ్రెస్ అభ్యర్థి అయిన పురమళ్ళ శ్రీనివాసును పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్నందున కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసింది.






## హుస్నాబాద్ (జనరల్) – పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ ఉమ్మడి జిల్లాకు మంత్రి అయినప్పటికీ, ఆయన ప్రభావం తన నియోజకవర్గానికే పరిమితం అయింది. ఉమ్మడి జిల్లాలోని మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్‌ల మధ్య తగాదాలు, విమర్శల వాతావరణం నెలకొంది. బండి సంజయ్ కేంద్ర మంత్రిగా ఉన్నా ఈ ప్రాంతంలో బీజేపీ ఇన్చార్జి లేకపోవడం పార్టీకి దెబ్బ తగిలించింది. ప్రస్తుత ఎమ్మెల్యే పర్యవేక్షణలో అభివృద్ధి పనులు మోస్తరు స్థాయిలో కొనసాగుతున్నాయి. హుస్నాబాద్ నియోజకవర్గంలో కరీంనగర్ నుండి వలస వచ్చిన పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ తరఫున టికెట్ పొంది గత రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్న ఓడితల సతీష్ బాబుపై విజయం సాధించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన ప్రవీణ్ రెడ్డి టికెట్ ఆశించిన రాకపోవడంతో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. ఇక్కడ మంత్రి ప్రభాకర్ అన్ని తానే నియోజవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. బిజెపి నుండి పోటీ చేసిన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తిరిగి తన సొంత గూడు అయిన కాంగ్రెస్ లో చేరడంతో ఇక్కడ బిజెపి పార్టీకి ఇన్చార్జి లేక పార్టీ వ్యవహారాలు జరగడం లేదు.

## మానకొండూర్ (ఎస్సీ)– కవ్వంపల్లి సత్యనారాయణ



మానకొండూరు నుండి మొదటిసారి గెలిచిన కవ్వంపల్లి సత్యనారాయణ (కాంగ్రెస్) స్థానికంగా అభివృద్ధి పనుల్లో విస్మరించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో వ్యక్తిగత విభేదాలు బయటపడ్డాయి. ప్రత్యేక నిధులు లేకపోవడం,ఎంపీ నిధులు రాకపోవడం, అభివృద్ధి పనులు ప్రతికూల స్థితిలో ఉన్నాయి.ప్రజల్లో అభివృద్ధిపై మిశ్రమ స్పందన నెలకొని ఉంది.మానకొండూరు నియోజకవర్గం నుండి గత రెండు పర్యాయాలుగా రసమయి బాలకిషన్ ఎమ్మెల్యేగా గెలుపొందినారు.అదే విధంగా సాంస్కృతిక సారథి చైర్మన్గా పనిచేశారు. గతంలో జరిగిన అంతగా అభివృద్ధి పనులు ఇక్కడ జరగకపోవడం గమనించాల్సిన విషయం. బిజెపి నుండి పోటీ చేసిన ఆరెపల్లి మోహన్ తిరిగి తన సొంత గూడు అయినా కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఇక్కడ కూడా బిజెపి పార్టీకి ఇన్చార్జి లేక కార్యకర్తలకు దిశా నిర్దేశం కరువైంది.

## చొప్పదండి (ఎస్సీ) – మేడిపల్లి సత్యం



చొప్పదండి నియోజకవర్గం రాజకీయంగా ఎల్లప్పుడూ చురుకైన ప్రాంతం. ప్రస్తుత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం (కాంగ్రెస్) మొదటి సారి గెలిచి అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నారు.తన ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు విస్తృతంగా అమలవుతున్నాయి. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు కూడా ఈ నియోజకవర్గంలో తమ బలాన్ని పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి.ప్రభుత్వ పథకాల ద్వారానే కొంత అభివృద్ధి కనిపిస్తున్నా, పెద్ద ప్రాజెక్టులు ఎక్కడా లేవు.చొప్పదండి నియోజకవర్గం నుండి గత అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే సుంకర రవిశంకర్ పై మేడిపల్లి సత్యం విజయం సాధించారు. గత ప్రభుత్వంలో జరిగిన దానికంటే ఈ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు చాలావరకు జరగడం లేదు. ఇక్కడ బిజెపి నుండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ పోటీ చేసి ఓడిపోయింది. ఇక్కడ కూడా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక దృష్టి పెట్టలేకపోవడంతో అభివృద్ధి జరగక బీజేపీ పార్టీ కూడా అనుకున్న మేర పుంజుకోవడం లేదు.

## హుజూరాబాద్ (జనరల్) – పాడి కౌశిక్ రెడ్డి



హుజురాబాద్ నియోజకవర్గం నుండి బి ఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి విజయం సాధించారు. బీజేపీ తరఫున ఈటల రాజేందర్ పోటీ చేసి ఓడిపోయారు. తరువాత మల్కాజ్‌గిరి ఎంపీగా గెలిచిన ఈటల, ప్రస్తుతం బండి సంజయ్‌తో వర్గపోరులో ఉన్నారు. ఇరువురి మధ్య బహిరంగ ఆరోపణలు, ఘర్షణలు బీజేపీని తీవ్రంగా బలహీనపరిచాయి. బండి సంజయ్, ఈటల రాజేందర్ మధ్య ఘర్షణ వాతావరణం పార్టీ కార్యకర్తలను అయోమయ స్థితిలో ఉంచింది. స్థానిక సంస్థల ఎన్నికలలో ఈ ఘర్షణ ప్రభావం చూపవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.హుజరాబాద్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి గత కొన్ని పర్యాలుగా ఏక దాటిగా విజయం సాధిస్తున్న ఈటల రాజేందర్ ను ఓడించి గెలుపు జెండా ఎగరవేశారు. హుజరాబాద్ గడ్డ ఈటల అడ్డ అన్న నానుడిని తుడిచివేసి తనదైన ముద్రవేశాడు .ఇక్కడ అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణవ్ రావు చెప్పుకోదగ్గ ప్రభావం లేకపోవడంతో నియోజకవర్గంలో అభివృద్ధి ఫలాలు ప్రజలకు ఆశించిన మేర అందడం లేదు.

## సిరిసిల్ల (జనరల్)– కల్వకుంట్ల తారక రామారావు



రాజకీయ పరంగా కీలకమైన సిరిసిల్ల నియోజకవర్గం రాష్ట్రంలో ఎప్పుడూ చర్చనీయాంశంగా ఉంటుంది. నియోజకవర్గంలో మాజీ మంత్రి కేటీఆర్ ఇంకా ప్రభావం కొనసాగిస్తున్నారు. ఇక్కడ కూడా ప్రభుత్వ పథకాల అమలే ప్రధానమై, ఎంపీ నిధులు లేదా కేంద్ర ప్రాజెక్టులు ఏవీ కనిపించడం లేదు.నియోజకవర్గంలో గత ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుంది తప్ప ప్రస్తుత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి పనులు ముందుకు వెళ్లడం లేదు.సిరిసిల్ల నియోజక వర్గంలో కేటీఆర్ విజయ పరంపర కొనసాగుతోంది .ఇక్కడ కాంగ్రెస్ పార్టీ నుండి కేకే మహేందర్ ఏకాదటిగా పోటీ చేస్తున్నారు. అయినా కూడా అతను కేటీఆర్ ను ఓడించలేకపోతున్నారు. గతంలో జరిగిన అభివృద్ధి పనులు తప్ప ప్రస్తుత ప్రభుత్వంలో ఇన్చార్జి ఉన్న కేకే మహేందర్ అభివృద్ధిని చూపించలేక పోతున్నారు. బిజెపి నుండి రాణి రుద్రమ పోటీ చేశారు. ఈమె కేవలం ఎన్నికల వరకు మాత్రమే నియోజవర్గంలో పనిచేశారు. ఇక్కడ కూడా కేంద్ర మంత్రి దృష్టి పెట్టలేక పోవడంతో పార్టీ ఉనికి లేకుండా పోతుంది.

## వేములవాడ (జనరల్) – ఆది శ్రీనివాస్



వేములవాడ నియోజకవర్గం నుండి ఆది శ్రీనివాస్ (కాంగ్రెస్) మొదటిసారి గెలిచారు. వ్యక్తిగత పరిచయాలతో కొంతమేర నియోజకవర్గానికి నిధులు సమకూరుస్తున్నారు. వేములవాడ నియో జకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు మోస్తరు స్థాయిలో కొనసాగు తున్నాయి. ప్రస్తుత ఎమ్మెల్యే పర్యవేక్షణలో దేవస్థానం అభివృద్ధి, రోడ్ల విస్తరణ వంటి పలు పనులు జరుగుతున్నాయి. ప్రజల్లో అభివృద్ధిపై మిశ్రమ స్పందన నెలకొని ఉండగా, యువత ఉపాధి అవకాశాలు , గ్రామీణ రహదారుల సమస్యలు ప్రధాన చర్చాంశాలుగా మారాయి. వేములవాడ నియోజకవర్గం నుండి గత నాలుగు సార్లు ఎమ్మెల్యేగా చెన్నమనేని రమేష్ బాబు గెలుపొందారు. అయితే అతనిపై పౌరసత్వ అభియోగం ఉండడంతో సుప్రీం కోర్టు అతని పౌరసత్వం రద్దు చేసింది. దీంతో గత కొద్ది సంవత్సరాలుగా బిఆర్ఎస్ కంచుకోట అయిన వేములవాడలో పార్టీ తరఫున చల్మెడ ఆనందరావు పోటీ చేశారు. స్థానికుడైన ఆది శ్రీనివాసును ప్రజలు బ్రహ్మరథం పట్టి విజయం చేకూర్చారు. ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నుండి ఏకధాటిగా పోటీ చేసి ఈ ఎన్నికల్లో విజయం సాధించారు. ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి అతనికి రాష్ట్ర విప్‌గా అవకాశం కల్పించింది.

### ప్రజల ఆశీర్వాదంతో జూబ్లీహిల్స్‌లో

# ఎంఐఎంతో కలిసి పనిచేస్తున్న కాంగ్రెస్‌ను ఓడిస్తాం

- భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని గెలిపిస్తాం
- టిఆర్ఎస్‌ను సైతం ఓడిస్తాం
- జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని మురికి కూపంలా తయారు చేశారు
- జూబ్లీహిల్స్ చుట్టుపక్కల నియోజకవర్గాల్లో అభివృద్ధి చేశారు
- జూబ్లీహిల్స్‌లో ఎటు చూసినా దుర్గంధపూరిత వాతావరణం
- సమస్యలకు నిలయం జూబ్లీహిల్స్ నియోజకవర్గం
- కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రజల ఆశీర్వాదంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జరుగుతున్న ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని గెలిపిస్తామని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ పాదయాత్ర నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం పేరు గొప్ప తీరు దిబ్బలా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం చుట్టుపక్కల గల నియోజకవర్గాలైన సనత్ నగర్, ఖైరతాబాద్, కూకట్ పల్లి ఇలాంటి నియోజకవర్గాలు ఎంతగానో అభివృద్ధి చెందాయని జూబ్లీహిల్స్ లో మాత్రం గత ప్రభుత్వం అభివృద్ధిని చేయకపోగా ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో వెనుక వేశారని విమర్శించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం అని చెత్తకుప్పలకు కేంద్రంగా మారడంతో పాటు డ్రైనేజీ, ట్రాఫిక్ సమస్య, రోడ్లు వేయకపోవడం లాంటి సమస్యలతో పాటు తాగునీటి సమస్య సైతం విలయతాండవం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీగా తోపాటు రాష్ట్ర ప్రజలకు మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు పెళ్లి చేసుకునే ఆడపిల్లలకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారు. అప్పటినుండి ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ పేద మహిళలక పెళ్లిళ్లు జరగలేదని ప్రశ్నించారు. అధికార కాంగ్రెస్ పార్టీతో చేతులు కలిపిన ఎంఐఎం న సైతం ఓడిస్తామని హెచ్చరించారు. ప్రజా సమస్యలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లి భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం ద్వారా చేస్తున్న అభివృద్ధిని తెలియజేస్తూ ప్రజల సహకారంతో అధికార ప్రతిపక్ష పార్టీలను చిత్తుచిత్తుగా ఓడిస్తామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు జన్వాడ సంగప్ప, బిజెపి రంగారెడ్డి జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి జాబ్ మేళాలతో 23,650 మందికి ఉద్యోగాలు!

- విజయవంతంగా మెగా జాబ్ మేళా కార్యక్రమాలు
- ప్రభుత్వ చొరవకు యువత హర్షం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నిరుద్యోగుల ముఖాలపై వెలుగులు నింపుతూ, సింగరేణి గత ఆరు నెలలుగా మెగా ఉద్యోగ మేళాల రూపంలో ఒక బృహత్తర యజ్ఞాన్ని నిర్విరామంగా కొనసాగిస్తోంది. దాదాపు24 వేల మంది యువతకు కొలువులను కల్పించి వారిలో నూతన ఉత్సాహం నింపింది. రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి సింగరేణి చిరు తోడ్పాటు.. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ దృఢ సంకల్పం... మెగా జాబ్ మేళా కార్యక్రమాల నిర్వహణ ద్వారా కార్యరూపం దాల్చి విజయవంతంగా నడుస్తోంది. రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ఆలోచనలతో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో గత ఆరు నెలల కాలంలో 7 పట్టణాలలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమాలలో 66,965 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా, వీరిలో 23,650 మందికి ఉద్యోగాలు లభించడం విశేషం. ఇంత భారీ ఎత్తున జాబ్ మేళాలు నిర్వహించడం, పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించడం బహుశా ఇదే ప్రథమం. ఏడవ తరగతి మొదలు పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్హతలు గల వారితో పాటు, టెక్నికల్, మెడికల్, పారామెడికల్ తదితర అన్ని విద్యార్హతలు గల వారికి ఇక్కడ తమ అర్హతలకు తగిన ఉద్యోగాన్ని ఎంచుకునే అవకాశం దక్కింది. హైదరాబాద్ ప్రాంతం నుండి ఒక్కొక్క జాబ్ మేళా కార్యక్రమంలో 100 నుండి 250 వరకు పలు ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. మైకుల ద్వారా, పోస్టర్ల ద్వారా, కరపత్రాల ద్వారా, వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృత ప్రచారం కల్పించడంతో ఈ జాబ్ మేళా కార్యక్రమాలు మారుమూల గ్రామాలు, పట్టణాల్లో ఉన్న యువతను విశేషంగా ఆకర్షించాయి. యువతీ యువకులు వేలాదిగా తరలి రావడంతో పట్టణ ప్రాంతాలు ఒక ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో ఇక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారని జాబ్ మేళాలో పాల్గొన్న నిరుద్యోగ యువత, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రశంసలు కురిపించారు. మంత్రులు, ప్రజాప్రతినిధుల చొరవతో భారీగా విజయవంతం. ఈ జాబ్ మేళా కార్యక్రమాలను సంబంధిత ఏరియాల మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. దీంతో ఈ కార్యక్రమాల నిర్వహణ గురించి ప్రతీ గ్రామంలో విస్తృత ప్రచారం జరిగింది. వారు విస్తృతంగా నిర్వహించిన ప్రచారం వల్ల పెద్ద సంఖ్యలో యువత ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటున్నారు.

ఈ జాబ్ మేళా కార్యక్రమాలను ఏప్రిల్ 21వ తేదీన మధిర నుంచి ప్రారంభించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్కమల్లు సారథ్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో 5,000 మంది పాల్గొనగా 2,300 మందికి ఉద్యోగాలు లభించాయి. అదే నెల 27వ తేదీన భూపాలపల్లిలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సారథ్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 3,500 మంది పాల్గొనగా 2,000 మందికి ఉద్యోగాలు లభించాయి. మే 18వ తేదీన గోదావరిఖనిలో నిర్వహించిన జాబ్ మేళాలో 5,100 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 3,029 మందికి ఉద్యోగాలు లభించాయి. స్థానిక ఎమ్మెల్యే శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ హర్కర వేణుగోపాలరావు, సంస్థ చైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్. బలరామ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మే 24వ తేదీన వైరా పట్టణంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు నేతృత్వంలో భారీగా నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 12,000 మందికి పైగా పాల్గొనగా 4,041 మందికి ఉద్యోగాలు లభించాయి. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, తదితరులు పాల్గొన్నారు. కాగా అక్టోబర్ 25వ తేదీన రాష్ట్ర ఇరిగేషన్ శాఖా మాత్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో హుజూర్ నగర్ లో నిర్వహించిన అతి పెద్ద జాబ్ మేళా కార్యక్రమంలో 20,500 మంది యువత పాల్గొన్నారు. వీరిలో 4,574 మందికి ఉద్యోగాలు లభించాయి. అలాగే 26 వ తేదీ ఆదివారం ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో మొత్తం 14,318 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా వీరిలో 4,611 మందికి ఉద్యోగాలు లభించాయి. ఖమ్మం ఎంపీ శ్రీ రామసహాయం రఘురామ్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి రాగమయి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అదే రోజు బెల్లంపల్లిలో జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ శ్రీ గడ్డం వంశీకృష్ణ, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 6,547 మందికి పైగా నిరుద్యోగ యువత ఈ కార్యక్రమానికి తరలివచ్చారు కాగా 3,095 మందికి ఇక్కడ ఉద్యోగాలు లభించాయి. సింగరేణి ఏర్పాట్లపై సర్వత్రా హర్షం సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా ఈ భారీ మెగా జాబ్ మేళా కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందించింది. సింగరేణి సంస్థ భవిష్యత్తులో కూడా సింగరేణి ప్రాంతాలు, పరిసర ప్రాంతాల్లో నిర్వహించే సామాజిక బాధ్యత కార్యక్రమాలకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని సంస్థ చైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్. బలరామ్ తెలిపారు.





# తుఫాన్‌లతో ముప్పు

# ఇంతింత కాదయా?

**దేశాలను కుదిపేస్తున్నవాయు గుండాలు**

**అప్రమత్తమవుతున్న ప్రభుత్వాలు**

**అయినా తప్పని ఆస్తి, ప్రాణ నష్టాలు**

**తుఫానులు అనేవి అల్పపీడన ప్రాంతం చుట్టూ వాతావరణ అవాంతరాల వల్ల సంభవిస్తాయి, ఇవి వేగంగా మరియు తరచుగా అంతరాయం కలిగించే వాయు ప్రసరణ ద్వారా విభిన్నంగా ఉంటాయి. సైక్లోన్ అనే పదం గ్రీకు పదం సైక్లోస్ నుండి ఉద్భవించింది, సాధారణంగా వర్షాకాలంలో తుపానుల గురించిన కథనాలు వార్తల్లో వినే ఉంటారు. అయితే కొన్ని సందర్భాల్లో తుపాన్తో పాటు, హరికేన్, టైఫూన్ అనే పదాలు కూడ కనిపిస్తాయి. దీని అర్థం పాము చుట్టలు మరియు దీనిని హెన్రీ పిడింగ్టన్ రూపొందించారు. . తుఫాన్లలో పలు రకాలు ఉన్నాయి. తుపాన్, హరికేన్, టైఫూన్ మూడు ఒక్కటేనా? అన్న అనుమానం చాలా మందికి ఉంది. అయితే వాటి మధ్య తేడా ఏంటి? అనే విషయాలు తెలుసుకుందాం!**

శతాబ్దాల క్రితం యూరోపియన్ అన్వేషకులు కరేబియన్ దీవుల్లో తమ ఓడలను దెబ్బతీసిన తుపానులను గురించి వివరించడానికి దుష్టశక్తులు, వాతావరణ దేవుళ్లను సూచించే స్థానిక పదమైన హురాకాన్ను ఉపయోగించేవారు. ఇప్పుడు ఆ పదం "హరికేన్"గా మారింది. గంటకు కనీసం 119 కిలోమీటర్ల వేగంతో వీచే గాలు లతో కూడిన భారీ, సర్పిలాకార ఉష్ణమండల తుపానులకు ఉండే మూడు పేర్లలో హరికేన్ ఒకటి. ఉత్తర అట్లాంటిక్, మధ్య ఉత్తర పసిఫిక్,తూర్పు ఉత్తరపసిఫిక్ మీదుగాఏర్పడే తుపాన్లను "హరికేన్' 'లుఅని పిలుస్తారు, ఈ తిరిగే తుఫానులను తుఫానులు అంటారు.

దక్షిణ పసిఫిక్ , హిందూ మహాసముద్రంలో ఏర్పడిన వాటిని తుపాన్లు అంటారు. వాయువ్య పసిఫిక్లో ఏర్పడితే వాటిని టైఫూన్ అంటారు.

**హరికేన్ :** కనీసం 26.5 డిగ్రీల సెల్సియస్ ఉపరితల ఉష్ణోగ్రతలు కలిగిన వెచ్చని సముద్ర జలాల్లో ఉష్ణమండల తుపానులు ప్రారంభమవుతాయి. ఈ అల్ప పీడన వ్యవస్థలు వెచ్చని సముద్రాల నుండి శక్తిని పొందుతాయి.

"హరికేన్", "టైఫూన్", "తుపాను"...ఈ మూడు రకాల తుపానులు దాదాపు ఒకే విధంగా ఉంటాయి, అల్పపీడన కేంద్రం చుట్టూ తిరుగుతూ, బలమైన గాలులు, భారీ వర్షాలను కలిగిస్తాయి.

## తుఫాను ఏర్పడటానికి 6 అంశాలు :



సముద్ర ఉపరితలం వద్ద తగినంత వెచ్చని ఉష్ణోగ్రత.
వాతావరణంలో అస్థిరత.
కొరియోలిస్ శక్తి ఆ ప్రాంతాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది, తద్వారా అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది.
ట్రోపోస్ఫియర్ యొక్క దిగువ నుండి మధ్య స్థాయిలలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు.
ముందుగా ఉన్న అల్పపీడన ప్రాంతంలో అంతరాయం.
నిలువు గాలి కోత తక్కువగా ఉన్నప్పుడు.

## తుఫాను ఇతర్ పేర్లు

ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో తుఫానుకు వేర్వేరు పేర్లు ఉన్నాయని తెలిసింది మరియు అవి:

| ప్రాంతం | – తుఫానుకు ఇతర్ పేర్లు |
|---|---|
| కరేబియన్ సముద్రం | = హరికేన్స్ |
| చైనా సముద్రం | = టైఫూన్స్ |
| హిందూ మహాసముద్రం | – ఉష్ణమండల తుఫానులు |
| జపాన్ | = తైఫు |
| ఉత్తర ఆస్ట్రేలియా | – వైల్లీ విల్లీస్ |
| ఫిలిప్పీన్స్ | – బాగ్యుయో |
| యుఎస్ ఏ | – టోర్నడోలు |



**మొంథా తుపాన్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాన్ తీవ్ర వాయు గుండంగా మారనుందని వాతవారణశాఖ ప్రకటించింది. పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో ఏర్పడిన మొంథా తుపాను ఏపీ తీరం వైపు వేగంగా దూసుకొస్తోంది. గడిచిన 6 గంటల్లో గంటకు 15 కిలోమీటర్ల వేగంతో కదులుతూ వస్తుంది. దీంతో ఆంధ్రప్రదేశ్తో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**మెలిస్సా హరికేన్ :** ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన హరి కేన్ మెలిస్సా..కరేబియన్ దీవుల్లోని జమైకాలో భీభత్సం సృష్టించే అవకాశం ఉంది. మెలిస్సా హరికేన్ జమైకాలో ఇప్పటికే తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఐద కేటగిరీ తుపాన్గా ప్రకటించిన మెలిస్సా, జమైకా ద్వీపంలో మరింతగా ప్రాణ, ఆస్తి నష్టం జరిగే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది.

**తుఫానులు 4 రకాలు మరియు అవి:**
ఉష్ణమండల తుఫాను / ధ్రువ తుఫాను/ మెసోసైక్లోన్ / అదనపు ఉష్ణమండల తుఫాను/ ఉష్ణమండల తుఫాను / **ఇవికాక**

**ధ్రువ తుఫాను :** ఉత్తర అర్ధగోళంలో ధ్రువ తుఫానును "ఆర్కిటిక్ హరికేన్" అని కూడా పిలుస్తారు. దీనికి వాటి శక్తి వనరులు కారణం. వేడి నీటి నుండి గాలికి బదిలీ చేయబడుతుంది మరియు గుప్త వేడి మేఘ సంగ్రహణ రూపంలో విడుదల అవుతుంది. ధ్రువ తుఫాను అంచనా వేయడం కష్టం ఎందుకంటే అవి 24 గంటల కంటే తక్కువ సమయం తీసుకుంటాయి మరియు అవి త్వరగా ఏర్పడతాయి. అవి ఆర్కిటిక్ మరియు అంటార్కిటిక్ సముద్రాలపై ఏర్పడతాయి.

**మెసోసైక్లోన్ :** మీసోసైక్లోన్ బలమైన ఉరుములలో ఒకటిగా పరిగణించ బడుతుంది. మెసోసైక్లోన్ గాలి సుడిగుండం రూపంలో ఉష్ణప్రసరణ తుఫానులో కనిపిస్తుంది. గాలి పైకి లేచి నిలువు అక్షం వెంట తిరుగుతుంది. ఇచ్చిన అర్ధగోళంలో ఈ గాలి దిశ మరియు అల్పపీడన వ్యవస్థ ఒకే విధంగా ఉంటాయి. మెసోసైక్లోన్ ఉరుములతో కూడిన గాలితో కలిసి ఉంటుంది.

**ఎక్స్ట్రాట్రాపికల్ తుఫాను :** ముందు సరిహద్దుల వెంట మధ్య అక్షాంశాలలో ఏర్పడే తుఫానులను ఎక్స్ట్రాట్రాపికల్ తుఫానులు లేదా మధ్య-అక్షాంశ తుఫానులు అని పిలుస్తారు. అధిక ఉష్ణమండల తుఫాను యొక్క గాలులు బలహీనంగా ఉన్నప్పటికీ, ఉష్ణోగ్రత ప్రవణతలు తీవ్రంగా ఉంటాయి. నార్ ఈస్టర్ అనేది యునైటెడ్ స్టేట్స్ తూర్పు తీరాన్ని ప్రభావితం చేసే అధిక ఉష్ణమండల తుఫానుకు ఒక ఉదాహరణ.

### తుఫానులు ఎలా ఏర్పడత్ాయి

తుఫానులు ఎలా ఏర్పడతాయో మనం చూస్తాము. వెచ్చని గాలి పెరుగుదలను ఆకుపచ్చ గీతలను ఉపయోగించి చూపగా, చల్లని గాలి మునిగిపోవడాన్ని ఎరుపు బాణాలను ఉపయోగించి చూపబడింది. వెచ్చని, తేమతో కూడిన గాలి సముద్రం మీదుగా పైకి లేచినప్పుడు తుఫాను ఏర్పడుతుంది. ఈ గాలి పైకి కదులుతున్నప్పుడు, క్రింద అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది.

ఇప్పుడు అల్పపీడన ప్రాంతం పరిసరాల నుండి అధిక పీడన గాలితో నిండి ఉంది. మళ్ళీ, చల్లని గాలి యొక్క తదుపరి బ్యాచ్ సముద్రం పైకి కదులుతూ వెచ్చగా మరియు తేమగా మారుతుంది. దీని ఫలితంగా మరోసారి అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. చక్రం కొనసాగుతుంది. ఈ నిరంతర చక్రం గాలిలో మేఘాలు ఏర్పడటానికి దారితీస్తుంది. సముద్రం నుండి నీరు ఆవిరైపోతున్నప్పుడు మరిన్ని మేఘాలు ఏర్పడతాయి. ఇది తుఫాను వ్యవస్థ ఏర్పడటానికి దారితీస్తుంది. తుఫాను వ్యవస్థ వేగంగా తిరుగుతున్నప్పుడు, మధ్యలో ఒక కన్ను ఏర్పడుతుంది. తుఫాను యొక్క కన్ను ప్రశాంతమైన మరియు స్పష్టమైన భాగంగా పరిగణించబడుతుంది. తుఫాను యొక్క కన్నులో గాలి పీడనం తక్కువగా ఉంటుంది. ఉత్పత్తి అయ్యే గాలుల బలాన్ని బట్టి, తుఫానులు వేర్వేరు తరగతులుగా విభజించబడ్డాయి. తుఫాను తుఫాను ఏర్పడటం మరియు ప్రారంభ అభివృద్ధి వివిధ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. బాష్పీభవనం ద్వారా నీటి ఆవిరి సమృద్ధిగా మరియు అల్లకల్లోలంగా పై వాతావరణానికి బదిలీ అయ్యే వెచ్చని సముద్రం (26 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రత 60 మీటర్ల లోతు). సముద్ర ఉపరితలం పైన పెరుగు తున్న గాలి యొక్క సంగ్రహణతో ఉష్ణప్రసరణ కారణంగా భారీ నిలువు క్యుములస్ మేఘాలు ఏర్పడటానికి వాతావరణ అస్థిరత ప్రోత్సహిస్తుంది.

**పరిపక్వ ఉష్ణమండల తుఫానులు**

ఉష్ణమండల తుఫాను తీవ్రతరం అయినప్పుడు, గాలి బలమైన ఉరుములతో పెరుగుతుంది మరియు ట్రోపోపాజ్ స్థాయిలో అడ్డంగా వ్యాపిస్తుంది. గాలి విస్తరించిన తర్వాత, అధిక స్థాయిలో సానుకూల కదలిక పీడనం ఉత్పత్తి అవుతుంది, ఇది ఉష్ణప్రసరణ కారణంగా గాలి యొక్క క్రిందికి కదలికను వేగవంతం చేస్తుంది. ఉపద్రవం యొక్క ప్రేరణతో, గాలి సంపీడనం ద్వారా వేడెక్కుతుంది మరియు వెచ్చని 'కన్ను' ఉత్పత్తి అవుతుంది. సాధారణంగా, తుఫానుల 'కన్ను' మూడు ప్రాథమిక ఆకృతులను కలిగి ఉంటుంది: వృత్తాకారబీ కేంద్రీకృతబీ మరియు దీర్ఘవృత్తాకారం. హిందూ మహాసముద్రంలో పరిణతి చెందిన ఉష్ణమండల తుఫాను యొక్క ప్రధాన భౌతిక లక్షణం అత్యంత అల్లకల్లోలమైన జెయింట్ క్యుములస్ థండర్స్టార్మ్ బ్యాండ్ల కేంద్రీకృత నమూనా. ఒక ఉష్ణమండల తుఫాను దాని వెచ్చని తేమ గాలి మూలం తగ్గడం ప్రారంభించిన వెంటనే లేదా అకస్మాత్తుగా తెగిపోయిన వెంటనే దాని కేంద్ర అల్పపీడనం, అంతర్గత వెచ్చదనం మరియు చాలా అధిక వేగం పరంగా బలహీనపడటం ప్రారంభమవుతుంది. ఇది దాని తీరం దాటిన తర్వాత లేదా చల్లని నీటి మీదుగా వెళ్ళినప్పుడు జరుగుతుంది. తుఫాను బలహీనపడటం అంటే ప్రాణాలకు మరియు ఆస్తికి ప్రమాదం ముగిసిందని కాదు.

గొట్టిపాటి న్ాగేశ్వరర్ావు ఏపి బ్యూరో ప్రత్యేక ప్రతినిధి, 70360 00444

## భారత ఉపఖండంలో



ప్రపంచంలో అత్యంత ప్రభావితమైన ప్రాంతాలలో భారత ఉపఖండం ఒకటి. 8041 కిలోమీటర్ల పొడవైన తీరప్రాంతం కలిగిన ఉపఖండం ప్రపంచంలోని ఉష్ణమండల తుఫాను లలో దాదాపు 10 శాతం ప్రభావితమవుతుంది. వీటిలో, వాటిలో ఎక్కువ భాగం బంగాళా ఖాతం మీదుగా ప్రారంభమై భారతదేశ తూర్పు తీరాన్ని తాకుతాయి. సగటున, ప్రతి సంవత్స రం ఐదు నుండి ఆరు ఉష్ణమండల తుఫానులు ఏర్పడతాయి, వీటిలో రెండు లేదా మూడు తీవ్రంగా ఉండవచ్చు. అరేబియా సముద్రం కంటే బంగాళాఖాతంలో ఎక్కువ తుఫానులు సంభవిస్తాయి మరియు నిష్పత్తి సుమారు 4:1. రెండు తీరాలలో (పశ్చిమ తీరం – అరేబియా సముద్రంబీ మరియు తూర్పు తీరం – బంగాళాఖాతం) తుఫానులు తరచుగా సంభవిస్తాయి. 1891 మరియు 1990 మధ్య భారతదేశంలోని తూర్పు మరియు పశ్చిమ తీరాలలో తుఫాను ల ఫ్రీక్వెన్సీని విశ్లేషించినప్పుడు, తూర్పు తీరం పైన 50 కి.మీ వెడల్పు గల స్ట్రిప్లో దాదాపు 262 తుఫానులు (వీటిలో 92 తీవ్రమైనవి) సంభవించాయని తెలుస్తుంది. పశ్చిమ తీరంలో తక్కువ తీవ్రమైన తుఫాను కార్యకలాపాలు గమనించబడ్డాయి, ఇక్కడ 33 తుఫానులు ఒకే సమయంలో సంభవించాయి, వాటిలో 19 తీవ్రమైనవి. ఉష్ణమండల తుఫానులు మే-జూన్ అక్టోబర్-నవంబర్ నెలల్లో సంభవిస్తాయి. ఉత్తర హిందూ మహాసముద్రంలో తీవ్రమైన తీవ్రత మరియు ఫ్రీక్వెన్సీ కలిగిన తుఫానులు ద్వి-మోడల్ స్వభావం కలిగి ఉంటాయి, వాటి ప్రాద్ఃమిక గరిష్టం నవంబర్లో మరియు ద్వితీయ గరిష్టం మేలో ఉంటుంది. విధ్వంసక గాలులు, తుఫాను ఉప్పెనలు మరియు కుండపోత వర్షపాతం కారణంగా ఉత్తర హిందూ మహా సముద్రంలో (బంగాళాఖాతం మరియు అరేబియా సముద్రం) తీరం వెంబడి పడే సమయం లో విపత్తు సంభావ్యత ఎక్కువగా ఉంటుంది. వీటిలో, తుఫాను ఉప్పెనలు ఎక్కువ నష్టాన్ని కలిగిస్తాయి ఎందుకంటే సముద్రపు నీరు తీరప్రాంతాలలోని లోతట్టు ప్రాంతాలను ముంచెత్తు తుంది మరియు భారీ వరదలకు కారణమవుతుంది, బీచ్లు మరియు కట్టలను కోస్తుంది, వృక్ష సంపదను నాశనం చేస్తుంది. నేల సారాన్ని తగ్గిస్తుంది. తుఫానులు 50 నుండి 320 కి.మీ వరకు వ్యాసం లో మారుతూ ఉంటాయి, కానీ వాటి ప్రభావాలు వేల చదరపు కిలోమీటర్ల సముద్ర ఉపరితలం దిగువ వాతావరణాన్ని ఆధిపత్యం చేస్తాయి. చుట్టుకొలత 1,000 కి.మీ ఉండవచ్చు కానీ పవర్హౌస్ 100 కి.మీ వ్యాసార్థంలో ఉంది. ఐకి దగ్గరగా, గాలులు 320 కి.మీ వేగంతో తాకవచ్చు. అందువల్ల, విధ్వంసక గాలులు, కుండపోత వర్షపాతం మరియు తుఫాను ఉప్పెనలతో కూడిన ఉష్ణమండల తుఫానులు అసాధారణ స్థాయిలో వర్షపాతం మరియు లోతట్టు ప్రాంతాలలోకి తుఫాను ఉప్పెన కారణంగా వరదల దృగ్విషయంతో సాధారణ జీవితాన్ని దెబ్బతీస్తాయి. తుఫానులు నిర్మాణాలను దెబ్బతీసే విధ్వంసక సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి, అవి ఇళ్ళుబీ లైఫ్లైన్ మౌలిక సదుపాయాలు-విద్యుత్ మరియు కమ్యూనికేషన్ టవర్లుబీ ఆసుపత్రులుబీ ఆహార నిల్వ సౌకర్యాలుబీ రోడ్లు, వంతెనలు మరియు కల్వర్టులుబీ పంటలు మొదలైనవి. తుఫాను ఉప్పెనలు మరియు తీరప్రాంతాల లోతట్టు ప్రాంతాలను కుండపోత వర్షం ముంచెత్తడం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తాయి.

## తుపాన్‌లకు పేర్లు ఎలా పెడతారు



ప్రాంతాలను బట్టి ఆ తుపాన్లకు పేర్లు నిర్ణయించడం సాంప్రదాయంగా వస్తోంది. అమెరికాలో తుపాన్లను టోర్నెడోలని, చైనాలో ఏర్పడే వాటిని టైఫూన్స్, హిందూ మహాసముద్రంలో సంభవించే వాటిని సైక్లోన్స్ అని పిలుస్తారు. అలాగే ఆస్ట్రేలియా పశ్చిమ తీరంలో సంభవించే తుపాన్లను విల్లీవిల్లీస్, వెస్ట్ ఇండీస్ (పశ్చిమ ఇండీస్) దీవుల్లోని తుపాన్ల ను హరికేన్స్ అంటారు. ఉత్తర హిందూ మహాసముద్రంలో సంభవించే తుపానులకు పేర్లు పెట్టడం 2004 సెప్టెంబరులో మొదలైంది. హిందూ మహా సముద్ర తీర ప్రాంతంలోని 8 దేశాలైన బంగ్లాదేశ్, ఇండియా, మాల్దీవులు, మయన్మార్, ఒమన్, పాకిస్థాన్, శ్రీలంక, థాయ్ లాండ్ పేర్లలోని మొదటి ఆంగ్ల అక్షరాల జాబితా ఆధారంగా తుపాన్లకు పేర్లు పెట్టారు. వాతావరణ శాఖ నిబంధనల ప్రకారమే ఈ పేర్లు పెడుతుంటారు. పేర్లు కూడా పిలవడానికి సులువుగా, ఎనిమిది అక్షరాల లోపే పేర్లు ఉండాలి. ఎవరి భావోద్వేగాలు, విశ్వాసాలను దెబ్బతీసేలా పేర్లు ఉండకూడదు.

# గ్యాప్ లేకుండా మ్యాచ్‌లు



భారత్ జట్టుకు సెకెండ్ తీరిక లేకుండా వరుస మ్యాచ్లతో బిజీ బిజీగా మారిపోయింది. ఒక సిరీస్కు, మరో సిరీస్కు మధ్యలో కనీసం వారం రోజుల గ్యాప్ కూడా ఉండట్లేదు. ఆసియా కప్ ఫైనల్ ముగిసిన నాలుగు రోజులకే వెస్టిండీస్తో రెండు టెస్టుల సిరీస్లో టీమ్ఇండియా తలపడింది. వన్డే సిరీస్ పూర్తయిన మూడు రోజులకే టీ20 సిరీస్ స్టార్ట్ అవుతుంది. వన్డేల్లో ఆడిన ఏడుగురు ఆటగాళ్లు టీ20 సిరీస్లోనూ ఉన్నారు. ఈ క్రమంలో బీసీసీఐ ప్లానింగ్, వర్క్లోడ్ మేనేజ్మెంట్ ఏంటి అనేది అర్థం కావటం లేదు. విండీస్తో టెస్టు సిరీస్లో ఆడిన 11 మంది ఆటగాళ్లు ఆసీస్తో వన్డే మ్యాచ్ల కోసం బయలుదేరారు. ఇక మూడు ఫార్మాట్లలో రెగ్యులర్గా ఆడే కొంతమంది ఆటగాళ్లు నెలలతరబడి ఇంటి వైపు కూడా చూడట్లేదు. ఇలా తీరిక లేకుండా మ్యాచ్లు ఆడితే ప్లేయర్లపై పనిభారం పెరిగిపోతుంది. దానికి తోడు త్వరగా స్ట్రేయిన్ అయిపోతారు. గాయాల బారినపడే అవకాశమూ చాలా వరకు ఉంటుంది. శుభ్మన్ గిల్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ ఆసియా కప్లో 20 రోజుల్లో ఏడు మ్యాచ్లు ఆడారు. ఆ టోర్నీ ఇలా ముగిసిందో, లేదో వెంటనే కరేబియన్ టీమ్తో జరిగిన తొలి టెస్టులో గిల్, కుల్దీప్ రంగంలోకి దిగారు. విండీస్తో సిరీస్ ముగిసిన వెంటనే వీరు ఆస్ట్రేలియా టూర్కు వెళ్లారు. అక్కడి వాతావరణానికి అలవాటు పడేలోపే ప్రాక్టీస్ మ్యాచ్లు కూడా లేకుండానే వన్డే సిరీస్ స్టార్ట్ అయ్యింది. ఇప్పుడు మూడు రోజులు గ్యాప్ ఇచ్చి ఐదు టీ20ల సిరీస్ స్టార్ట్ చేస్తున్నారు. వన్డేల్లో ఆడిన శుభ్మన్ గిల్, అర్ష్దీప్ సింగ్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ టీ20 మోడ్ ఆన్ చేసి వచ్చేస్తున్నారు. ఇలా రెస్ట్ లేని షెడ్యూల్ వల్ల ప్లేయర్స్కు సరైన విశ్రాంతి దొరకడం కష్టమవుతోంది. ఇది వ్యక్తిగత ప్రదర్శనతోపాటు టీమ్ ఫలితాలపై ప్రభావం చూపే అవకాశముందనే అభిప్రాయాలు

## టీమ్ ఇండియాపై వర్క్లోడ్?

వెలువడుతున్నాయి.

**వర్క్లోడ్ కొందరికేనా?**

కొంతమంది ప్లేయర్ల విషయంలో మాత్రం వర్క్లోడ్ మేనేజ్మెంట్ సరిగ్గా అమలవుతోంది. ఆసియా కప్లో బుమ్రాకు రెండు మ్యాచ్లకు విశ్రాంతిని కల్పించారు. ఈ పేసర్ను పనిభారం నిర్వహణ దృష్ట్యా ఆసీస్ వన్డే సిరీస్కు ఎంపిక చేయలేదు. సిరాజ్కు ఆసియా కప్ నుంచి రెస్ట్ ఇచ్చారు. ఆసీస్తో ఐదు టీ20లకు ఎంపికైన సూర్యకుమార్, అభిషేక్ శర్మ, వరుణ్ చక్రవర్తి, శివమ్ దూబె వంటి ప్లేయర్లకు నెల రోజులు విశ్రాంతి దొరికింది. మూడు ఫార్మాట్లలో రెగ్యులర్గా ఆడుతున్న ఆటగాళ్లలో కొంతమంది ప్లేయర్ల విషయంలో టీమ్ మేనేజ్మెంట్ రిస్క్ చేస్తోందనే చర్చ నడుస్తోంది. వర్క్లోడ్ గురించి పట్టించుకోకుండా వరుసగా మ్యాచ్లు ఆడుతున్న ప్లేయర్లపై మేనేజ్మెంట్ వెంటనే ఈ పరిస్థితిపై ఫోకస్ పెట్టి ఆల్టర్నేటీవ్గా ఆటగాళ్లను సిద్ధం చేసుకోవాల్సిన అవసరముందనే వర్తలు వినిపిస్తున్నాయి. అన్నట్లు గిల్ను వరుస సిరీస్లు గ్యాప్ ఇవ్వకుండా ఆడిస్తున్నారు ఇబ్బంది అవ్వదా అని ఆ మధ్య చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ను అడిగితే కుర్రాడు కదా ఫర్వాలేదు అన్నారు. అంటే ఆటగాళ్లతో

**రెస్ట్ లేకపోవడమే కారణమా?**

ఆసిస్తో వన్డే సిరీస్ను ఇండియా 1-2తో కోల్పోయింది. ఈ సిరీస్లో గిల్, కేఎల్ రాహుల్ లాంటి కీలక ఆటగాళ్లు ఆశించిన మేరకు ప్రదర్శించలేదు. విండీస్తో టెస్టు మ్యాచ్లు ముగియగానే రెస్ట్ లేకుండా ఆస్ట్రేలియాకు వెళ్లడం, అక్కడి వాతావరణ పరిస్థితులకు అలవాటు పడేలోపే వన్డే సిరీస్ మొదలైంది. అప్పటివరకు భారత్ పిచ్లకు అలవాటు పడిన బ్యాటర్లు, బౌలర్లు ఉన్నట్టుండి మ్యాచ్ ప్రాక్టీస్ లేకుండానే బౌన్సీ పిచ్లపై ఆడారు. ఇది కూడా భారత్ ప్లేయర్ల ప్రదర్శనపై ప్రభావం చూపిందనే వాదనలు వినిపిస్తున్నాయి. మరి రెస్ట్ లేకుండా మ్యాచ్లు ఆడిస్తే ప్రదర్శన పడిపోతుందని తెలిసినా మేనేజ్మెంట్ ఎందుకు రిస్క్ చేస్తుందో అర్థం కావడం లేదు. వచ్చే ఏడాది టీ20 ప్రపంచ కప్ ఉండటంతో ఇప్పటి నుంచే ముఖ్యమైన ఆటగాళ్ల విషయంలో మేనేజ్మెంట్ జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరముంది.

# గుకేష్ మరో విజయం

### ఈ సారి ప్రపంచ నంబర్ 2ను ఓడించాడు




ప్రస్తుత ప్రపంచ చెస్ ఛాంపియన్, భారత యువ సంచలనం డి. గుకేశ్ తన అద్భుతమైన ఫామ్ ను కొనసాగిస్తూ సెయింట్ లూయిస్ చెస్ క్లబ్ లో జరిగిన క్లచ్ చెస్ ఛాంపియన్స్ షో డౌన్ 2025 కోసం అతడు యూఎస్ఏ లోని సెయింట్ లూయిస్, మిస్సోరీ కి వెళ్ళాడు. ఇందులో భాగంగా తొలి రోజు అతడు ప్రపంచ నెంబర్ వన్ మాగ్నస్ కార్ల్ సేన్ తో అద్భుత ఆట ఆడి గెలుపొందాడు. స్టాండింగ్స్ లో ఆదిక్యాన్ని కైవసం చేసుకున్నాడు. తొలి రౌండ్ లో గుకేశ్.. కార్లెన్ చేతిలో 1.5 - 0.5 తేడాతో ఓడిపోయాడు.

**ప్రపంచ నెంబర్ 2 ఆటగాడిపై గుకేశ్ విజయం:** ఆ తర్వాత అనూహ్యంగా పుంజుకొని రౌండ్ 2 లో ప్రపంచ నెంబర్ 2 ఆటగాడు హికారు నకమురాను 1.5 - 0.5 తేడాతో ఓడించి.. అనంతరం కరువానాను 2-0 తేడాతో ఓడించాడు. ఈ విజయం గుకేశ్ ప్రతిభకు, ఒత్తిడిని తట్టుకొని నిలబడే అతని సామర్థ్యానికి నిదర్శనం. దీంతో తొలిరోజు ముగింపులో గుకేశ్ 4/6 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో నిలిచాడు. ఆ తర్వాత కార్లేన్ 3.5, నకమురా 3, కరువాన 1.5 లతో ఉన్నారు. గుకేశ్ ముఖ్యంగా మాగ్నస్ కార్ల్ సేన్ తో అద్భుతమైన ఆట ఆడాడు. గడియారంలో కేవలం 14 సెకండ్లు మిగిలి ఉండగా.. చాలా క్లిష్టమైన పరిస్థితిలో మాగ్నస్ సరైన రక్షణను కనుగొనలేకపోయాడు. దీంతో క్విట్ అయ్యాడు. ఇక రెండవ గేమ్ లో కార్ల్ సేన్ తో గుకేశ్ డ్రా చేసుకున్నాడు. అనంతరం రౌండ్- 2 లో హికారు నకమురా ను ఓడించాడు. ఈ క్లచ్ చెస్ ఛాంపియన్స్ షోడౌన్ 2025 రాపిడ్ టోర్నమెంట్ లో ప్రపంచంలోని నలుగురు అత్యుత్తమ ఆటగాళ్లు ఉన్నారు. ఇందులో మూడు రౌండ్ - రాబిన్ లు ఉన్నాయి. దీనిలో ఒక ఆటగాడు ప్రతిరోజు రెండు రంగులతో ఉన్న అన్ని ఇతర ఆటగాళ్లతో పోటీపడతారు. ఈ టోర్నమెంట్ అక్టోబర్ 30వ తేదీన ముగియనుంది.

ఫిడే ప్రపంచ కప్ 2025:ఫిడే ప్రపంచ కప్ 2025 టోర్నమెంట్ కి భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. దాదాపు 23 సంవత్సరాల తరువాత తొలిసారి ఈ మెగా ఈవెంట్ కి భారత్ వేదిక కాగా.. గోవాలో అక్టోబర్ 31 నుండి నవంబర్ 27 వరకు ఈ టోర్నీ నిర్వాహనకు ఇప్పటికే షెడ్యూల్ ఖరారు అయింది. ఉత్తర గోవాలోని ఓ రిసార్ట్ లో ఈ టోర్నీని నిర్వహించబోతున్నారు.ఈ టోర్నీలో మొత్తంగా 82 దేశాల నుంచి 206 మంది చెస్ క్రీడాకారులు ప్రపంచకప్ టోర్నీలో పాల్గొనబోతున్నారు. నాకౌట్ ఫార్మాట్ లో నిర్వహించే ఈ ఈవెంట్ లో టాప్ 3 గా నిలిచిన వాళ్ళు 2026 క్యాండిడేట్స్ ఈవెంట్ కి అర్హత సాధించారు. ఇందులో విజేతకు ప్రైజ్ మనీ 20,00,000 డాలర్లు. అయితే ఈసారి ఏకంగా డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో గుకేశ్ బరిలోకి దిగనుండడం విశేషం.

# ఐసిసి ఓడిఐ ర్యాంకింగ్స్‌లో భారీ మార్పులు

**● కెరీర్ బెస్ట్ రేటింగ్ పొందిన ఇండియన్ ప్లేయర్స్! ● ఆస్ట్రేలియా ప్లేయర్ ర్యాంక్ పెరిగింది.**

భారతదేశంలో మహిళల క్రికెట్ ప్రపంచ కప్ 2025 జరుగుతోంది. ఈ టోర్నమెంట్లో క్రీడాకారుల అద్భుతమైన ప్రదర్శన కారణంగా ఐసిసి ఓడిఐ ర్యాంకింగ్లలో పెద్ద మార్పులు కనిపిస్తున్నాయి. భారత ఓపెనింగ్ బ్యాట్స్మెన్ స్మృతి మంధాన ఐసిసి ఓడిఐ ర్యాంకింగ్స్లో నంబర్ వన్గా కొనసాగుతున్నారు. న్యూజిలాండ్తో జరిగిన మ్యాచ్లో స్మృతి సెంచరీ బాదారు. దీని ఫలితంగా ఈ క్రీడాకారిణికి క్రికెట్ కెరీర్లో అత్యుత్తమ రేటింగ్ లభించింది. ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు క్రీడాకారిణి యాష్ గార్డ్నర్కు ఐసిసి ర్యాంకింగ్లలో పెద్ద ప్రయోజనం చేకూరింది. గార్డ్నర్ తాజా వన్డే ర్యాంకింగ్లలో ఎనిమిదో స్థానం నుంచి నేరుగా రెండవ స్థానానికి చేరుకుంది.

**ర్యాంకింగ్స్లో స్మృతి మంధాన మాయాజాలం :** మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్ టాప్ 10 జాబితాలో ఒకే ఒక్క భారతీయ క్రీడాకారిణి పేరు ఉంది. ఆమె స్మృతి మంధాన. స్మృతి చాలా కాలంగా ఈ జాబితాలో నంబర్ వన్గా కొనసాగుతున్నారు. తాజా ఐసిసి ర్యాంకింగ్లో స్మృతి మంధాన 828 రేటింగ్ పాయింట్లతో నంబర్ వన్లో ఉన్నారు. ప్రపంచ కప్ లీగ్ దశలో ఆడిన చివరి రెండు మ్యాచ్లలో స్మృతి అద్భుతమైన పరుగులు చేశారు. న్యూజిలాండ్తో జరిగిన మ్యాచ్లో మంధాన 109 పరుగులు చేశారు. అదే సమయంలో బంగ్లాదేశ్తో జరిగిన మ్యాచ్లో స్మృతి 34 పరుగులు చేసి నాటౌట్గా నిలిచింది.

**ఆస్ట్రేలియా-దక్షిణాఫ్రికా ప్రయోజనం :** ఆస్ట్రేలియా క్రీడాకారిణి యాష్ గార్డ్నర్ 731 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానానికి చేరుకుంది. తాజా ర్యాంకింగ్లలో గార్డ్నర్ దాదాపు 100 రేటింగ్ పాయింట్లు సాధించింది. ఇంగ్లండ్తో జరిగిన మ్యాచ్లో ఆస్ట్రేలియా క్రీడాకారిణి అద్భుతమైన శతకం



సాధించింది.దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్ కూడా వన్డే ర్యాంకింగ్స్లో టాప్ 3లో చేరింది. తాజా ర్యాంకింగ్లలో లారా 2 స్థానాలు మెరుగుపడింది. దక్షిణాఫ్రికా కెప్టెన్ 716 రేటింగ్ పాయింట్లతో మూడో స్థానంలో ఉన్నారు.

# ఒకే రైడ్లో 7 పాయింట్లు శుభమ్ సంచలనం!



ప్రోకబడ్డీ లీగ్-2025లో సంచలనం నమోదైంది. సోమవారం రాత్రి ఢిల్లీ వేదికగా పట్నా పైరేట్స్తో జరిగిన ఎలిమినేటర్2లో బెంగళూరు బుల్స్ స్టార్ రైడర్ శుభం బిటాకే అద్భుతం చేశాడు. ఒకే రైడ్లో ఏడు పాయింట్లు సాధించి అందరిని షాక్కు గురిచేశాడు.ఈ మ్యాచ్ ఫస్ట్ హాఫ్ ముగిసే సరికి పాట్నా పైరేట్స్ బెంగళూరు బుల్స్ పై 27-13 ఆధిక్యంలో నిలిచింది. దీంతో బెంగళూరుకు ఘోర ఓటమి తప్పదని అంతా భావించారు. కానీ శుభమ్ ఒక్క సంచలన రైడ్తో బెంగళూరును తిరిగి గేమ్లోకి తీసుకొచ్చాడు.పాట్నా డిఫెండర్లను చాకచాక్యంగా బురిడీ కొట్టించిన శుభమ్.. ఆరు టచ్ పాయింట్లు, ఒక్క బొనస్ పాయింట్ సాధించి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. కానీ ఆఖరిలో రైడర్లు, డిఫెండర్లు చిన్న చిన్న తప్పిదాలు చేయడంతో బెంగళూరు 46-37 తేడాతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది.

చరిత్ర సృష్టించిన శుభమ్..అయితే ఈ మ్యాచ్లో సూపర్ రైడ్తో మెరిసిన శుభమ్.. ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ప్రోకబడ్డీ లీగ్ చరిత్రలో ఒకే రైడ్లో అత్యధిక వ్యక్తిగత పాయింట్లు సాధించిన ఆటగాడిగా బిటాకే నిలిచాడు. ఇంతకుముందు ఈ రికార్డు పర్దీప్ నర్వాల్ పేరిట ఉండేది. పీకేఎల్-2017లో పర్దీప్ ఒకే రైడ్లో 6 వ్యక్తిగత పాయింట్లు తీసుకొచ్చాడు. వాస్తవానికి ఆ రైడ్లో పర్దీప్.. 8 పాయింట్లు సాధించాడు. కానీ అందులో 6 వ్యక్తిగత పాయింట్లు కాగా.. మరో రెండు ఆలౌట్ పాయింట్లు ఉన్నాయి.



సిడ్నీ వేదికగా జరిగిన వన్డేలో క్యాచ్ పట్టే క్రమంలో శ్రేయస్ అయ్యర్కు గాయం అయ్యింది. ప్రస్తుతం అతడు సిడ్నీలోని ఓ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ తీసుకుంటున్నాడు. ఆసీస్తో బుధవారం(అక్టోబర్ 29) భారత జట్టు టీ20 మ్యాచ్ ఆడనున్న క్రమంలో మ్యాచ్కు ముందు నిర్వహించిన ప్రెస్మీట్లో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, శ్రేయస్ హెల్త్ గురించి మాట్లాడాడు.'శ్రేయస్ అయ్యర్ గాయపడ్డాడని తెలిసినప్పుడు అతడికి ఫోన్ చేశా. కానీ, శ్రేయస్ దగ్గర ఫోన్ లేదని విషయం నాకు తర్వాత తెలిసింది. దీంతో నేను ఫిజియోకు కాల్ చేస్తే, శ్రేయస్ అయ్యర్ ఆరోగ్యం నిలకడగానే ఉందని చెప్పాడు. మొదటి రోజే కండీషన్ ఎలా ఉంటుందో కచ్చితంగా చెప్పలేరు. కానీ నేను గత రెండు రోజులుగా శ్రేయస్తో మాట్లాడుతూనే ఉన్నా. అతడి మాటలు వింటుంటే ఆరోగ్యం స్థిరంగానే ఉందని అర్థమవుతుంది. ప్రస్తుతం శ్రేయస్ బాగానే ఉన్నాడు. ఇది మంచి పరిణామం. మరికొన్ని రోజులు వైద్యుల పర్యవేక్షణలో ఉంటాడు' అని సూర్యకుమార్ యాదవ్ అన్నాడు.

# అయ్యర్ పరిస్థితి ఎలా ఉంది?

### అప్డేట్ ఇచ్చిన సూర్య కుమార్

**శ్రేయస్కు గాయం ఎలా అయ్యిందంటే?**

భారత్ ఆసిస్ మధ్య మ్యాచ్ జరుగుతున్న క్రమంలో శ్రేయస్ బంతిని పట్టుకునే ప్రయత్నం చేశాడు. ఆ ప్రయత్నంలోనే అదుపు తప్పి నేలపై పడ్డాడు. దీంతో పక్కటెములకు గట్టి దెబ్బ తగిలింది. వెంటనే బీసీసీఐ మెడికల్ టీమ్ అతడ్ని ఆసుపత్రికి తరలించింది. తాజాగా పక్కటెముకల్లో అంతర్గతంగా రక్తస్రావం గుర్తించారు. దీంతో అతడిని ఐసీయూలో చేర్చారు. శ్రేయస్ ప్లీహ (%ాజూశ్రీవవఅ ×అయబతీఎ%)కు గాయమైంది. హాస్పటల్ సిబ్బంది శ్రేయస్కు స్కాన్లు, టెస్టులు నిర్వహించారు. దీంతో అంతర్గతంగా బ్లీడింగ్ జరుగుతోందని రిపోర్ట్లో తేలింది. ఆలస్యం చేయకుండా వెంటనే అతన్ని ఐసీయూలో అడ్మిట్ చేపించారు. కనీసం 2 నుంచి 7 రోజులు అబ్జర్వేషన్లో ఉంచాలని వైద్యులు తెలిపారు.ఇంటర్నల్గా బ్లీడింగ్ ఆగితే, ఇన్ఫెక్షన్ రాకపోతే తర్వాత స్టెప్ తీసుకుంటామని సిబ్బంది తెలిపింది. డాక్టర్, ఫిజియో శ్రేయస్పై స్పెషల్ కేర్ తీసుకున్నారు. సమయానికి ఆసుపత్రికి తీసుకొచ్చారు, లేకపోతే ప్రాణాంతకం అయ్యేదని డాక్టర్లు తెలిపారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగానే ఉందిని క్యాప్టెన్ క్లారిటీ ఇచ్చారు. శ్రేయస్ ఫైటర్ త్వరలోనే కోలుకొని వస్తాడని క్రికెట్ వర్గాలు సోషల్ మీడియా ద్వారా తెలిపాయి.శ్రేయస్ అయ్యర్కు ఒక రకంగా లక్ ఉందనే చెప్పాలి. ఎందుకంటే గాయానికి గురైన వెంటనే సమయానికి అతడికి వైద్య సేవలు అందడంతో తొందరగా కోలుకోగలుగుతాడు. ప్లీహానికి చిన్న గాయమైతే ఇంకా తక్కువ సమయంలోనే రికవరీ అవుతాడు. శ్రేయస్ ఫిజికల్గా ఫిట్గా ఉంటాడు కాబట్టి త్వరగానే అతడు కోలుకునే అవకాశం ఉంది.

**అయితే అతడు కోలుకున్న వెంటనే క్రికెట్ మాత్రం ఆడలేడు!**

శ్రేయస్ మళ్లీ ఆడాలంటే దాదాపు మూడు నెలల వరకు ఆగాల్సిందే! ఈ నేపథ్యంలో శ్రేయస్ త్వరగా కోలుకుని, డిశ్చార్జ్ కావాలని టీమ్ఇండియా ప్లేయర్స్, బీసీసీఐ, అభిమానులు ఆశిస్తున్నారు. ఆసీస్ టూర్లో భాగంగా భారత్ జట్టు 5 టీ20ల సిరీస్ను ఆడనుంది. బుధవారం కాన్బెర్రా వేదికగా మొదటి మ్యాచ్ జరగనుంది. మూడు వన్డేల సిరీస్ను టీమ్ఇండియా ఇప్పటికే 2-1 తేడాతో కోల్పోయింది.

# మెక్సికో జయంతో నోరిస్ టాప్‌లో!




గత ఐదు రేసుల్లో ఆశించిన ఫలితాలు అందుకోలేకపోయిన మెక్లారెన్ జట్టు డ్రైవర్ లాండో నోరిస్ మళ్లీ గెలుపు బాటలో పడ్డాడు. ఐదు రేసుల తర్వాత ఈ ఏడాది ఫార్ములావన్ (ఎఫ్1) సీజన్లో ఆరో విజయాన్ని అందుకున్నాడు. భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి దాటాక జరిగిన మెక్సికో గ్రాండ్ప్రి రేసులో బ్రిటన్కు చెందిన లాండో నోరిస్ విజేతగా నిలిచాడు. 'పోల్ పొజిషన్'తో ఈ రేసును ఆరంభించిన నోరిస్ నిర్ణీత 71 ల్యాప్లను అందరికంటే వేగంగా, అందరికంటే ముందుగా ఒక గంట 37 నిమిషాల 58.574 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానాన్ని అలంకరించాడు. ఈ సీజన్లో ఏడు విజయాలతో నిలకడగా రాణిస్తున్న మెక్లారెన్కే చెందిన మరో డ్రైవర్ ఆస్కార్ పియాస్ట్రి మెక్సికో గ్రాండ్ప్రిలో తడబడ్డాడు. చివరకు ఐదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఫలితంగా 19 రేసులు ముగిశాక 346 పాయింట్లతో టాప్ ర్యాంక్లో ఉన్న పియాస్ట్రిమెక్సికో రేసు తర్వాత రెండో స్థానానికి పడిపోయాడు. మెక్సికో ట్రాక్పై రయ్మంటూ దూసుకుపోయిన నోరిస్ 25 పాయింట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. 357 పాయింట్లతో డ్రైవర్స్ చాంపియన్షిప్ రేసులో అగ్రస్థానానికి చేరుకున్నాడు.356 పాయింట్లతో పియాస్ట్రి రెండో స్థానంలో, 321 పాయింట్లతో వెర్స్టాపెన్ మూడో స్థానంలో ఉన్నారు. ఏప్రిల్లో ఐదో రేసు ముగిశాక నోరిస్ చివరిసారి టాప్ ర్యాంక్లో నిలిచాడు. ఆ తర్వాత పియాస్ట్రి మొదటి స్థానంలోకి వచ్చాడు. ఈ సీజన్లోని తొలి రేసు ఆస్ట్రేలియా గ్రాండ్ప్రిలో టైటిల్ నెగ్గి శుభారంభం చేసిన నోరిస్ ఆ తర్వాత మొనాకో, ఆస్ట్రియా, బ్రిటిష్ హంగేరి గ్రాండ్ప్రిలలో విజయం సాధించాడు. 24 రేసుల ఈ సీజన్లో ఇప్పటికి 20 రేసులు ముగిశాయి. తదుపరి రేసు సావోపాలోలో బ్రెజిలియన్ గ్రాండ్ప్రి నవంబర్ 9న జరుగుతుంది. గత రెండేళ్లుగా బ్రెజిలియన్ గ్రాండ్ప్రిలో విజేతగా నిలుస్తున్న వెర్స్టాపెన్ మెక్లారెన్ డ్రైవర్లను నిలువరిస్తూ 'హ్యాట్రిక్' సాధిస్తాడో లేదో వేచి చూడాలి.

# ఆసీస్‌తో సెమీస్

### ప్రతీకా రావల్ ఔట్, టీమిండియాలోకి లేడీ కోహ్లీ

మహిళల వన్డే వరల్డ్ కప్ 2025 టోర్నమెంటులో టీమిండియా దూసుకుపోతున్న నేపథ్యంలో ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. టీమిండియా స్టార్ ఓపెనర్ ప్రతీకా రావల్ గాయం బారిన పడిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ లో బంతి ఆపబోయి, కింద పడిపోయారు ప్రతీకా రావల్. దీంతో ఆమె కాలు ఫ్రాక్చర్ అయినట్లు తెలుస్తోంది. అయితే ఈ నెల 30వ తేదీన ఆస్ట్రేలియాతో టీమిండియా సెమీ ఫైనల్ మ్యాచ్ ఉంది. ఇలాంటి నేపథ్యంలో ప్రతీకా రావల్ సెమీ ఫైనల్ ఆడబోదని తెలుస్తోంది. గాయం తీవ్రతరం కావడంతో ప్రతీకా రావల్ స్థానంలో మరో డేంజర్ ప్లేయర్ ను దించుతున్నారు. ప్రతీకా రావల్ స్థానంలో షెఫాలీ వర్మ జట్టులోకి రాబోతున్నారట. ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదలైంది.ప్రతీకా రావల్ ఔట్, టీమిండియాలోకి లేడీ కోహ్లీ మహిళల వన్డే వరల్డ్ కప్ 2025 టోర్నమెంట్ లో భాగంగా సెమీ ఫైనల్ మ్యాచ్ లు రేపటి నుంచి ప్రారంభమవుతాయి. రేపు ఇంగ్లాండు వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య తొలి సెమీ ఫైనల్ మ్యాచ్ జరగనుండగా.. ఎల్లుండి ఆస్ట్రేలియా వర్సెస్ టీమ్ ఇండియా మధ్య ఫైట్ ఉంటుంది. అయితే ఎల్లుండి మ్యాచ్ ఉన్న నేపథ్యంలో టీమిండియా జట్టుకు ఊహించని ఎదురు



దెబ్బ తగిలింది. ఈ టోర్నమెంట్ లో అద్భుతంగా రాణిస్తున్న ప్రతీకా రావల్ కు గాయం అయింది. బౌండరీ గేటు దగ్గర బంతిని ఆపబోయి ఆమె కాలు బెణికినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే మహిళల వన్డే వరల్డ్ కప్ టోర్నమెంట్ నుంచి వైదొలిగారు ప్రతీకా రావల్. దీంతో ప్రతీకా రావల్ స్థానంలో లేడి విరాట్ కోహ్లీ రంగంలోకి దిగుతున్నారు. షెఫాలీ వర్మ జట్టులోకి వస్తున్నారు. లేడీ కోహ్లీగా పేరు పొందిన షెఫాలీ వర్మ బ్యాటింగ్ లో దుమ్ము లేపుతారు. ప్రత్యర్థి ఎవరైనా సరే, ఓపెనర్ గా వచ్చినా, ఏ స్థానంలో బ్యాటింగ్ కు దింపినా షెఫాలీ వర్మ మాత్రం దుమ్ము లేపడం పక్క అంటున్నారు క్రీడా విశ్లేషకులు. దీంతో అభిమానులు చాలా ఖుషి అవుతున్నారు.

సూర్య
హైదరాబాద్
బుధవారం
29 అక్టోబర్ 2025

suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# మాస్ విందుకి హామీ ఇచ్చేలా 'మాస్ జతర'



మాస్ మహారాజా రవితేజ అభిమానులతో పాటు అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మాస్ జతర' సినిమా ట్రైలర్ ఎట్టకేలకు విడుదలైంది. రవితేజ నుండి అభిమానులు, ప్రేక్షకులు ఆశించే అసలుసిసలైన మాస్ వేడుకలా ఈ ట్రైలర్ ఉంది. రైల్వే పోలీస్ అధికారిగా రవితేజ తనదైన శైలిలో ఒదిగిపోయిన తీరు కట్టిపడేసింది. రవితేజ అంటేనే ఉత్సాహంతో తెర వెలిగిపోతుంది. ఆ ఉత్సాహం 'మాస్ జతర' ట్రైలర్‌లో అడుగడుగునా కనిపించింది. భారీ యాక్షన్ సన్నివేశాలు, అదిరిపోయే పంచ్ డైలాగ్‌లతో మాస్ మహారాజా అభిమానులు కోరుకునే మాస్ విందులా ఈ ట్రైలర్‌ను మలిచారు. కథానాయకుడు, ప్రతినాయకుడు మధ్య ఉత్కంఠభరితమైన సంఘర్షణ నేపథ్యంలో ట్రైలర్ ను రూపొందిన తీరు ఆకట్టుకుంది. వాణిజ్య అంశాలతో నిండిన పూర్తి స్థాయి వినోదాత్మక చిత్రానికి హామీ ఇచ్చేలా 'మాస్ జతర' ట్రైలర్ ఉంది. నవీన్ చంద్ర మరోసారి శక్తివంతమైన ప్రతినాయక పాత్రలో మెరిసి, రవితేజను ఢీకొట్టే పాత్రలో మెప్పించారు. ట్రైలర్ కు మరింత ఆకర్షణ మరియు తాజాదనాన్ని జోడిస్తూ, కథానాయిక శ్రీలీల తెరపై ఎంతో అందంగా కనిపించారు. ఆమె మొదటిసారి శ్రీకాకుళం యాసలో మాట్లాడినప్పటికీ, ఆ యాసను పూర్తిగా ఆస్వాదిస్తూ అద్భుతంగా పలికిన తీరు ఆశ్చర్యపరిచింది. రవితేజ-శ్రీలీల ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ, ఈ ట్రైలర్‌కు మరింత అందాన్ని తీసుకొచ్చింది. ఇప్పటికే పాటలతో ప్రేక్షకుల మనసు దోచుకున్న సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో, తన నేపథ్య సంగీతంతో ట్రైలర్ ను మరో స్థాయికి తీసుకెళ్ళారు. రవితేజ వింటేజ్ మాస్ ఆరాకు సరిగ్గా సరిపోయేలా ఆయన సంగీతం ఉంది. భారీ పోరాట సన్నివేశాలు, కడుపుబ్బా నవ్వించే హాస్యం, అద్భుతమైన పాటలతో విందు భోజనం లాంటి చిత్రానికి 'మాస్ జాతర' హామీ ఇస్తోంది. తెలుగులో ఎన్నో విజయవంతమైన చిత్రాలకు రచయితగా పనిచేసిన భాను భోగవరపు, 'మాస్ జాతర' చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.

## 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో' వంద శాతం బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది- దర్శకుడు కరుణ కుమార్



వెర్సటైల్ యాక్టర్ తిరువీర్, టీనా శ్రావ్య జంటగా నటించిన చిత్రం 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'. బై 7%లావీ%, పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్లపై సంయుక్తంగా సందీప్ అగరం, అశ్మితా రెడ్డి నిర్మించిన ఈ చిత్రానికి రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. కల్పనా రావు సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. నవంబర్ 7న ఈ మూవీని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, గ్లింప్స్, టైటిల్ పోస్టర్లు సినిమాపై అంచనాలు పెంచేశాయి. ఈ క్రమంలో మంగళవారం నాడు చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ మేరకు నిర్వహించిన ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌కి దర్శకులు కరుణ కుమార్, యదు వంశీ, ఆదిత్య హాసన్, రామ్ అబ్బరాజు, సన్నీ, దుశ్యంత్, ఉదయ్ గుర్రాల, రూపక్, తేజ, నంద కిషోర్ వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో... దర్శకుడు కరుణ కుమార్ మాట్లాడుతూ .. 'తిరువీర్‌ను నేను ఓ నాటకంలో చూశాను. నేను మూవీ తీస్తే తిరువీర్‌కి పాత్ర ఇవ్వాలని ఫిక్స్ అయ్యాను. 'పలాస'లో మూడు పాత్రలు అనుకున్నప్పుడు అందులో తిరువీర్ ఉండాలని అనుకున్నాను. 'పలాస' కోసం మేం ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాం. తల్లి చనిపోయినా కూడా తిరువీర్ ఆ విషయాన్ని మాకు చెప్పకుండా షూటింగ్‌లో సీన్ చేశాడు. అలా తిరువీర్ మాకు ఎంతో సహకరించారు. డెబ్యూగా సినిమాలు తీసేటప్పుడు మేకర్లకు ఉండే కష్టాలు మా అందరికీ తెలుసు. ఈ చిత్రం వంద శాతం బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది. రూటెడ్ కథల్నే ఆడియెన్స్ ఎక్కువగా ఇష్టపడుతున్నారు. నవంబర్ 7న ఈ చిత్రం రాబోతోంది. అందరూ తప్పకుండా చూడండి' అని అన్నారు.

## థియేటర్లలో '12A రైల్వే కాలనీ'



అల్లరి నరేష్ నటించిన యూనిక్ థ్రిల్లర్ '12A రైల్వే కాలనీ' ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకుంది. పొలిమేర, పొలిమేర 2 చిత్రాలతో గుర్తింపు తెచుకున్న డాక్టర్ అనిల్ విశ్వనాథ్ ఈ చిత్రానికి షోరన్నర్‌గా వ్యవహరిస్తూనే కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ అందిస్తున్నారు. ప్రతిష్టాత్మక శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాసా చిట్టూరి నిర్మించిన ఈ చిత్రంలో నాని కాసరగడ్డ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆయనే ఎడిటర్. ఈ చిత్రం విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. 12A రైల్వే కాలనీ నవంబర్ 21న ప్రపంచవ్యాప్తంగా బిగ్ స్క్రీన్‌లలోకి రానుంది. ఆ వారంలో బిగ్ రిలీజెస్ ఏవీ లేకపోవడంతో ఈ చిత్రంకు బాక్సాఫీస్ వద్ద స్ట్రాంగ్ ఎడ్వాంటేజ్ కానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో అల్లరి నరేష్ ఎనర్జిటిక్ డ్యాన్స్ ఫోజ్‌లో డ్యాన్సర్స్ గ్రూప్‌తో కలిసి కనిపిస్తున్నారు. మేకర్స్ విడుదల చేసిన స్పెషల్ వీడియో ఆకట్టుకుంది. ఈ సినిమా టైటిల్ టీజర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అల్లరి నరేష్ ఈ చిత్రంలో డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రను పోషిస్తున్నారు. పొలిమేర సిరీస్‌లో ఆకట్టుకున్న డాక్టర్ కామాక్షి భాస్కర్ల ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తున్నారు. సాయి కుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, జీవన్ కుమార్, గగన్ విహారి, అనిష్ కురువిల్లా, మధుమణి కీలక పాత్రలు పోషించారు. కుశేంద్ర రమేష్ రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. విడుదల తేదీని ప్రకటించడంతో, మేకర్స్ త్వరలో ప్రమోషనల్ కాంపైయన్ ని వేగవంతం చేయడానికి సిద్ధమవుతున్నారు.

## ఉగాది కానుకగా ఇండియన్ థ్రిల్లర్ 'డకాయిట్'

అడివి శేష్ మోస్ట్ అవైటెడ్ మూవీ 'డకాయిట్' లీడ్ క్యారెక్టర్స్ ని పరిచయం చేసిన ఫైర్ గ్లింప్స్ రిలీజ్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ప్రేమ-ప్రతీకార కథనం నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రానికి షానియల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. మేకర్స్ తాజాగా డకాయిట్ రిలీజ్ డేట్ అప్డేట్ ఇచ్చారు. 2026 ఉగాది కానుకగా మార్చి 19న ఈ సినిమా విడుదల కానుంది. అడివి శేష్, మృణాల్ ఠాకూర్ ఇంటెన్స్ లుక్స్ లో కనిపించిన రిలీజ్ డేట్ పోస్టర్ అదిరిపోయింది. ఇప్పటికే విడుదలైన ఫైర్ గ్లింప్స్ ఇంటెన్స్ యాక్షన్, స్టైలిష్ విజువల్స్ తో ఆకట్టుకుంది. నేషనల్ వైడ్ గా సెన్సేషన్ క్రియేట్ చేసింది. విజువల్ గా ఫైర్ గ్లింప్స్ కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. బాలీవుడ్ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్ ఈ చిత్రంలో కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆయన నటిస్తున్న తొలి తెలుగు చిత్రం డకాయిట్ కావడం విశేషం. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో వస్తున్న ఈ భారీ చిత్రాన్ని సుప్రియా యార్లగడ్డ నిర్మించగా, సునీల్ నారంగ్ సహ నిర్మాత. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు.



## కర్మణ్యే వాధికారస్తే ప్రోమో విడుదల

ఉషస్విని ఫిలిమ్స్ పతాకంపై జవ్వాజి సురేంద్ర కుమార్ సమర్పణలో బ్రహ్మాజీ, శత్రు, 'మాస్టర్' మహేంద్రన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం కర్మణ్యే వాధికారస్తే. బెనర్జీ, పృథ్వీ, శివాజీ రాజా, అజయ్ రత్నం, మరియు శ్రీ సుధా ముఖ్య పాత్రల్లో నటించారు. అమర్ దీప్ చల్లపల్లి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని డి ఎస్ ఎస్ దుర్గా ప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రం అక్టోబర్ 31న విడుదల అవుతుంది. అయితే ఈ రోజు ఈ చిత్రం యొక్క రిలీజ్ ప్రోమో ను విడుదల చేశారు చిత్ర యూనిట్. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ మాట్లాడుతూ " మా చిత్రం 'కర్మణ్యే వాధికారస్తే' నుంచి రిలీజ్ ప్రోమోను విడుదల చేసాం. రిలీజ్ ప్రోమో అదిరి పోయింది, చూసిన వాళ్లంతా ప్రోమో అద్భుతంగా ఉంది అని కొనియాడారు. మా చిత్రం అక్టోబర్ 31న విడుదల అవుతుంది. టైటిల్ కి అనుగుణంగా కథ కూడా చాలా గ్రిప్పింగ్ గా ఉంటుంది. కథ కి సరి సాటిగా బ్రహ్మాజీ, శత్రు మరియు 'మాస్టర్' మహేంద్రన్ వారి నటనతో చిత్రానికి మరింత ప్రాణం పోశారు. ఇది ఒక సస్పెన్స్ ఇన్వెస్టిగేటివ్ మిస్టరీ థ్రిల్లర్, స్టూడెం ట్ హత్యలు, మిస్సింగ్ కేసులు, కిడ్నాప్ ఇలా మనం ప్రతిరోజూ టీవిలో పేపర్స్‌లో చూసే సంఘటనల ఆధారంగా నిర్మించాం. ఇటీవలే సెన్సార్ సభ్యులు ఈ చిత్రాన్ని చూసి అద్భుతంగా ఉంది అని కొనియాడారు. ఈ చిత్రానికి యు/ఎ సర్టిఫికెట్ ఇచ్చారు. మా చిత్రం అక్టోబర్ 31న భారీగా విడుదల అవుతుంది" అని తెలిపారు.





## 'జటాధర'తో తెలుగులో రీఎంట్రీ - శిల్పా శిరోద్కర్

నవ దళపతి సుధీర్‌బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించే ఈ పాన్-ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరు?ణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హల్, నిఖిల్ నందా నిర్మించారు. ఈ చిత్రంలో శిల్పా శిరోద్కర్ కీలక పాత్ర పోషించారు. జటాధర నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**చాలా ఏళ్ల తర్వాత మళ్లీ ఈ సినిమాతో తెలుగులో రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది ?**

బ్రహ్మ తర్వాత ఈ సినిమాతో మళ్లీ తెలుగులోకి వస్తున్నాను. చాలా ఆనందంగా ఉంది. ఇందులో శోభ అనే క్యారెక్టర్ కనిపిస్తాను. చాలా ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్. తనకి డబ్బంటే అత్యాశ. ఎలాగైనా సరే రిచ్ అయిపోవాలి అనుకునే క్యారెక్టర్. సినిమాలో చాలా ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తుంది.

**ఈ క్యారెక్టర్ ప్లే చేయడం చాలా చాలెంజింగ్‌గా అనిపించింది. ఎందుకంటే ఇలాంటి క్యారెక్టర్ నేనెప్పుడూ చేయలేదు. అయితే మా డైరెక్టర్స్ క్లియర్ విజన్, సపోర్ట్ తో ఈ క్యారెక్టర్ని చేయగలిగాను?**

జటాధరతో రీఎంట్రీ ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది.

**సుధీర్ బాబుతో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

సుధీర్ బాబుతో కలిసి వర్క్ చేయడం మంచి ఎక్స్పీరియన్స్. ఈ జనరేషన్ యాక్టర్స్ నుంచి చాలా విషయాలు నేర్చుకోవచ్చు. సుదీర్ బాబు గారు చాలా డెడికేషన్ తో ఈ ప్రాజెక్టు చేశారు. తన 100% ఎఫర్ట్ పెట్టారు. ఆయనతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం వండర్ఫుల్ ఎక్స్‌పీరియన్స్. సుధీర్ బాబు మాకు రిలేటివ్. అయినప్పటికీ మేము చాలా ప్రొఫెషనల్ గా ఉంటాము. సెట్ లోకి ఎంటర్ అయిన తర్వాత మేము కేవలం యాక్టర్స్ మాత్రమే. ఈ సినిమా ట్రైలర్ ని మహేష్ బాబు గారి లాంచ్ చేశారు కదా.. ఎలా అనిపించింది. మహేష్ బాబు గారు మా ట్రైలర్ లాంచ్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన ఇండస్ట్రీ లోకి వెల్కం చెప్పడం మరింత హ్యాపీనెస్ ఇచ్చింది.

**బ్రహ్మకి ఇప్పటికీ తెలుగు ఇండస్ట్రీలో ఎలాంటి మార్పులు గమనించారు?**

పరిశ్రమ చాలా అభివృద్ధి చెందింది. కంటెంట్ పరంగా టెక్నికల్ గా చాలా అడ్వాన్స్ అయ్యాము. ప్రస్తుతం తెలుగు సినిమా బెస్ట్ పేజ్ లో ఉంది.

**జటాధర ఎలాంటి సినిమా?**

ఇది మంచి సూపర్ నేచురల్ థ్రిల్లర్. స్టన్నింగ్ విజువల్స్ ఉంటాయి. ఎమోషన్స్ కూడా చాలా అద్భుతంగా ఉంటాయి. మంచి మ్యూజిక్ ఉంటుంది.

## ఆంధ్ర కింగ్ తాలూకా చిన్ని గుండెలో సాంగ్



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్, యూనిక్ ఎంటర్‌టైనర్ ఆంధ్రా కింగ్ తాలూక. మహేష్ బాబు పి దర్శకత్వంలో, ప్రముఖ బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం నవంబర్ 28న గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ నువ్వుంటే చాలే ద్వారా రామ్ తన సింగింగ్ డెబ్యూ చేస్తూ అందరినీ ఆకట్టుకున్నాడు. ఈ పాట ప్రేక్షకుల మనసులను దోచుకుని బిగ్గెస్ట్ మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. రెండవ పాట పప్పీ షేమ్ డిఫరెంట్వైబ్‌తో అదిరి పోయింది. ఈ సాంగ్ కి రామ్ స్వయంగా వాయిస్ ఇచ్చారు. మేకర్స్ థర్డ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. చిన్ని గుండెలో సాంగ్‌ని అక్టోబర్ 31న రిలీజ్ చేయనున్నారు. సాంగ్ అనౌన్స్మెంట్ పోస్టర్‌లో రామ్, భాగ్యశ్రీ క్లాసిక్ లవ్ మూమెంట్ అదిరిపోయింది. ఉపేంద్ర ఈ చిత్రంలో సూపర్ స్టార్‌గా కీలక పాత్ర పోషిస్తున్నారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామ కృష్ణ, విటివి గణేష్ ముఖ్యమైన పాత్రల్లో కనిపిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తున్నారు. సిద్ధార్థ నుని సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్.

## రాజ్ తరుణ్ హీరోగా "చిరంజీవ" ట్రైలర్

రాజ్ తరుణ్ హీరోగా నటించిన ఆహా ఒరిజినల్ ఫిల్మ్ "చిరంజీవ". ఈ చిత్రంలో కుషిత కల్లపు హీరోయిన్‌గా నటించింది. స్ట్రీమ్ లైన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాహుల్ అవుదొడ్డి, సుహాసినీ రాహుల్ నిర్మించారు. అభినయ కృష్ణ దర్శకత్వం వహించారు. నవంబర్ 7వ తేదీ నుంచి చిరంజీవ సినిమా ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేశారు. చిరంజీవ మూవీ ట్రైలర్ ఎంటర్‌టైన్‌మెంట్, లవ్, యాక్షన్‌తో ఆకట్టుకుంది. శివ(రాజ్ తరుణ్) పుట్టగానే మహర్జాతకుడు అవుతాడని పండితులు చెబుతారు. శివకు చిన్నప్పటి నుంచి స్పీడు ఎక్కువ. అంబులెన్స్ డ్రైవర్‌గా పనిచేస్తున్న శివ ఓ రోడ్డు ప్రమాదానికి గురవుతాడు. అతనికి తెలియకుండానే కొన్ని శక్తులు వచ్చేస్తాయి. ఎవరెవరు ఎంతకాలం జీవిస్తారు అనేది శివకు



తెలిసిపోతుంటుంది. ఈ క్రమంలోనే శివ రౌడీ సత్తు పైల్వాన్ ను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఆ సత్తు పైల్వాన్ తో చేసిన పోరాటంలో శివ గెలిచాడా లేదా అనేది ట్రైలర్‌లో ఆసక్తిని కలిగించింది. హీరో హీరోయిన్స్ కుషిత కల్లపు, రాజ్ తరుణ్ పాత్రల మధ్య వచ్చిన క్యూట్ లవ్ స్టోరీ కూడా ఆకట్టుకుంది. చిరంజీవ సినిమా ఆహా ఓటీటీకి మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ కానుందని టీజర్‌తో తెలుస్తోంది.

## 'ఓ.. చెలియా' నుంచి 'నాకోసం ఆ వెన్నెల'



అందమైన ప్రేమ కథగా ఎస్ఆర్ఎస్ మూవీ క్రియేషన్స్, ఇందిరా దేవీ ప్రొడక్షన్స్ బ్యానర్ల మీద రూపాశ్రీ కొపురు నిర్మిస్తున్న చిత్రం 'ఓ.. చెలియా'. నాగ ప్రణవ్, కావేరి కర్ణిక, ఆద్య రెడ్డి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ మూవీకి కథ, కథనం, దర్శకత్వ బాధ్యతల్ని ఎం. నాగ రాజశేఖర్ రెడ్డి నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన 'ఓ.. చెలియా' పోస్టర్లు, గ్లింప్స్, సాంగ్స్, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా సోషల్ మీడియాలో అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా మరో అందమైన ప్రేమ గీతాన్ని చిత్రయూనిట్ రిలీజ్ చేసింది. విలక్షణ నటుడు జేడీ చక్రవర్తి చేతుల మీదుగా 'నాకోసం ఆ వెన్నెల' అంటూ సాగే లవ్, మెలోడీ పాటను టీం విడుదల చేయించింది. ప్రస్తుతం ఈ పాట శ్రోతల్ని ఇట్టే కట్టిపడేస్తోంది. ఎంఎం కుమార్ బాణీ వినడానికి ఎంతో హాయిగా ఉంది. శివ సాహిత్యం, మేఘన, మనోజ్ గాత్రం హృదయానికి హత్తుకునేలా ఉంది. ఇక ఈ లిరికల్ వీడియోని చూస్తుంటే హీరో హీరోయిన్ల మధ్య ఉన్న ప్రేమను చాటేలా కనిపిస్తోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044